

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో **ఒక పూర్తి పేజీ**

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 254 పేజీలు: 10+4 వెల: 6.50


**రేపు కేబినెట్ సమావేశం**

గ్రూప్-2కు ఎంపికైన అభ్యర్థులకు 18న నియామక పత్రాలు 2

## భగ్గుమన్న బస్సు

రాజస్థాన్‌లో పెను విషాదం



జైసల్మేర్-జోధ్‌పూర్ హైవేపై దగ్ధమవుతున్న బస్సు

2 20 మంది ప్రయాణికుల సజీవదహనం

## మంగోలియా అభివృద్ధికి భారత్ మద్దతు కీలకం

ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు 7



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో కలిసి సంయుక్త మీడియా సమావేశంలో మంగోలియా అధ్యక్షుడు ఖురేల్‌షుక్ ఉఖ్నా

## హార్యానాలో ఎఎస్ఐ ఆత్మహత్య



పూరన్ కుమార్ కేసు విచారణ బృందంలోని అధికారి

7 కొత్త మలుపు తిరిగిన పూరన్ ఆత్మహత్య కేసు

# తగాదాలెందుకు?

## సమస్యలుంటే నాతో చెప్పండి..

## మంత్రులకు సిఎం స్వీట్ వార్నింగ్



మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ తొలగింపు

బహిరంగంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేయెుద్దు.. అభివృద్ధి కార్యక్రమాలపైనే దృష్టిపెట్టాలని సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** రాష్ట్ర మంత్రుల మధ్య తలెత్తిన వివాదాలు, విభేదాలకు స్వస్తి పలికేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగారు. మంత్రుల మధ్య వివాదాలతో పార్టీకి, ప్రభుత్వానికి జరుగుతున్న నష్ట నివారణ కోసం చర్యలు చేపట్టారు. పలువురు మంత్రులతో ఫోన్లో మాట్లాడిన ఆయన కీలక సూచనలు చేసినట్టు తెలిసింది. ఇకపై మంత్రులు ఎవ్వరూ మీడియా ఎదుట వివాదాస్పద వ్యాఖ్యలు చేయెుద్దని సూచించినట్టు సమాచారం. మంత్రులకు ఏమైనా అపోహలు, అనుమానాలు ఉన్నా, ఏదై నా విషయంపై స్పష్టత కావాలన్నా తనతో స్వయంగా మాట్లాడాలని ఆయన సూచించినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల కన్నా చిన్న చిన్న వివాదాలకే మీడియాలో ఎక్కువ ప్రాముఖ్యత దొరుకుతుందని తెలిపినట్టు సమాచారం. దీనివల్ల పార్టీకి,ప్రభుత్వానికి ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతుందని చెప్పినట్టుగా తెలిసింది. అధికార పార్టీలో ఉన్నప్పుడు,మరీ ముఖ్యంగా మంత్రులుగా ఉన్నప్పుడు బాధ్యత ఎక్కువ ఉంటుందని సూచించినట్టు తెలిసింది. ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయాల్సిన వారే వివాదాలకు తావు ఇవ్వడం వల్ల ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని, ఇకపై బహిరంగంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేయెుద్దని, క్రమశిక్షణను ఉల్లంఘించవద్దని సున్నితంగా హెచ్చరించినట్టు సమాచారం. శాఖలు, జిల్లాలకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, ఏవైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించినట్టుగా తెలిసింది. సమన్వయంతో పనిచేద్దామని, ప్రజలకు రెట్టింపు ఉత్సాహంతో సేవ చేద్దామని >>2



## ఐదేళ్ల సీనియారిటీ ఉంటేనే 'డిసిసి'

కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 14,ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు పదవి ఆశించే ఔత్సాహికులు పార్టీలో కనీసం 5 ఏళ్ల పాటు నిరంతరంగా క్రమశిక్షణతో పనిచేసి ఉండాలనే నియమావళిని పరిగణలోకి దరఖాస్తులు చేసుకోవాలని ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం >>2

## మావోయిస్టు అగ్రనేత మల్లోజుల లొంగుబాటు



**మరో 62 మంది కూడా అదేబాట**

మల్లోజులపై పలు రాష్ట్రాల్లో రూ. 10 కోట్ల రివార్డు

జనజీవన స్రవంతిలో కలిసే నక్సలైట్లకు పునరావాసం: ఛత్తీస్‌గఢ్ డి.సిఎం విజయ్‌శర్మ

**హైదరాబాద్, చర్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది, గత కొన్ని రోజులుగా పార్టీపై దిక్కార స్వరం వినిపిస్తూ, ఆయుధాలు వీడి లొంగిపోవాలని చెబుతున్న పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, పోలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ మహారాష్ట్ర అధిపతి కూడా అయిన మ ల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ, అలియాస్ భూపతి, ఊరఫ్ భరత్ 62 మంది అనుచరులతో కలిసి మంగళవారం నాడు మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు. మల్లోజుల లొంగిపోతున్నట్లు దాదాపు నెల రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మావోయిస్టు పార్టీలో 52 ఏళ్లుగా అనేక హోదాల్లో కొనసాగిన 69 ఏళ్ల మల్లోజుల వేణుగోపాల్ రావు ఇంతకు ముందుగా ప్రకటించినట్లుగా తన అనుచరులు 62 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోతున్నట్లు ముందుగానే పోలీసులకు సమాచారం అందడంతో దానికి అనుగుణంగా పోలీసులు గడ్చిరోలి జిల్లా పోలీసు కార్యాలయంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఇటీవల కాలం లో ఛత్తీస్‌ఘడ్, తెలంగాణలోనే పదుల సంఖ్యలో నక్స లైట్లు లొంగిపోయారు. కానీ మహారాష్ట్రలో తాజాగా 62 మంది అనుచరులతో పార్టీ సీనియ ర్ నాయకుడు, గెరిల్లా వ్యూహకర్త మల్లోజుల లొంగిపోవడం సంచలనం >>2



తెలంగాణభవన్‌లో మీడియాతో కెటిఆర్

## నిగ్గు తేల్చండి.. లేదంటే కోర్టుకే

దొంగ ఓట్లపై ఇసిని ప్రశ్నించిన కెటిఆర్

తక్కువ వ్యవధిలో 23 వేల ఓట్లు ఎలా పెరిగాయో చెప్పాలని డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్లో ఓట్ చోరీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చోరీ కా ఓట్ జరుగుతోంది. చోరీ కా ఓట్‌పై ఎలక్షన్ కమిషన్ రాష్ట్ర సీఈవోకు కంప్లైంట్ చేశాం. 2023 శాసనసభ ఎన్నికల సమయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3 లక్షల 75 వేల ఓట్లు ఉన్నాయి. ఇప్పుడు 3 లక్షల 98 వేలు ఓట్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. గతం కంటే ఇప్పుడు 23 వేల ఓట్లు పెరిగాయి అని అధికారులు చెప్తున్నారు. ఇంత తక్కువ సమయంలో 23 వేల ఓట్లు ఎలా పెరిగాయి అని మాకు అనుమానం వచ్చింది. సంస్కృతీ అవెన్యూ అపార్ట్‌మెంట్లో 43 దొంగ ఓట్లు ఉన్నాయి. బూత్ నెంబర్ 125లో 25 ఫేక్ ఓట్లు ఉన్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్ లిస్ట్ మొత్తం తప్పుల తడకగా ఉంది. కొత్తగా 12,045 దొంగ ఓట్లు సృష్టించారు. విచారణ చేయాలని ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేస్తున్నాము. ఫేక్ ఓట్లను తొలగించకపోతే కోర్టుకు వెళ్తామని చెప్పారు. తాము పిర్యాదు చేసి 24 గంటలు దాటినా ఇప్పటిదాకా ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన లేదు కాబట్టి బుధవారం కోర్టుకు వెళ్తామన్నారు. కొత్తగా వచ్చిన 23 వేల ఓట్ల పైన సంపూర్ణ దర్యాప్తు జరగాలి.డూప్లికేట్, నకిలీ ఓట్లను వెంటనే డిలీట్ చేయాలి. ఓట్ల అక్రమాలకు పాల్పడిన అధికారులు అందరి పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించాలి.ఎన్నికల సంఘానికి సంబంధించిన విశ్వసనీయత ప్రశ్నార్థకమైందన్నారు. మేము లేవనెత్తిన ప్రతి ఒక్క అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకొని >>2



## శివారులో మళ్లీ 'రేవ్' కలకలం

ఓ రిసార్ట్స్‌పై పోలీసు దాడులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు14:** హైదరాబాద్ శివారులో మరోసారి రేవ్ పార్టీ కలకలం రేపుతోంది. మహేశ్వరంలోని ఓ రిసార్ట్స్ రేవ్ పార్టీ నిర్వహించినట్లు తెలిసింది. రాచకొండ పరిధిలోని ఓ రిసార్ట్సులో మంగళవారం ఎస్ఓటి పోలీసులు దాడులు చేశారు. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి.. రిసార్ట్స్‌లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినట్లు గుర్తించారు. అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ పార్టీని ఏపీలోని గుంటూరుకు చెందిన ఫర్టిలైజర్ (సీడ్) కంపెనీ డీలర్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. తన కంపెనీకి చెందిన వివిధ డీలర్లకు, వ్యాపార భాగస్వాములను కలిపి ఈ రేవ్ పార్టీని >>2








## ఫోన్ ట్యాపింగ్ కేసు: సిట్ అధికారులకు అన్నీ చెప్పాలి

ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు ఆదేశం

తదుపరి విచారణ నవంబరు 18కి వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఏడాదిన్నరగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈకేసులో మొదటి నిందితుడుగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ డాక్టర్.టి ప్రభాకర్ >>2

## బనకచర్ల డిపిఆర్ టెండర్లను అడ్డుకోండి



గోదావరి, కృష్ణా పరీవాహక రాష్ట్రాలతో సమావేశం జరపండి

కేంద్ర జలశక్తి శాఖకు తెలంగాణ ప్రభుత్వం లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 14,ప్రబాతవార్త:** పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కట్టడి చేయాలనీ తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. పోలవరం బనకచర్ల అనుసంధాన పథకం కోసం రూ.920లక్షలతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు సిడబ్ల్యుసి అనుమతి ఇవ్వడంతో ఈ నెల 6న ఏపీ టెండర్ నోటీసు ఇచ్చిందని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో గుర్తు చేశారు. డిపిఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎగువన ఉన్న రాష్ట్రం నీటిహక్కులకు భంగం కలుగుతోందిన ఆవేద వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే, నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టు అధారిటీ, గోదావరి, కృష్ణానదీ యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం >>2



న్యూఢిల్లీలోని హైదరాబాద్‌హౌస్ ఆవరణలో మొక్కను నాటుతున్న ప్రధాని మోడీ, మంగోలియా అధ్యక్షుడు ఖురేల్‌షుక్ ఉఖ్నా

# భగ్గుమన్న బస్సు

## 20 మంది ప్రయాణికులు సజీవదహనం

### రాజస్థాన్‌లో పెను విషాదం

**జైసల్మేర్, అక్టోబరు 14:** రాజస్థాన్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. దాంతో 15 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. వివరాలిలా ఉన్నాయి. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ప్రైవేటు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు పిల్లలు, నలుగురు మహిళలు ఉన్నట్లు తెలుస్తున్నది. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలైన వారిని జోధ్‌పూర్‌కు తరలించారు.

కదులున్న బస్సులోనే ఒక్కసారిగా పొగలు వచ్చాయి. కొద్ది నిమిషాల్లోనే బస్సంతా మంటలు వ్యాపించాయి. ఇప్పటి వరకు సమాచారం మేరకు.. జైసల్మేర్‌-జోధ్‌పూర్ హైవేలోని థైయత్ గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 57 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఎప్పటిలాగే మధ్యాహ్నం మూడు గంటలకు జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు బయలుదేరింది. దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, ప్రయాణికులు తేరుకునేలోపే బస్సంతా మంటలు వ్యాపించాయి.

బస్సులో చిక్కుకున్న వారంతా కేవలు వేశారు. పలువురు ప్రయాణికులు కిటికీలు పగులగొట్టి బయటపడ్డారు. చాలామంది లగేజీ అంతా మంటల్లో కాలిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులంతా అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్, పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, బస్సులో మంటలు వ్యాపించడానికి కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బస్సు ఇంజిన్ లేదంటే వైరింగ్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రమాదంలో చాలామంది ప్రయాణికుల ముఖాలు, చేతులు, కాళ్లతోపాటు పలుచోట్ల కాలిన గాయాలయ్యాయి.

# రేపు కేబినెట్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 16న(గురువారం) మధ్యాహ్నం 3.00 గంటలకు జరుగనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. ఈ సమావేశం తెలంగాణ సచివాలయం 6వ అంతస్తులోని కేబినెట్ సమావేశం హాల్లో నిర్వహించనున్నారు. మంత్రులు అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని ప్రధాన కార్యదర్శి ఈ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. కాగా, సిఎం రేవంత్ అధ్యక్షతన జరుగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బిసి రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర పలు అంశాలపై ఇందులో చర్చించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై తెలంగాణ హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో 40 పేజీల పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ విచారణ గురువారం ఉంది. దీంతో రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విచారణ ముందు కేబినెట్ భేటీ ఆసక్తి నెలకొంది.

# గ్రామీణ పోస్టాఫీసుల్లో రైల్వే రిజర్వేషన్

## మరింత విస్తృతంగా ప్రయాణికులకు సౌకర్యాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దేశవ్యాప్తంగా ఎంపికచేసిన పోస్టాఫీసులలో రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకునే సౌకర్యం ప్రారంభం అవుతోంది. రైల్వే స్టేషన్‌లు లేదా కౌంటర్లు లేని మారుమూల ప్రాంతాల్లోని ప్రజల కోసం, రైల్వే మంత్రిత్వ శాఖతో కలిసి రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను పోస్టాఫీసుల్లో బుక్ చేసుకునే సేవను ప్రారంభించింది. ఈ సదుపాయం ద్వారా అన్ని తరగతుల రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. రైల్ హెడ్ లేదా రైల్వే కౌంటర్లు లేని ప్రాంతాలపై దృష్టి సారించి ఈ సేవ ప్రారంభించింది. ప్రస్తుతం దేశం అంతటా 333 పోస్టాఫీసులలో రైల్వే టిక్కెట్ బుకింగ్ సేవ అందుబాటులో ఉంది. ఇందులో ఎక్కువ భాగం గ్రామీణ, పాక్షిక గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. తద్వారా రైల్వే ప్రయాణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తున్నాయి. ఇప్పుడు రైల్వే టికెటింగ్ సేవను జోడించడం ద్వారా తమ సేవలను మరింత విస్తరించింది. పోస్టాఫీసు ఇంటి వద్దకే రైల్వే టిక్కెట్లను డెలివరీ చేసే సేవను కూడా అందిస్తుంది. రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకోవాలనుకునే ప్రయాణీకులు ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్ ఉన్న పోస్టాఫీసుకు వెళ్లాలి. సాధారణంగా ఇవి రైల్వే స్టేషన్ లేదా కౌంటర్లు లేని ప్రాంతాలలో ఉంటాయి. ఇండియా పోస్ట్ వెబ్‌సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చు. కౌంటర్ వద్ద ఉన్న సిబ్బందికి మీ ప్రయాణ సమాచారాన్ని తెలియచేసి అక్కడ ఉన్న రిజర్వేషన్ ఫాం నింపి, టికెట్ డబ్బు కట్టాలి. పోస్టాఫీసు ద్వారా రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులోకి రావడంతో, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలు రైల్వే ప్రయాణ సేవలను మరింత సులభంగా పొందగలుగుతారని కేంద్రం భావిస్తోంది.

# మళ్లీ 'రేవ్' కలకలం

>> నిర్వహించినట్లు తెలిసింది. రాత్రంతా సాగిన ఈ పార్టీలో ఏడుగురు మహిళా డాన్సర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని పోలీసులు సమాచారం. ఈ మహిళలు హైదరాబాద్, బెంగళూరుకు చెందినవారని సమాచారం. పార్టీలో 14 మంది మహిళలతో సహా మొత్తం 50 మంది. వరకు ఉన్నట్లు సమాచారం. దాడుల సందర్భంగా పోలీసులు పెద్ద మొత్తంలో మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పార్టీలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు.

### మావోయిస్టు అగ్రనేత

# మల్లోజుల లొంగుబాటు

>> రేపింది. మల్లోజులపై వివిధ రాష్ట్రాలలో మొత్తం పది కోట్ల రూపాయల రి వార్డు వుండగా ఆయనతో పాటు లొంగిపోయిన 62 మందిపై లక్ష రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు రివార్డు వుంది. లొంగిపోయిన వారిలో 25 మంది నక్సలైట్లు తమ వద్ద వున్న ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోయిన విషయాన్ని గడ్చిరోలి పోలీసులు ధృవీకరించారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోవడం మావోయిస్టు పార్టీకి తీరని నష్టమని గడ్చిరోలి పో లీసు అధికారులు తెలిపారు. మిగతా మావోయిస్టులు కూడా పోలీసులకు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవాలని వారు కోరారు. మల్లోజుల తో పాటు 62 మంది నక్సలైట్లు గడ్చిరోలి పోలీసులకు లొంపోయిన విషయమై రాష్ట్ర నిఘా వర్గాలకు సమాచారం అందింది. వాస్తవానికి మల్లోజు ల తెలంగాణ పోలీసులకు లొంగిపోతారని వార్తలు వచ్చాయి. ఒక దశలో ఆయన బెంగళూరులో అనారోగ్యంతో ఒక ఆసుపత్రిలో తెలంగాణ పోలీ సుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని వార్తలు వెలువడ్డాయి. మావోయిస్టు కీలక నేత మల్లోజుల కిషన్ జీ సతీమణి పోతుల సుజాతతో పా టు మరో ముగ్గురు ముఖ్య నేతలు నెల రోజుల వ్యవధిలో తెలంగాణ పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో భూపతి కూడా తెలం గాణ పోలీసులకు లొంగిపోతారని మావోయిస్టు పార్టీ భావించింది. పోలీసులకు లొంగిపోయే ముందు ఆయన తన ఆయుధాలను పార్టీకి అప్పగిం చాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేసింది. దీనిపై నెల రోజులుగా చర్చసాగుతున్న తరుణంలో మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసుల కు లొంగిపోయారు. మల్లోజుల 62 మంది అనుచరులతో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయాన్ని ఛత్తీస్‌ఘడ్ ఉప ముఖ్యమ ంత్రి విజయ్ శర్మ ధృవీకరించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన రాంచిలో మీడియాతో మాట్లాడుతూ మల్లోజుల లొంగిపోవడంతో మావోయి స్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. నక్సలైట్లు ఇప్పటికైనా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, లొంగి పోయిన మా వోయిస్టులకు సర్కారు పునరా వాసం కల్పిస్తుందని, వారిని అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఛత్తీస్‌ఘడ్ ప్రజలు నక్సలిజం అ ంతం కావా లని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

**15-10-2025, బుధవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం**
**శరదృతువు, కృష్ణపక్షం**
నవమి ఉ.10.37
పుష్యమి మ.12.23
వర్జ్యం : రా.1.13-2.52
దు.ఉ.11.31-మ.12.18
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల విశేష జాగ్రత్తలు పాటించండి.

**వృషభం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం:** అధ్యాత్మిక విషయాలలో మత సంబంధమైన విషయాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని అనుకూల ఫలితాలు సాధిస్తారు.

**సింహం:** అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది.

**కన్య :** లావాదేవీలు, మధ్యవర్తిత్వము మొదలయిన వాటి విషయ వ్యవహారాలలో జాగ్రత్తలు అవసరం.

**తుల :** వృత్తి పరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు.

**వృశ్చికం:** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడం కాస్త జాప్యం జరుగుతుంది.

**ధనుస్సు:** నమ్మకాలకు తావివ్వకుండా రొటీన్ సంతకాల విషయంలో బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి.

**మకరం:** మీ మేధస్సు నలుగులలో ప్రశంసించబడుతుంది. ప్రయాణాలు.

**కుంభం:** గృహావసరాల ఖర్చులు మితి మీరుతాయి. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి.

**మీనం :** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తగాదాలెందుకు?

>> సూచించినట్లుగా సమాచారం. గత కొన్ని రోజులుగా వరుసగా మంత్రుల మధ్య వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో పార్టీ నాయకులు, కేడర్ ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సిఎం స్వయంగా దిద్దుబాటు చర్యలకు దిగినట్లుగా సమాచారం. మరీ ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన పలువురు మంత్రుల మధ్య వివాదాలు ఎక్కువగా ఉన్నట్లు సిఎం గుర్తించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య మొదలైన వివాదానికి తెరపడిన సమయంలో మరో మంత్రి వివేక్ వెంకటస్వామి... మంత్రి అడ్లూరిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. అదే సమయంలో మేడారం జాతర విషయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ, ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మధ్య వివాదం చోటుచేసుకున్నది. వీటన్నింటికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు నేరుగా సిఎం రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగినట్లు తెలిసింది.

**నాగార్జున విషయంలో నేను మాట్లాడిందివేరు: కొండా సురేఖ**

నటుడు అక్కినేని నాగార్జున గురించి తాను మాట్లాడిన అంశాన్ని కొందరు వివాదాస్పదం చేశారని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ విషయం తనను తీవ్రంగా బాధించిందని, అందుకే మీడియా ముందు బహిరంగంగా మాట్లాడలేకపోతున్నానని ఆమె తెలిపారు. ఏదైనా సమస్య ఉన్నా పార్టీ అధిష్ఠానానికి నేరుగా తెలియజేసేందుకు ప్రయత్నాలు చేస్తానని ఆమె స్పష్టం చేశారు. కొందరు తనను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగా తాను ఏ పని చేసినా దానిని వివాదాస్పదం చేయాలని చూస్తున్నారని అన్నారు. తన శాఖకు సంబంధించిన పనులను నిశ్శబ్దంగా చేసుకుంటూ వెళుతున్నానని ఆమె పేర్కొన్నారు.

**కొండా సురేఖ ఓఎస్డీ తొలగింపు**

తెలంగాణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ ఎన్. సుమంత్‌పై వేటు పడింది. కొండా సురేఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుమంత్... ఆమె ఓఎస్డీగా కొనసాగుతున్నారు. కాలుష్య నియంత్రణ బోర్డులో కాంట్రాక్టు ప్రాతపదికన ఏడాది కాల వ్యవధితో ఓఎస్డీగా 2023 డిసెంబర్ 17న సుమంత్ నియమితులయ్యారు. ఆ తర్వాత ఈ ఏడాది డిసెంబర్ 16 వరకు కాంట్రాక్టు పొడిగించారు. పిసిబి కాంట్రాక్టు ఉద్యోగిగా నియమితులైన మంత్రి వద్ద ఓఎస్డీగా కొనసాగుతున్నారు. కాగా, ఆయన్ను తొలగిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) కార్యదర్శి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా కారణాల దృష్ట్యా సుమంత్‌ను తొలగిస్తున్నట్లు పీసీబీ వెల్లడించింది. ఆరోపణల నేపథ్యంలోనే సుమంత్‌పై వేటు వేసినట్లు తెలుస్తోంది.

# సిట్ అధికారులకు అన్నీ చెప్పాలి

>> రావు పోలీసుల విచారణకు సహకరించాలని, వారు కోరినట్లు గా యూజర్, పాస్ వర్డ్‌లు ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ కేసును విచారిస్తున్న హైదరాబాద్ సిట్ పోలీసులు ఫోరెన్సిక్ నిపుణుల సమక్ష ంలోనే ప్రభాకర్ రావును విచారించాలని జస్టిస్ బివి నాగరత్నం, జస్టిస్ ఆర్ మహదేవన్‌ల నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను నవంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది.

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ఎస్ఐబి మాజీ ఐజి ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు కీలక ఆదేశా లు జారీచేసింది. ఈ కేసులో పోలీసుల విచారణకు సహకరించకుండా, లాప్‌టాప్‌కు సంబంధించిన పాస్ వర్డ్, యూజర్ ఐడిలు ఇవ్వకుండా కోర్టుల్లో పిటిషన్లు వేస్తున్న ప్రభాకర్ రావు తమకు సహకరించేలా ఆదేశాలు ఇవ్వాలని, ఆయనకు రక్షణగా వున్న మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలని పో లీసు శాఖ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బివి నాగరత్నం, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం చేబట్టింది. ఈ కేసులో పోలీసుల అరెస్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు పొందిన ప్రభాకర్ రావు సిట్ విచారణకు ఎంతమాత్రం సహకరించడం లేదని సిట్ అధికారులు సు ప్రీం కోర్టుకు వెల్లడించారు. ఈ కేసు విచారణలో భాగంగా పోలీసు శాఖ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్దా ర్థ లూద్రాలు వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు పోలీసుల విచారణకు సహకరించడం లేదని, ఎప్పుడు విచారణ చేసినా అడ్డదిడ్డంగా నాలుగు మాటలు చెబుతూ తప్పించుకుంటున్నారని, ఆయనను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అప్పగించాలని వా రు సుప్రీం కోర్టును కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి, కీలక ముద్దాయిగా వున్న ప్రభాకర్ రావు తన లాప్‌టాప్‌లో అన్ని వివరాలు దాచివుంచారని, వీటిని డిజిటల్ డివైసెస్‌లో డాటా ఫా ర్మా చేశారని దీనికి సంబంధించి ఐ ఫోన్, ఐ క్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వడం లేదని తుషార్ మెహతా, సిద్దార్థ లూద్రా వాదించారు. రాజకీయ నాయకులతో పాటు జడ్జిలు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్‌లను ఫోన్ ట్యాపింగ్ చేయడంతో పాటు దీనిద్వారా అనేక మందిని బ్లాక్ మెయిల్ చేసి కోట్లాది రూపాయలను ప్రభాకర్ రావు బృందం వసూలు చేసిందని వారు ఆరోపించారు. నక్సలైట్ల పేరిట వీరి ఫోన్‌లను ట్యాపింగ్ చేశారని వారు సుప్రీం కో ర్టుకు వివరించారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తరువాత ఫోన్ ట్యాపింగ్ అంశం వెలుగు చూడడంతో అప్పటికే కంప్యూటర్లలోని మొత్తం సమాచారాన్ని డిలీట్ చేసి, ఖాళీగా వున్న డివైసెస్‌ను పోలీసులకు ఇచ్చారని, దీనివల్ల విచారణ ముందుకు సాగడం లేదని వారు తెలిపారు. 43 హా ర్డ్ డి స్కలను ముక్కలు చేసి మూసీనదిలో పడవేశారని, కీలక పత్రాలను కాల్చి వేశారని వారు తెలిపారు. అయితే ఈ వాదనలను ప్రభాకర్ రావు త రపున వాదించిన సీనియర్ న్యాయవాది శేషాద్రి నాయుడు తోసిపుచ్చారు. తన క్లయింట్ డివైసెస్‌ను రీసెట్ చేసేందుకు సిద్ధంగా వున్నారని, అయితే అంతకు ముందు ఆయనను పోలీసులు ఏం విచారించాలనే దానిపై స్పష్టత కావాలని శేషాద్రి నాయుడు తెలిపారు. తన క్లయింట్‌ను ఇప్పటి వరకు 11 సార్లు విచారణకోసం పిలిచి 80 గంటల పాటు విచారించారని ఆయన తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని ప్రభాకర్ రా వు డిలీట్ చేయలేదని, దీనిని పోలీసు శాఖకు చెందిన కొందరు డిలీట్ చేశారని, దీంతో తన క్లయింట్‌కు ఎలాంటి సంబంధం లేదని శేషాద్రి నాయు డు వాదించారు. తన క్లయింట్‌పై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని ఆయన వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న ప్రభాకర్ రావు పోలీసుల విచారణకు పూర్తిగా సహకరించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది. ప్రభాకర్ రావు వ ద్ద వున్న యూజర్ ఐడి, పాస్ వర్డ్‌లను పోలీసులకు ఇవ్వాలని, పోలీసుల విచారణకు ఆయన పూర్తిగా సహకరించాలని ఆదేశించింది. ఈ కేసు వి చారణకు సంబంధించి ప్రభాకర్ రావు ఇచ్చే సమాచారం ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలోనే ఉపయోగించడంతో పాటు విచారించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ప్రభాకర్ రావుకు పోలీసుల అరెస్టు నుంచి వున్న మధ్యంతర రక్షణను పొడిగించడంతో పాటు ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది.



మంగళవారం చండీగఢ్‌లో హర్యానా ఐపిఎస్ అధికారి వై. పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# గ్రూప్-2కు ఎంపికైన అభ్యర్థులకు 18న నియామక పత్రాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నాం

## సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశాం: పిసిసి చీఫ్ మహేష్

**హైదరాబాద్, అక్టోబరు 14,ప్రభాతవార్త:** బిజెపి బిఆర్ఎస్‌లు అడ్డుపడుతున్నా బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని అందుకే సుప్రీంకోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ వేశామని టిపిసిసి ప్రసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. న్యూఢిల్లీలో టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మంగళవారం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో సమావేశమైనారు. వెనుకబడిన తరగతుల ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్‌లు జనాభా దామాషా నిష్పత్తిలో అమలు చేయాలని పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం ఉందని అందుకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరఫున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ గురువారం విచారణకు రావచ్చని ఆయన వివరించారు. 40 పేజీలతో పిటిషన్ వేశామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోను యధాతంగా అమలు చేయాలనే ఆలోచనతో ఉన్నామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఓబిసి ల జీవితాలు బాగుపడాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలకు అడుగడుగునా బిజెపి, బిఆర్ఎస్ లు వ్యతిరేకిస్తున్నాయని ఆవేదన చెందారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అయినా వెనక్కి తగ్గకుండా ప్రయత్నం చేస్తోందని అన్నారు. బిసి రిజర్వేషన్ల జీవోపై పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ , జీవో నెంబర్ తొమ్మిదిపై స్టే విధిస్తూ, పాత విధానంలో ఎన్నికలకు వెళ్లాలని ఆదేశానికి ఇచ్చిందని అన్నారు.

# కాళేశ్వరం మాజీ ఇఎన్‌సి సహా ఇద్దరు నీటిపారుదల శాఖ మాజీ అధికారుల ఆస్తుల జప్తు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన కాళేశ్వరం ప్రాజెక్టు గోల్‌మాల్ వ్యవహారం కేసులో వందల కోట్ల రూపాయల అక్రమాస్తులకు సంబంధించి అరెస్టయిన మాజీ ఈఎన్ సీ, ఎండి కూడా అయిన హారీరాం నాయక్‌తో పాటు ఇద్దరు నీటిపారుదల శాఖ మాజీ అధి కారుల ఆస్తులను ఎసిబి జప్తు చేసింది. ఈ మేరకు సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ఇద్దరి ఆస్తులు అధికారిరంగా 200 కోట్ల రూపాయలకు పైబడి వుంటుందని తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో 48 వేల 665 కోట్ల రూపాయల విలువైన పనులకు హారీరాంనాయక్ ఈఎన్‌సీ, ఎండి హోదాలో పర్యవేక్ష కుడుగా వ్యవహరించారు. ఈ ప్రాజెక్టులో 4,5,6 లింకుల పరిధిలో జరిగిన అన్ని పనులు ఆయన ఆధ్వర్యంలోనే జరిగాయి. ఈ పనుల అంచనా వ్యయం మొదట41,568 కోట్ల రూపా యలు కాగా ఆ తరువాత ఇది భారీగా పెరిగింది. కాగా గత ఏడాది ఏప్రిల్ నెలలో హారీరాం నాయ క్‌ను అక్రమాస్తుల కేసు లో ఎసిబి అరెస్టు చేసింది. కాగా ఇదే కేసులో నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) నికేష్ కుమార్ ఆస్తులను కూడా ఎసిబి జప్తు చేసింది. కాగా ఇదే కేసులో అరెస్టయిన నూనె శ్రీధర్ రావు ఆస్తులను జప్తు చేసేందుకు ఎసిబి అధికారులు విజిలెన్స్ క మిషన్‌కు లేఖ రాశారు.

# సీనియారిటీ ఉంటేనే 'డిసిసి'

>> జరిగిన డిసిసి అధ్యక్షులతో జూమ్ మీటింగ్‌లో ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ కొత్తడిసిసి అధ్యక్షుల ఎన్నికపై సూచనలు వివరించారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఎఐసిసి ఆర్గనైజేషన్ ఇంచార్జ్ కేసి వేణుగోపాల్ ఆదేశాలు పరిశీలకులు తూ.చ తప్పకుండా సూచనలు తప్పకుండా పాటిస్తారని, కనీస నియమావళిక సరితూగని వారిని ఎఐసిసి పరిశీలకులే తొలగిస్తారని ఆమె చెప్పారు. ప్రస్తుతం పని చేసిన డిసిసి అధ్యక్షులకు రెండో సారి ఎట్టి పరిస్థితుల్లో అవకాశం లేదని అన్నారు. పార్టీ కి సంబంధించిన ప్రజా ప్రతినిధుల దగ్గర బంధువులకు కూడా డిసిసి అధ్యక్షులుగా నియామకం చేసే అవకాశాలు లేవని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, మహిళ నాయకులకు ప్రాధాన్యత ఉంటుంది.

ఎఐసిసి పరిశీలకుల తో ఏ నాయకులు వ్యక్తిగత సంభాషణలు, సమావేశాలు నిర్వహించరాదు. జిల్లాలోని సమావేశాలు అక్కడి నాయకుల ఇళ్లల్లో, వారి స్వంత కార్యాలయంలో సమావేశాలు పెట్టరాదు. పార్టీ కార్యాలయంలో కానీ లేదా అందరికి అందుబాటు లో ఉండే ప్రాంతంలో కానీ సమావేశాలు నిర్వహించాలి. అలాగే ఎఐసిసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమంలో గ్రామంలో కనీసం వంద మంది సంతకాలు చేయించి పంపించాలని కోరారు.

# డిపిఆర్ టెండర్లను అడ్డుకోండి

>> బనకచర్ల విషయంలో ఎపి ముందుకెళ్లకుండా నిలువరించాలని కోరారు. టెండర్, భూసేకరణ విషయంలో ముందుకు పోనివ్వద్దని కేంద్ర మంత్రిత్వశాఖను విజ్ఞప్తి చేశారు. 200టిఎంసి నీటిని గోదావరి బేసిన్ నుంచి పెన్నాబేసిన్‌కు తరలించడానికి ముందు గోదావరి, కృష్ణాభాగస్వామ్య రాష్ట్రాలతో సమావేశం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత ముందుకు వెళ్లకుండా నిలువరించాలంటూ కేంద్ర జలశక్తి శాఖకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా లేఖ రాసినట్లు సమాచారం. రాష్ట్ర పునర్వి భజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇచ్చింది. దాన్ని ఉల్లంఘించి పోలవరం బనకచర్ల లింక్ను నిర్మిస్తూ డిజైన్లు మార్చుతున్నారు. పర్యావరణ అనుమతులను, సీడబ్ల్యూసీలోని టిఏసినిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, జిఆర్ఎంబి, సిడబ్ల్యుసి పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను తిరస్కరించాయి. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులు చేపట్టవద్దని, సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 75 శాతం సక్సెస్ రేట్ ఉండాలంటూ 2010లో ప్లానింగ్ కమిషన్ సూచించింది. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ అనధికారికంగా ఈ లింక్ నిర్మాణంలో భూ సర్వే అవార్డుకు అడుగులు వేస్తోంది అని తెలంగాణ లేఖలో పేర్కొన్నట్లు సమాచారం.

# నిగ్గు తేల్చండి.. లేదంటే కోర్టుకే

>> దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇంత స్పష్టంగా ఓట్ చోరీకి సంబంధించిన రుజువులన్నింటిని ప్రజల ముందు ఉంచాము. కేవలం రెండు రోజుల్లోనే మా పార్టీ కార్యకర్తలు ఇన్ని అక్రమాలను గుర్తించగలిగినప్పుడు ప్రభుత్వ అధికార యంత్రాంగం మొత్తం కలిగిన ఎన్నికల కమిషన్ ఎందుకు అక్రమాలను గుర్తించి తొలగించలేకపోతున్నది? అని ప్రశ్నించారు.

బీహార్ లో జరిగింది ఓటు చోరీ.. తెలంగాణలో చోరీ ఓట్లతో కాంగ్రెస్ ఎన్నికలలో గెలవాలని చూస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం ప్రతులను చేతిలో పట్టుకొని బీహార్ లో ఇతర రాష్ట్రాల్లో నీతి సూక్తులు వల్లె వేస్తున్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం దొంగ ఓట్లతో ఎన్నికలకు గెలవాలని ఆ పార్టీ ప్రయత్నం చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కింది అధికారులతో కుమ్మక్కైన అంశాన్ని పరిగణలోకి తీసుకొని వీటి పైన ఇక్కడ జరిగిన దొంగ ఓట్ల అంశం పైన రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. బీహార్‌లో రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓట్ చోరీ అంశంతో పోల్చితే ఇది తక్కువ ఏమీ కాదన్నారు. సొంతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంటిలోనే కుటుంబ సభ్యునికి మూడు దొంగ ఓట్లు ఉన్నప్పుడు కూడా రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు.



మంగళవారం మధుకర్ కుటుంబాన్ని పరామర్శించిన తర్వాత మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

# బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలి

## మధుకర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

## కార్యకర్తలు ఎవరూ ధైర్యాన్ని కోల్పోవద్దు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**వేమనపల్లి, అక్టోబరు 14, ప్రభాతవార్త:** బిజెపి మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం బిజెపి అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆత్మహత్య పట్ల రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మధుకర్ కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. మేమున్నాం అని మధుకర్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యం, అక్రమ కేసులు, స్థానిక కాంగ్రెస్ నాయకుల వేధింపులు,పోలీసుల బెదిరింపులు మధుకర్ మరణానికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. మధుకర్ మృతికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మధుకర్ ఆత్మహత్య కేసులో దోషులను శిక్షించే వరకు బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు. ఎఫ్ఐఆర్ కాపీలో పేర్లు ఉన్నప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఇవాళనే రామగుండం పోలీస్ కమిషనర్‌ను కలిసి కేసు పురోగతిపై చర్చించనున్నట్లు తెలిపారు. బిజెపి పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎవరు కూడా మన ధైర్యం కోల్పోవద్దని మీకు అన్ని విధాలుగా పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. వీరితో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వీ. సుభాష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు కొయ్యల హేమ్మాజీ, గోమాస శ్రీనివాస్, దుర్గం అశోక్, మండల బిజెపి నాయకులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్వేలో రాయబార కార్యాలయం మూసేయాలి: వెనిజులా అధ్యక్షుడు

## ప్రతిపక్ష నేతకు శాంతిపురస్కారం ఇవ్వడంపై ఆగ్రహం

**కారకాస్, అక్టోబరు 14:** తమ దేశంలోని విప్ నేతకు నోబెల్ శాంతి పురస్కారం ప్రకటించడంపై వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మాదురో మండి పడుతూ నార్వేపై ప్రతీకారచర్యలకు పూనుకున్నారు. ఏకంగా నార్వేలోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేయాలని ఆదేశాలిచ్చారు. వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కోరీనా మచాడోను నోబెల్ అవార్డుల కమిటీ ఈ ఏడాది శాంతి పురస్కారానికి ఎంపిక చేసిన విషయం తెలిసిందే.



ఈ ప్రకటనపై వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తనకు వ్యతిరేకంగా పోరాడుతున్న మచాడోను అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేయడంతో నోబెల్ కమిటీపై, నార్వేపై ఆయన మండిపడుతున్నట్లు సమాచారం. దీనికి ప్రతీకారంగా నార్వేలోని తమ దేశ రాయబార కార్యాలయం మూసివేయాలని ఆదేశించారని తెలుస్తోంది. అయితే, ఈ వివరాలేవీ అధికారికంగా బయటకు వెల్లడించలేదు. మచాడోకు నోబెల్ ప్రకటించడంపై వెనెజువెలా ప్రభుత్వం అసలు స్పందించనే లేదు. ఈ క్రమంలోనే వెనెజులా విదేశాంగ మంత్రిత్వశాఖ తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్టు పెడుతూ.. దౌత్య కార్యకలాపాల అంతర్గత పునర్వ్యవస్థీకరణలో భాగంగా నార్వేలోని తమ రాయబార కార్యాలయం మూసివేస్తున్నట్లు వెల్లడించింది. దీంతోపాటు జింబాబ్వే, బుర్కినా ఫాసో వంటి దేశాల్లో తమ ప్రాతినిధ్యం పెంచుకునేందుకు గాను ఆస్ట్రేలియాలోని రాయబార కార్యాలయాన్ని కూడా మూసివేస్తున్నట్లు పేర్కొంది. అయితే, రాయబార కార్యాలయం మూసివేయాలన్న వెనెజువెలా ప్రభుత్వ నిర్ణయంపై నార్వే విదేశాంగ మంత్రిత్వశాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక విషయాల్లో తమ మధ్య విబేధాలు ఉన్నప్పటికీ.. వెనెజువెలాతో తాము చర్చలు కోరుకుంటున్నామని తెలిపింది. నోబెల్ బహుమతి ప్రకటనలలో నార్వే ప్రభుత్వానికి ఎలాంటి ప్రమేయం ఉండదని, నార్వేజియన్ నోబెల్ కమిటీ స్వతంత్రంగా అభ్యర్థులను ఎంపిక చేస్తుందని వివరణ ఇచ్చింది.

# టికెట్ తనిఖీలో ఒకేరోజు ద.మ.రైల్వేకు రూ. కోటికిపైగా ఆదాయం

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 14, ప్రభాతవార్త :** గతంలో ఎప్పుడు లేని విధంగా టిక్కెట్ తనిఖీలో ఒకే రోజు అత్యధికంగా కోటి రూపాయలకు పైగా ఆదాయాన్ని దక్షిణ మధ్య రైల్వే ఆర్జించింది. భారతీయ రైల్వేలోని అన్ని జోన్‌లల్లో ఈ నెల 13న గమ్యస్థానాలకు ప్రయాణించే భారీ రద్దీ దృష్ట్యా ఈ నెల 13న ఒక రోజంతా ముమ్మరంగా టిక్కెట్ల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టింది. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే జారీ చేసిన సూచనల మేరకు దక్షిణ మధ్య రైల్వేలోని ఆరు డివిజన్లైన సికింద్రాబాద్, హైదరాబాద్, విజయ వాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్‌లలో తనిఖీ కార్యక్రమం జోన్ వ్యాప్తంగా నిర్వహించబడింది. ఈ నేపథ్యంలో ఈ ప్రత్యేక రోజున టికెట్ తనిఖీ కార్యకలాపాలలో జోన్ ఒకే రోజు అత్యధికంగా రూ.1.08 కోట్ల ఆదాయాన్ని సాధించింది. టికెట్ లేని ప్రయాణం లేదా అనధికారికంగా ప్రయాణించిన ప్రయాణికుల నుంచి మొత్తం 16,105 కేసులను నమోదు చేసి ఆ మొత్తాన్ని వసూలు చేశారు. సాధారణంగా జోన్ సగటున రోజువారీ టికెట్ చెకింగ్‌లో దాదాపు 9,500 కేసుల నమోదుతో సుమారుగా రూ.47 లక్షల ఆదాయాన్ని సంపాదిస్తుంది. కానీ దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో ఒకే రోజు టికెట్ చెకింగ్ ఆదాయం రూ. కోటి దాటడం ఇదే తొలిసారి. ఈ టికెట్ చెకింగ్ డ్రైవ్ యొక్క ప్రధాన లక్ష్యం అధీకృత ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడం, ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని రిజర్వ్, అన్ రిజర్వ్‌డ్ కోచ్‌లలో టికెట్ లేని అనధికారికంగా ప్రయాణించడాన్ని అరికట్టడంతో పాటుగా చెల్లుబాటు అయ్యే టికెట్ లేదా సరైన ప్రయాణ అధికారంతో ప్రయాణం చేయడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే అని అధికారులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ ప్రత్యేక తనిఖీ నిర్వహణ పై అన్ని డివిజన్ల వాణిజ్య సిబ్బంది, అధికారులను అభినందించారు. ఈ రకమైన కార్యాచరణ అధీకృత ప్రయాణం గురించి సాధారణ ప్రజలలో అవగాహన పెంచుతుందని, టిక్కెట్ అమ్మకాలను పెంచడంలో కూడా సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే ద్వారా ఇది ఉత్తమ టిక్కెట్ తనిఖీ ఆదాయం అని అధికారులు పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే దీపావళి, ఛట్ పండుగల సీజన్ నేపథ్యంలో రైలు ప్రయాణికులు తమ తమ



స్టేసన్‌లో ప్రయాణికులను తనిఖీ చేస్తున్న రైల్వే అధికారులు

# మీతో పొగతాగే అలవాటు మాన్పించాల్సిందే

## ఇటలీ ప్రధానితో తుర్కియే అధ్యక్షుడి ఛలోక్తులు..!

**బీరూట్, అక్టోబరు 11:** ప్రపంచ రాజకీయాలు, యుద్ధ వాతావరణం వంటి తీవ్రమైన అంశాలపై చర్చించేందుకు సమావేశమైన ప్రపంచ నేతల మధ్య జరిగిన ఓ సరదా సంభాషణ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ధూమపానం అలవాటుపై తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలు, దానికి ఆమె ఇచ్చిన చమత్కార సమాధానం ఆసక్తికరంగా మారింది. గాజాలో యుద్ధాన్ని ముగించేందుకు ఈజిప్టులోని షార్మ్ ఎల్‌షేక్‌లో శాంతి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు హాజరైన నేతలు అనధికారికంగా మాట్లాడుకుంటున్న సమయంలో ఎర్డోగాన్, ఇటలీ ప్రధాని మెలోనీ వద్దకు వచ్చి మాట్లాడారు. ఇఫ్లోస్ న్యూస్ ఏజెన్సీ ప్రసారం చేసిన వీడియో ఫుటేజ్ ప్రకారం, విమానం నుంచి దిగుతున్నప్పుడు మిమ్మల్ని చూశాను. మీరు చాలా బాగున్నారు. కానీ, మీ చేత పొగతాగడం కచ్చితంగా మాన్పించాలి అని ఎర్డోగాన్ ఆమెతో అన్నారు. ఎర్డోగాన్ మాటలు వినగానే పక్కనే ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ నవ్వుతూ జోక్యం చేసుకున్నారు. "అది అసాధ్యం!" అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి మెలోనీ కూడా అంతే చమత్కారంగా బదులిచ్చారు. నాకు తెలుసు. కానీ నేను స్మోకింగ్ మానేస్తే, నాకు చిరాకు ఎక్కువై ఎవరినైనా ఏమైనా అనేస్తానేమో అంటూ ఆమె నవ్వేశారు. తుర్కియేని పొగాకు రహిత దేశంగా మార్చాలనే లక్ష్యంతో ఎర్డోగాన్ చాలాకాలంగా గట్టి ప్రచారం చేస్తున్నారు. పొగ రహిత తుర్కియే పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మరోవైపు ఇతర దేశాధినేతలతో సత్సంబంధాలు పెంచుకోవడానికి ధూమపానం తనకు ఉపయోగపడిందని మెలోనీ గతంలో ఓ పుస్తకంలో పేర్కొనడం గమనార్హం. గాజాలో కాల్పుల విరమణ, దీర్ఘకాలిక శాంతి స్థాపన వంటి కీలక అంశాలపై చర్చించేందుకు జరిగిన ఈ సదస్సులో ఈ సరదా సంభాషణ ప్రత్యేకంగా నిలిచింది.

# కవిత రాకతో చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత

## లైబ్రరీలోకి వెళ్లేందుకు యత్నం-అడ్డుకున్న పోలీసులు

## గంటన్నరపాటు ఉద్రిక్త వాతావరణం

## నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే ప్రభుత్వాలు మారాయి: ఎమ్మెల్సీ కవిత



అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 14, ప్రభాతవార్త:** చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. మంగళవారం జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత గ్రూప్-1 అభ్యర్థులకు బాసటగా నిలిచి సంఘీభావాన్ని తెలిపేందుకు రావడంతో నిరుద్యోగులతోపాటు పెద్ద పెట్టున పోలీసులు అక్కడికి వచ్చారు. లైబ్రరీలోని వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఎమ్మెల్సీ కవిత, జాగృతి నాయకులకు పోలీసులకు మధ్య కొంత సేపు వాగ్వాదం జరిగి తోపులాటలు చోటు చేసుకుంది. దీంతో ఉద్రిక్తతల నడుమ లైబ్రరీలోకి కవిత, జాగృతి నాయకులు ప్రవేశించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం మూలంగానే ప్రభుత్వాలు మారాయని అనే విషయాన్ని రేవంత్ సర్కార్ గుర్తుంచుకోవాలన్నారు. గ్రూప్ 1లో జరిగిన అక్రమాలపై విద్యార్థులతో మాట్లాడేందుకు ఇక్కడికి వచ్చాను.. లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. కేసీఆర్ పరిపాలనలో కూడా అవకతవకలు జరిగాయని విద్యార్థులు చెప్పారు. ఆనాడైనా, ఈనాడైనా విద్యార్థులకు న్యాయం జరగాలనే నేను కోరుతున్నా. విద్యార్థులకు ఉద్యోగాలు రావాలనే తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. గ్రూప్-1లో అక్రమాలు జరిగాయని ప్రతి ఒక్కరూ చెబుతున్నారని, మా పేపర్లను ఇస్తామంటూ ప్రతి విద్యార్థి ఛాలెంజ్ చేస్తున్నారని, ఉద్యోగాలు వచ్చిన వారి పేపర్లు బయట పెట్టడానికి ప్రభుత్వానికి భయమెందుకు? అని ప్రశ్నించారు. అర్హత లేని వారికి ఉద్యోగాలు రావద్దనే తాము ముందు నుంచి కోరుతున్నామని, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను తుంగలో తొక్కి నాన్ లోకల్స్ ఎనిమిది మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ బీహార్ ఎన్నికల్లో పర్యటిస్తూ తెలంగాణలో విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవటం లేదని, రాహుల్ గాంధీ ఇక్కడకు రావాలి. లేదంటే మేము బీహార్ కు వస్తామని అన్నారు. తెలుగు, ఉర్దూ మీడియంలో రాసిన అభ్యర్థులకు అన్యాయం చేశారని, ఇది వరకు ఉన్న ప్రభుత్వాలు నిరుద్యోగులను అన్యాయం చేసినందుకే ఆ ప్రభుత్వాన్ని ఓడించారని, 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కానీ పాత 50 వేల ఉద్యోగాలే ఇచ్చారే తప్ప ఒక్క కొత్త నోటిఫికేషన్ వేయలేదన్నారు. గ్రూప్1 విషయంలో డివిజన్ బెంచ్ లో అనుకూలంగా తీర్పు రాకపోతే సుప్రీంకోర్టుకు వెళ్తామన్నారు. తప్పులు మనం చేస్తే మనమే సరిదిద్దుకుందామని, గ్రూప్1 ఉద్యోగాలు కచ్చితంగా అమ్ముకొని అవినీతి చేశారని ఆరోపించారు.

# నీటిపారుదల శాఖ ప్రక్షాళనకు 106 మంది బదలీలు

**హైదరాబాద్, అక్టోబరు 14,ప్రభాతవార్త:** నీటి పారుదల శాఖ ప్రక్షాళనకు తెలంగాణ ప్రభుత్వం నడుం కట్టడమే కాదు ఏకంగా వందకు పైగా ఇంజనీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదలీ వేటు వేయడం జరిగింది. గత పదేళ్ళుగా నీటిపారుదలశాఖలో ఇంజనీర్లు చేతివాటం ప్రదర్శిస్తూ కోట్ల రూపాయలు పోగుచేసుకొన్నారు. ఎసిబి తనిఖీలలో వందల కోట్లు బయట పడుతుండటంతో చర్యలకు ఉపక్రమించింది. ఇరిగేషన్ అధికారులు చెరువుల హద్దులు చెరిపేస్తూ నదుల పరివాహక ప్రాంతాలను ఆక్రమిస్తున్న అక్రమార్కులకు ఇతోధికంగా సహకారం చేస్తూ పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఇఎన్‌సి మురళీధర్‌రావు, గజ్వేల్ సిఇ హరిరామ్, నూనె శ్రీధర్ ఇంట్లో తనిఖీ చేసినప్పుడు వారిపై వారి బంధువులపై ఇంకా బినామిల పేరుతో అనేక ఆస్తులు బయటపడ్డాయి. ఇక నీటిపారుదలశాఖ ఉద్యోగులను ఉపేక్షించకూడదనిప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకొంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో గజ్వేల్ ఈఎన్‌సీ, కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ ఎండీగా పనిచేసిన బి.హరిరామ్ ఆస్తులను జప్తు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా నోటిఫికేషన్ జారీ చేశారు. తాజా నోటిఫికేషన్‌తో సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో28 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు తెలంగాణ, ఏపీలోని పలుచోట్ల హరిరామ్‌కు ఉన్న ఆస్తులను క్రయవిక్రయాలకు ఆస్కారం లేని నిషేధిత జాబితాలో పెట్టనున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హరిరామ్‌ను అరెస్ట్ చేయడంతో ఆస్తుల జప్తు కోసం కోర్టులో ఏసీబీ కేసు వేసింది. దీనికి అనుమతినిస్తూ కోర్టు తీర్పు వెలువడటంతో నీటిపారుదలశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ఆధారంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌కు ఏసీబీ లేఖ రాయనుంది. అనంతరం హరిరామ్ ఆస్తుల క్రయవిక్రయాలను కట్టడి చేయనున్నారు. ఈ కేసు నుంచి బయటపడితే.. ఆస్తుల క్రయవిక్రయాలపై హరిరామ్‌కు అధికారం వస్తుంది. ఇక 2024 ఏప్రిల్‌లో హరిరామ్ నివాసం, జలసౌధలోని కార్యాలయం సహా మొత్తం 14 చోట్ల ఏసీబీ సోదాలు నిర్వహించింది. ఇక ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిందితుడైన మరో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) నికేశ్‌కుమార్ ఆస్తులను కూడా జప్తు చేస్తూ నీటిపారుదల శాఖ నోటి ఫికేషన్ జారీ చేసింది. అప్పట్లో రికార్డుల ప్రకారం ఆస్తుల విలువ రూ.17.73 కోట్లుగా ఉన్నప్పటికీ బహిరంగ మార్కెట్‌లో అది రూ.100 కోట్లపైనే ఉంటుందని తేల్చారు. ఒక సీఈ(చీఫ్ ఇంజనీర్)కి బినామీ ఆస్తులుగా వీటిని గుర్తించారు. ఇక ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మరో నిందితుడైన మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ) నూనె శ్రీధర్ ఫైలు సోమవారం విజిలెన్స్ కమిషన్‌కు చేరింది. ఆయనపై చర్యలు తీసుకోవడానికి అనుమతించాలని కోరుతూ ఫైలును విజిలెన్స్ కమిషన్‌కు పంపించారు.

హైదరాబాద్ సర్కిల్ తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేస్తూ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్ ఒ సి జారీ విషయంలో ఇంజినీర్లపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. బదలీ అయిన ఇంజినీర్లలో ఇఇలు, డిఇఇలు, ఎఇఇ లు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది.

# ఎప్‌సెట్ బైపిసి మొదటి ఫేజ్‌లో సీటు పొందిన వారికి ఫీజు గడువు నేటి వరకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివిన విద్యార్థులు ఎప్ సెట్-2025 ద్వారా.. బి ఫార్మసీ, ఫార్మా-డి, బైయో టెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాసూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపును సోమవారం చేశారు. సీటు పొందిన వారు ట్యూషన్ ఫీజు చెల్లించడానికి మంగళవారం వరకు గడువును ఇవ్వగా.. దానిని కాస్త నేటి(బుధవారం) వరకు పొడిగించినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్‌సెట్ బైపీసీలో 10,708 సీట్లకి గానూ 10,012 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. 71,309 మంది ఎప్‌సెట్-2025లో అర్హత సాధించగా వారిలో 15,775 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. వారిలో 15,192 మంది 3,90,122 వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 10,012 మందికి సీట్ల కేటాయింపు చేయగా.. మరో 696 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 93.5 శాతం సీట్లను కేటాయించారు. మొదటి ఫేజ్‌లో 462 మంది ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లను కేటాయించారు. బి ఫార్మసీలో 122 కాలేజీల్లో 8686 సీట్లు అందుబాటులో ఉంటే.. అందులో 8017 సీట్లను కేటాయించారు.


SANGHI

Oxygen/Nitrogen Gas Plants
100 to 1500 cum/hr capacity

Acetylene Plant
45 cum/hr Capacity

Nitrous oxide Plants
8 to 24 cum/hr capacity

SANGHI  M. K. Sanghi Group

SANGHI ORGANIZATION
1-2, TURF VIEW,
OPPOSITE NEHRU CENTRE,
SETH MOTILAL G. SANGHI MARG,
WORLI, MUMBAI-400018, INDIA
TEL: 022 - 4200 5464 (12 lines) / 2494 6649 (Direct)
Whatsapp: 00-91- 98197 43342 / 98211 20525
Email: mail@sanghioverseas.com
Website:www.sanghioverseas.com


# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి

## సిఎస్ రామకృష్ణారావు సర్క్యులర్ జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంటును రూపొందిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు.

అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ మంగళవారం సర్క్యులర్ జారీ చేసింది.

తెలంగాణ ప్రభుత్వం
**చేర్యాల మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, సిద్దిపేట జిల్లా**
కొటేషన్ ప్రకటన

(డ్రై రిసోర్స్ సెంటర్) కొరకు వినియోగించు ఐటమ్ యొక్క వివరణ 1) వైట్ ట్రిడ్డర్. 2) సార్టింగ్ కన్వేయర్ బెల్ట్. 3) బైలింగ్ మెషీన్. 4) గార్డెన్ ష్రెడ్డర్. 5) మీడియం డ్యూటీ ట్విన్ షాఫ్ట్ ష్రెడ్డర్. 6) ఎయిర్ బ్లోయర్. కొటేషన్ దాఖలు ప్రారంభ తేది, సమయం: 15.10.2025 మ.3.00గం. కొటేషన్ దాఖలు ముగింపు తేది, సమయం : 22.10.2025 మ.3.00గం. తదుపరి వివరాలు కమిషనర్ నం. 9491018886, AEE నం. 9398881464 ఇ-మెయిల్ id:cherialmunicipality@gamil.com

సం/-. కమిషనర్, చేర్యాల మునిసిపాలిటీ.

DIPR.NO. 9207-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 14.10.2025

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు**

(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)

తేది: 14.10.2025

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి తెలంగాణ రాజ్యాధికార పార్టీ (పార్టీ పేరు) అధ్యక్షులు అయిన శ్రీ తీన్మార్ మల్లన్న గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గారు (2) శ్రీ ఓదేలు ఎల్లబోయిన, ఉపాధ్యక్షులు గారు, (3) శ్రీ పరమేష్ తిప్పని, కోశాధికారి గారు ప్రధాన కార్యవర్గ సభ్యులు, మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము ప్లాట్ నెం.10 పార్ట్, సర్వే నెం.95, ఎఫ్‌సిఐ గోడౌన్ రోడ్, చర్లపల్లి రైల్వే స్టేషన్ దగ్గర, చాణిక్యపురి కాలనీ, మల్లాపూర్, హైదరాబాద్-500 076, తెలంగాణ. సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్-500004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (పార్టీ పేరు)ను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

అధ్యక్షులు
తెలంగాణ రాజ్యాధికార పార్టీ.

**సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతీ**
(భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వశాఖ యొక్క స్వతంత్ర సంస్థ)
జవహర్‌లాల్ నెహ్రూ భారతీయ చికిత్స మరియు హోమియోపతీ, అనుసంధాన్ భవన్
61-65, ఇనిస్టిట్యూషనల్ ఏరియా, డి-బ్లాక్ ఎదుట, జనక్‌పురి, న్యూఢిల్లీ-110058

ప్రకటన నం.: 178/2025-26 తేది: 13.10.2025

సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి, న్యూఢిల్లీ అధీనంలోని వివిధ సంస్థలలో క్రింది ఉద్యోగాలకు కాంట్రాక్చువల్ ప్రాతిపదికన దరఖాస్తులు కోరబడుతున్నవి.

| క్ర.సం. | ఉద్యోగం(లు) యొక్క పేరు | ఉద్యోగం(లు) సంఖ్య |
|---|---|---|
| 1. | సీనియర్ రీసెర్చ్ ఫెలో (హోమియో) | 03 |
| 2. | రీసెర్చ్ అసోసియేట్ (కెమిస్ట్రీ) | 01 |
| 3. | రీసెర్చ్ అసోసియేట్ (వెటిరినేరియన్) | 01 |
| 4. | ప్రాజెక్ట్ అసోసియేట్ (కెమిస్ట్రీ) | 01 |
| 5. | సీనియర్ రీసెర్చ్ ఫెలో (హోమియో) | 02 |
| 6. | సీనియర్ రీసెర్చ్ ఫెలో (డైటీసియన్) | 01 |
| 7. | జూనియర్ రీసెర్చ్ ఫెలో (బోటనీ) | 01 |
| 8. | సీనియర్ రీసెర్చ్ ఫెలో (బోటనీ) | 01 |
| 9. | ఫీల్డ్ అసిస్టెంట్ | 01 |
| 10. | సీనియర్ రీసెర్చ్ ఫెలో/ జూనియర్ రీసెర్చ్ ఫెలో (ఫార్మకోలజీ) | 01 |
| 11. | కన్సల్టెంట్ (అకౌంట్స్) | 15 |
| 12. | కన్సల్టెంట్ (లీగల్) | 01 |
| 13. | అసిస్టెంట్ వార్డెన్ (పురుష మరియు స్త్రీ) | 02 |

ఇంటర్వ్యూ యొక్క తేదీ, పోస్టింగ్ ప్రదేశం, ఆవశ్యక అర్హత, అనుభవం, జీతం, వగైరా గురించిన వివరాలు, కౌన్సిల్ యొక్క వెబ్‌సైట్ www.ccrhindia.ayush.gov.in పై అందుబాటులో ఉన్నాయి.

అసిస్టెంట్ డైరెక్టర్ (H)/S-4/Admn.I/c

**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O. A. No. 333 OF 2025**

BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
Mr. Saake Gangadhara & Another ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. Mr. Saake Gangadhara, S/o. S Nagabhushanam, D. No.7-69, Modugulakunta, Tadimarri, Anantapur, Andhra Pradesh-515631. ...Defendants

Please take the Summons in the above O.A. No. 333/2025 filed by the applicant for recovery of money of Rs. 24,79,997.46/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha Telugu Daily" and posted the matter in 21-11-2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **21.11.2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **8th day of August 2025.**

(By order of the Tribunal)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
AT: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 650 of 2025**

BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
And
Mr. Shaik Madeena Irshad ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
Mr. Shaik Madeena Irshad, S/o. Sk Nayeem, Aged About 38Years, Occ: Pvt. Employee, R/o.H.No. 8-1-423, Flat No. 501, 5th Floor, Diamond Hills, Shaikpet, Hyderabad - 500008. Also at: Mr. Shaik Madeena Irshad, R/o. 7th Line, Datt Sai Apartments, NGO Colony, Ongole, Prakasam District - 523001. Also at: Mr. Shaik Madeena Irshad C/o. Reliace Jio Infocomm Ltd., 3rd Floor, Lake Shore Towers, Lumbini Classic Apts., Rajbhavan Road, Somajiguda, Hyderabad - 500082. ....Defendant/s

Please take the summons in the above O.A.No. 650/2025 filed by the Applicant for Recovery of money of **Rs.21,23,254.01** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily Newspaper and posted the matter on **19/11/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **19/11/2025** at **10.30 A.M** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **09th of October, 2025.**

(By order of the Court)
Signature of the Officer
Authorised to issue Summons

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 648 of 2025**

BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
Vs.
M/s. Ratnashila Granites & Anr. ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
Mr. Chandupatla Santosh Reddy, S/o. Mr. Raji Reddy, Age. 64 years, Occ: Self Employed, R/o. H,No.1-9-669/A/16, Sai Amu Residency, Hyderabad-500044. ....Defendant No.2

Please take the summons in the above O.A.No. 648 of 2025 filed by the Applicant for Recovery of Rs.58,98,969.10 (Rupees Fifty Eight Lakh Ninety Eight Thousand Nine Hundred Sixty Nine And Ten Paise) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Newspaper and posted the matter on 21/11/2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendantsare directed as under;

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **21/11/2025** at **10.30 A.M** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **10th day of October, 2025.**

(By order of the Tribunal)
Sd/- Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
AT: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 651 of 2025**

BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
And
Mr. Habeeb Ali Shoeb ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
Mr. Habeeb Ali Shoeb, S/o. Habeeb Hussain, Shoeb Aged about 42 years, Occ : Pvt. Employee, R/o. H No. 8-3-169/957, Borabanda, Balanagar Sanathnagar I E, Hyderabad - 500018. Also At: Mr. Habeeb Ali Shoeb C/o. Wipro GE Healthcare Pvt. Ltd., # Plot No. 122, Epip Zone Whitefield, Karnataka, Banglore - 560066. ....Defendant/s

Please take the summons in the above O.A.No. 651/2025 filed by the Applicant for Recovery of money of **Rs.34,32,711.55** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily Newspaper and posted the matter on **19/11/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **19/11/2025** at **10.30 A.M** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **09th of October, 2025.**

(By order of the Court)
Signature of the Officer
Authorised to issue Summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
AT: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 656 of 2025**

BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
And
Mr. Isarayal ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
Mr.Isarayal, Aged About 25 Years, Occ: Business, R/o. Plot No. 420, Jai Ram Nagar, Jeedimetla, Hyderabad-500055. ..Defendant/s

Please take the summons in the above O.A.No. 656/2025 filed by the Applicant for Recovery of money of **Rs.24,60,460.27** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily Newspaper and posted the matter on **21/11/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **21/11/2025** at **10.30 A.M** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **10th of October, 2025.**

(By order of the Court)
Signature of the Officer
Authorised to issue Summons

వార్త


బంగారంలోని ప్రతికణానికి విలువ ఉన్నట్లే,
జీవితంలోని ప్రతిక్షణానికి విలువ ఉంది.

-జార్జి ఇలియట్

# పశ్చిమాసియా పరవశం!


ఇప్పుడక్కడ తుపాకీ పేలుళ్లు, మిస్సైళ్ల గర్జనలు వినపడవు. కనపడేవన్నీ ఉద్విగ్న సన్నివేశాలు. ఆత్మీయ పలకరింపుల మధ్య ఇజ్రాయెలీ బందీల ఆనందబాష్పాలు, హమాస్ చెర నుంచి విడుదలైన ఇజ్రాయెలీలు కాని, ఇజ్రాయెల్ విడుదల చేసిన 1968 మంది పాలస్తీనియన్‌లు ఒక్కసారిగా ఇలాంటి మధురక్షణాలను చవి చూశారు. ఇంతకాలం బందీలుగా నాలుగు గోడల మధ్య ఇక చివరి రోజులేననుకున్న తరుణంలో ఒక్కసారిగా వారిలో కాంతిరేఖ ప్రసరించింది. నవోదయం వెలుగు చూసింది.738 రోజులు చీకట్లో మగ్గినవారు ఇప్పుడు స్వేచ్ఛాజీవులు. పశ్చిమాసియాలో శాంతికపోతాలు ఎగురు తున్నాయడానికివే సాక్షీభూతాలు. ఈసారి యుద్ధవిరమణ తంత్రంలో శ్వేతసౌధాధినేత ట్రంప్‌దే పైచేయి. ఎవరేమ నుకున్నా హమాస్, ఇజ్రాయెల్‌ల మధ్య సంధి కుదర్చడ మంటే మాటలు కాదు. ఇరుపక్షాల వారు ఒకరిపై ఒకరు రగిలిపోతున్నారు. వారి మధ్య కుదిరిన శాంతి ఒప్పందాలలో భాగంగా తొలిదశలో ఇరుపక్షాలు సోమవారం బందీలను పరస్పరం విడుదల చేశాయి. సజీవంగానైనా, నిర్జీవంగానైనా సరే 'మా వాళ్ల మాక్కావాలన్న' ధోరణిలో ఇజ్రాయెల్ పట్టుపట్టడంతో తొలి విడతగా తమ ఆధీనంలో ఉన్న 20మందిని సజీవంగా గాజా మూడు ప్రాంతాల నుంచి రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించింది. పాలస్తీనా ఖైదీల విడుదల ప్రక్రియ కూడా సజావుగానే సాగింది. ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న వెస్ట్ బ్యాంక్‌లోని పలు జైళ్లలో బందీగా ఉన్న పాలస్తీనియన్లు తమ ఆత్మీయులను కలుసుకోగలరు. ఈ శాంతి ఒప్పందం అమలయ్యే వరకు హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెలీలు కాని, ఇటు వెస్ట్ బ్యాంక్‌లో మగ్గుతున్న పాలస్తీనియన్లు కానీ తాము సజీవంగా బయటపడతామని ఏనాడూ అనుకోలేదు. ఇక మానవతాసాయం కూడా అనుకున్నట్లుగానే ఏర్పాట్లు జరిగాయి. గాజా పునర్నిర్మాణానికి సహాయం చేస్తామని, పాలస్తీనీయులు ఉగ్రవాదాన్ని, హింసను వదిలిపెట్టాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హమాస్‌ను హెచ్చరిస్తూనే ఉగ్రవాదంపై ఇజ్రాయెల్ విజయం సాధించినట్లు ప్రకటించారు. ఇరుపక్షాల మధ్య శాంతి ఒప్పందం అమలు, సయోధ్యకు సంపూర్ణ స్థాయిలో సిద్ధం చేయడం వంటి అంశాల పర్యవేక్షణకు ట్రంప్ స్వయంగా ఈజిప్టుకు హాజరవడం విశేషించదగినది. ట్రంప్ మధ్యవర్తిత్వానికి కృతజ్ఞతగా ఈజిప్ట్ పార్ల మెంట్‌లో ఆయనకు సభ్యులంతా నిలబడి ఒక్కసారిగా చప్పట్లు కొట్టారు. అదే అత్యున్నత గౌరవం. ఇది చరిత్రలోనే లిఖించదగిన విషయం. గాజా స్ట్రిప్‌ను మరుభూమిగా మార్చిన రెండేళ్ల యుద్ధానికి ఎలాగైతేనేం తెరపడింది. అది తాత్కాలికమా? శాశ్వతమా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. కాలమే నిర్ణయిస్తుంది. పాలస్తీనా ప్రాంతానికి చెందిన పాలస్తీనియన్లు విడుదలై ఊపిరి పీల్చుకుంటు న్నారు. తమ తమ ఇళ్లకు చేరుకునే సరికి అవి శిధిలమై, కూలిన భవనాలను, కూల్చినఇళ్లను చూసుకుని బావురు మం టున్నారు. గాజా, ఇజ్రాయెల్‌ల మధ్య తుది ఒప్పం దాలు కుదిరి అమల్లోకి వచ్చేవరకు శాంతినినెలకొల్పడానికి తాను కట్టుబడిఉంటానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా ప్రకటించడమే ఈ ఒప్పంద సారాంశం. నెతన్యాహు ఎంతకైనా తెగిస్తాడని ప్రతీతి. అతనే స్వీయనిర్ణయాన్ని నిర్ద్వందంగా ప్రకటించారని హమాస్ నేతలు నమ్మి ముందుకు రావడం అటుఇటూ ఇరుపక్షాలను శాంతిమార్గంలో పయనింపచేసేందుకు మార్గం సుగమమయ్యింది. ఇక ముందు గాజాను నిస్సైనికీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ శాంతి ఒప్పందా ల నేపథ్యం కనపడుతోంది. ఎవరెంతగా పోరాడారు.ఎవరి లక్ష్యాలు ఏమిటి?ఎవరు విజేతలయ్యారనేది ట్రంప్ చెప్పినంత సులభం కాదు. ఇరువర్గాలు భారీగానే నష్టపోయాయి. జననష్టం, ఆస్తినష్టాల విషయానికొస్తే ఇజ్రాయెల్ దాడుల్లో 67,800 మందిచనిపోయారు. వారిలో సగం మందికి పైగా మహిళలు, చిన్నారులే. ఇప్పటి శాంతి ఒప్పందంతో తమసొంత ప్రాంతాల్లోనే బందీలుగా ఉన్న పాలస్తీనియన్లకు స్వేచ్ఛ వచ్చినందుకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియాగుటెరస్ ఎంతో సంతోషం వ్యక్తంచేశారు. యుద్ధాలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఇకపై గాజా స్ట్రిప్ ఇజ్రాయెల్‌లు శాంతి ధామాలని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతే తప్ప ఈ దేశాల మధ్య యుద్ధానికి ప్రధాన కారణమైన 'పాలస్తీనాఅంశంపై ట్రంప్ ఏమీ మాట్లాడలేదు. దీనిపై ఎలాంటిఒప్పందమూ జరుగలేదు. కాల్పుల విరమణ అన్నది ప్రధానాంశం.అయితే గాజా పునర్నిర్మాణం కోసం సుమారు రూ. 4.7 లక్షల కోట్ల అవసరమౌతుందన్న అంచనాలు వేశారు.అన్నీ ఇజ్రాయెల్ నేతృత్వంలోనే జరుగుతాయన్నది సుస్పష్టం. కాగా 'హమా స్' దళాలకు ఎలాంటి పని చెప్పకుండా గాజాలో పాలస్తీనా భద్రతా దళాల్ని ఏర్పాటు చేయమన్నారు. అంటేపాలస్తీనా సమస్యకు పరిష్కారం లభించనట్లే! ప్రత్యేక 'పాలస్తీనా' ఏర్పాటు అన్నది హమాస్ ఆకాంక్ష. శాంతి ఒప్పందాలు స్వాగతించదగినవే. ఇరుపక్షాలు శషభిషలు లేకుండా వాటి అమలు చేయడమూ మంచిదే. గాజా అంటే అతిచిన్న ప్రాంతం. ఈయుద్ధంలో పరమ కిరాతంగా ఊచకోతకోసిన చరిత్ర ఇజ్రాయెల్‌దే. ఒకనాటి ఐక్యరాజ్యసమితి తీర్మానం మేరకు 56 శాతం భూభాగం ఇజ్రాయెల్‌ది కాగా 43 శాతం భూభాగం పాలస్తీనాకివ్వాలి. కానీ నిన్న మొన్నటి యుద్ధంలో ఇజ్రాయెల్ పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకుంది. పాలస్తీనా ప్రజల్లో అశాంతికి మూలకారణమయ్యిం ది. ఈ వివాదాలు ముగిసి పాలస్తీనాకు స్వతంత్ర దేశంగా గుర్తించబడినప్పుడే అక్కడ పూర్తిస్థాయి శాంతి నెలకొల్పినట్లవుతుంది. దానికోసం ఎదురు చూడాల్సిందే.

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనైనా ధైర్యాన్ని కోల్పోరాదు.



హెచ్.లాంగ్‌ఫెలో

మన జీవితం మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు. కానీ జీవించిన కాలాన్ని బట్టి కాదు.



షేక్ స్పియర్

# ప్రజావాక్కు



### రిజర్వేషన్ సాధనకు బీసీల కదలిక అవసరం

బీసీ సమాజం దేశంలో పెద్దసంఖ్యలో ఉన్నప్పటికీ, రాజకీయ, ఆర్థిక, విద్యారంగాల్లో ఇంకా తగిన స్థానం పొందలేకపోయింది. అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది సముచిత హక్కు. ఈ హక్కును సాధించడానికి బీసీలు ఒకటిగా కదలిక చేయడం అత్యవసరం.మొదటగా బీసీ సంఘాలు,విద్యార్థిసంఘాలు, ఉద్యోగుల సంఘాలు ఐక్యతతో ముందుకు రావాలి. ఈ సమస్యపై అవగాహన సదస్సులు, చర్చాకార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలి. ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వడం, ఎమ్మెల్యేలు, ఎంపీలను కలవడం వంటి చర్యల ద్వారా రాజకీయఒత్తిడి తీసుకురావాలి.అలాగే సోషల్ మీడియా, వార్తామాధ్యమాల ద్వారా ప్రజాభిప్రాయం మేల్కొలపాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### దారి తప్పిన వర్షం

దారితప్పిన వర్షంతో రైతులు ఆగం ఆగం అవుతున్నారు. చేతికాడికి వచ్చిన తెల్ల బంగారం దండగ దోషాలుకు అమ్ముకోవలసిన పరిస్థితిఉంది. దీనివల్ల దళారులు లాభం పొందుతారు తప్ప రైతన్నఆగం అయితుండు. క్యామలో నింబస్ మేఘాల ప్రభావంవల్లనే ఈ పరిస్థితి దాపురించింది. బహుశా కోతుల గురించి కూడా రైతు కమిషన్ ఆలోచించే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి చెయ్యి దాటిపోయిందని అర్థం అవుతున్నది. స్వామినాథన్ కమిటీ సిఫారసులుగాల్లో కలిసిపోయాయి. 2007లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వేసిన జయంతి గోష్ కమిటీ నివేదిక బుట్టదాఖలు అయ్యింది.ఇన్ని ఒడిదుడుకుల మధ్య కూడా రైతన్నలు కాడిని నాగలిని నమ్ముకొని రేపటి ఉదయం కోసం ఎదురు చూస్తుంటారు.

- యారా కొమురయ్య, అక్కపల్లి గూడెం

### రీ పట్టాలు ఇవ్వండి

రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలలో రెవిన్యూ రికార్డుల ప్రకారం కొలతలుచూసి కొనుగోలు,అమ్మకాలు జరిగిన స్థలంలో వికలాంగుల ఇడ్లస్థలాలు కబ్జాలుచేశారు. ఇటీవల కొనుగోలు చేసిన వారికి రికార్డులు చూసి ప్రభుత్వం రీ పట్టాలు ఇవ్వాలి. కాలనీ భూ సమస్యలు పరిష్కారం చేసి న్యాయం చేయాలి. రీ పట్టాలు కొనుగోలు చేసిన వారికి ఇవ్వండి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

భారతదేశం యువశక్తికి నిలయమని మనం గర్విస్తున్న తరుణంలో,విద్యాసంస్థల్లో చోటుచేసుకుంటున్న విద్యార్థుల ఆత్మహత్యలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. నేటి విద్యా వ్యవస్థ కేవలంమార్కుల పరుగుపందెంగా మారి, విద్యార్థులను అపారమైన ఒత్తిడికి గురిచేస్తోంది. తల్లిదండ్రుల అధిక అంచనాలు,కోచింగ్ కేంద్రాల వ్యాపార ధోరణి, విద్యాసంస్థల్లో మానసిక సంక్షేమానికి ప్రాధాన్యత లేకపోవడం ఈ విషాదానికి ప్రధాన కారణాలు.ఈ నిశ్శబ్ద వేదనలను అర్థం చేసుకోవడంలో మన సమాజం విఫలమవుతోంది.ఐఐటీ వంటి ప్రఖ్యాత సంస్థల్లోనేఆత్మహత్యలు జరగడం మనవిద్యావ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపిస్తోంది. విద్యార్థి మానసిక ఆరోగ్యం ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించాల్సిన సమయం ఇది. ఈ మార్పు తక్షణమే రాకపోతే, దేశ భవిష్యత్తుకు తీరని నష్టం వాటిల్లుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### మహిళలకు ప్రత్యేక బస్సులుండాలి

తెలుగురాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం బాగానే ఉంది. అయితే తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి ఉచిత బియ్యం ఇచ్చినట్లు, బస్సుల్లో కూడా తెల్ల రేషన్ కార్డు ఉంటే ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తే బస్సుల్లో రద్దీ తగ్గుతుంది.ఎందుకంటే ఉచిత బస్సుఅనగానే బస్సు నిండా మహిళలునిండిపోతున్నారు.పురుషులకు కేటాయించినసీట్లను కూడా వారే ఆక్రమించుకొంటున్నారు.ప్రతి బస్సులో సగంసీట్లు మహిళలకు, మిగతా సగం సీట్లు పురుషులకు కేటాయిస్తే బస్సుల్లో గొడవలుజరగకుండా ఉంటాయి.అంతేకాకుండామహిళల కోసమే కొన్ని బస్సులునడిపితే, బస్సుల్లోరద్దీ కూడా చాలావరకు తగ్గించవచ్చు. ఈ దిశగా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నకిలీ డాక్టరేట్లతో ప్రతిభకు మకిలి!

***ఈ మధ్యకాలంలో రూ. 150 ఇస్తే చాలు ఆన్లైన్లో డాక్టరేట్ ఇస్తున్నట్లు ధ్రువపత్రాలను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. అలా ధ్రువపత్రాలను పొందినవారు వాటిని సామాజిక మాధ్యమాలలో పెట్టుకుని తెలుగు సాహిత్యాన్ని తామే ఉద్ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రముఖులు ఇటువంటి నకిలీ సంస్థలు ఇచ్చే డాక్టరేట్లు, పురస్కార సభలకు వెళ్లి వారి స్థాయిని తగ్గించుకోవద్దని రచయితలు సూచిస్తున్నారు. డాక్టరేట్లు, పురస్కారం ఇచ్చేవాడి అర్హత ఏమిటి అని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇటువంటి నకిలీ సంస్థలపై ప్రభుత్వం దృష్టిపెట్టి తీవ్రస్థాయి చర్యలు చేపట్టి, వారి ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేసి ప్రతిభావంతుల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.***



షేక్ అబ్దుల్ హాకీం జాని

ఈ మధ్య కాలంలో నకిలీ డాక్టరేట్లను ప్రదానం చేసే సంస్థలు తెలుగు రాష్ట్రాలలో కలకలం సృష్టించాయి. గౌరవప్రదమైన డాక్టరేట్లను ఒక ప్రహసనంగా మార్చారు. పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోవడం ఫ్యాషన్గా మారిపోయింది. కొందరు సాహితీవేత్తలు, కళాకారులు ఏదో ఒక బిరుదును పేరుకుముందు తగిలించుకుని తమ ప్రతిభకు తార్యాణంలా వాటిని సమాజానికి చూపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని కళాసంస్థలు, సామాజిక సంస్థలు అవార్డుల పేరుతో సన్మానాలు, సత్కారాలు చేయడం తెలుగురాష్ట్రాలలో సర్వసాధారణంగా మారిపోయింది. కొంతమంది వ్యక్తులు ఏకంగా గౌరవ డాక్టరేట్లు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గొప్పగొప్ప యూనివర్సిటీలు ఇచ్చే డాక్టరేట్లను ఆయా సంస్థలు ఎగతాళి చేసేలా డాక్టరేట్లు ఇవ్వడం మొదలు పెట్టారు. వీటికోసం ఆయా సంస్థలు ఒక్కొక్కరి నంచి రూ.20వేల నుంచి రూ.50 వేల వరకు కూడా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సంస్థలు చేసే నకిలీ డాక్టరేట్ల అమ్మకాల వ్యాపారం వల్ల సామాజిక, సాంస్కృతిక, సాహితీ, కళల రంగాల్లో సేవ చేస్తూ వస్తున్న నిజమైన సంస్థలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నకిలీ డాక్టరేట్లు ఇచ్చేవారు, తీసుకునేవారు ఇరువర్గాల వారు లాజిక్‌గా మాట్లాడుతుంటారు. ఆ సంస్థ ఇస్తుంది కాబట్టి మేము తీసుకుంటున్నామని తీసుకునే వారు చెబుతుంటే, మాకు ఐఎస్ఓ గుర్తింపు ఉంది. కాబట్టి మేము డాక్టరేట్లను ఇచ్చే అర్హత పొందాము, డాక్టరేట్లు తీసుకునే వారు అంగీకరిస్తున్నారు కాబట్టే మేము ఇస్తున్నాము అని ఇచ్చెనమ్మ వాయినం, పుచ్చుకోమ్మ వాయినంలో ఇరువర్గాలు మాట్లాడుతున్నారు. అసలు డాక్టరేట్ ఎలా వస్తుంది అనేమూలాల్లోకి వెళితే అనేక విషయాలు బహిర్గతమౌతాయి. వైద్య విద్యను అభ్యసించిన వారికి పేరుకుముందు డాక్టర్ అని పెట్టుకోవడానికి అర్హత ఉంది. అదేవిధంగా విశ్వవిద్యాలయాలలో అనేక సంవత్సరాలపాటు పరిశోధనలు చేసినవారు పట్టా పొందితే డాక్టరేట్ వస్తుంది. పలు రంగాలలో జీవితాంతం కృషిచేసిన వారి ప్రతిభను మెచ్చి యూజీసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు గౌరవడాక్టరేట్ ఇస్తాయి. ఈ రకమైన మూడు డాక్టరేట్లు పొందడమంటే ఆషామాషీ కాదు.అకుంఠిత దీక్షతో ఏళ్ళతరబడి కష్టపడి పనిచేస్తేనే అవి లభ్యమౌతాయి. అలా డాక్టరేట్లు పొందిన వారికి సమాజంలో ఎంతో గౌరవమర్యాదలు కూడా లభిస్తాయి. ఇటువంటి గౌరవమర్యాదలను అడ్డదారిలో పొందాలని కొందరు ప్రాకులాడుతున్నారు. కేవలం కీర్తికాంక్షతో తపించే ఇటువంటి వారి వద్ద డబ్బులు తీసుకుని కొన్ని సంస్థల వారు నకిలీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేస్తున్నారు. కీర్తి కండూతి కలవారు ఇటువంటి నకిలీ డాక్టరేట్లు కొనుక్కుని తమ పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకుని ఈ సమాజాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు పోజులు కొడుతుంటారు. ఇటువంటి వారి బలహీనతలను తెలుసుకున్న సంస్థలు మాకు ఐఎస్ఓ గుర్తింపు ఉంది. మా సంస్థ డాక్టరేట్లు ఇవ్వడానికి నిజమైన అర్హతకలిగిందని నమ్మబలికి నకిలీ డాక్టరేట్లను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. దీనివల్ల విశ్వవిద్యాలయల్లో కష్టపడి చదివి నిజమైన డాక్టరేట్లు సాధించిన పరిశోధకులు, వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్లు, యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుండి ప్రతిభతో గౌరవ డాక్టరేట్లు పొందిన వారి ఆత్మగౌరవం దెబ్బతింటుంది. అటువంటి ప్రతిభగలవారి గౌరవం కాపాడాలంటే నకిలీ డాక్టరేట్లను అరికట్టవలసిన అవసరం ఉంది. ఇటువంటి సంస్థలు రూ.20 వేల నుండి రూ.50 వేల వరకు ఒక్కొక్కరి నుండి వసూలు చేసి పేరొందిన



గొప్పకళాక్షేత్రంలో వైభవంగా నకిలీ డాక్టరేట్ల ప్రదాన సభను నిర్వహిస్తున్నారు. తమాషా విషయమేమిటంటే ఇటువంటి దోపిడీ సంస్థలు అతిథులుగా పిలవగానే పద్మశ్రీ పురస్కార గ్రహీతలు మొదలుకుని, కేంద్రసాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీతలు, కళారత్న అవార్డు గ్రహీతులు, ప్రముఖులుగా ప్రశంసలందుకుంటున్నవారు సైతం ఎగబడి అతిథులుగా వెళుతున్నారు. అటువంటి వారంతా పురస్కార ప్రదాతలుగా ఉండటం వల్ల ఆ పురస్కారం చాలాగొప్పదనే భావన చూసే వారికి ఇంతమంది ప్రముఖుల చేతులమీదుగా ఈ నకిలీ గౌరవ డాక్టరేట్ అందుకున్న కలుగుతుంది. ఇదోరకమైన మాయ. వారు తమ పట్టణాలకు వెళ్ళి గౌరవ డాక్టరేట్ పొందినట్టు పత్రికలకు ప్రకటనలు ఇచ్చి తాము ప్రతిభావంతులమని సమాజానికి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఫోటోలలో ప్రముఖులు ఉండటంతో ఇది చాలా గౌరవప్రదమైన డాక్టరేట్ అని భ్రమపడి విలేకర్లు విపరీతంగా కవరేజ్ ఇస్తున్నారు. ఆ డాక్టరేట్ నకిలీది అని తెలిసేలోపు అందుకున్న వారు ప్రతిభావంతులుగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు.ఇటువంటి నకిలీ డాక్టరేట్ల ప్రదాన కార్యక్రమానికి ప్రముఖులు వెళ్ళడం మానుకుంటేనే వీటిని అరికట్టడానికి అస్కారం ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. మంచి, చెడు విజ్ఞత తెలిసిన విద్యాధికులు కూడా అనాలోచితంగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని నకిలీ డాక్టరేట్లకు ఎక్కడలేని గుర్తింపును ఇస్తున్నారు. కాబట్టి ఇటువంటి సంస్థలు ప్రముఖులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించినప్పుడు 'ఇవి నకిలీ డాక్టరేట్లు, వీటిని ప్రదానం చేయడం తప్పు' అని నిర్వాహులను మందలించవలసిన బాధ్యత వారిపై ఉంది. ముఖ్య అతిథులుగా వెళ్ళి పేపర్లో ఫోటోలు వేయించుకుందామని భావిస్తే తమ ప్రతిష్ఠ కూడా దిగజారిపోతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మాకు ఐఎస్ఓ గుర్తింపు ఉంది కాబట్టి మా సంస్థ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయడానికి అర్హత పొందిందని కొన్ని సంస్థలవారు బుకాయిస్తున్నారు. ఈ నేపథ్యలో ఐఎస్ఓ అంటే ఏమిటో తెలుసుకుందాం.

### ఐఎస్ఓ అంటే ఏమిటి?

ఐఎస్ఓ అంటే (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్) ఈసంస్థ స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఉన్న ఒక అంతర్జాతీయ ప్రమాణ సంస్థ. ఇది ఉత్పత్తులు, సేవలు, నాణ్యత నిర్వహణ వ్యవస్థలు ఇత్యాది వాటికి ప్రమాణాలు ఇవ్వడం మాత్రమే చేస్తుంది. ఐఎస్ఓ9001 క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్, ఐఎస్ఓ 14001 ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్. ఇలాంటి వాటి ద్వారా ఒక సంస్థ పని నాణ్యత, విధాన పద్ధతులు సరైనవా అనిమాత్రమే నిర్ధారిస్తారు.అంతే కానీ ఐఎస్ఓ ఎప్పుడూ విద్యా అర్హతలు ఇవ్వదు. డాక్టరేట్లు ఇవ్వవడానికి అనుమతి అంతకన్నా ఇవ్వదు. ఐఎస్ఓ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ అది విద్యా గుర్తింపు కాదు. నిజమైన డాక్టరేట్లను యూజీసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్‌యూనివర్సిటీలు, విదేశీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలుమాత్రమే చట్టబద్ధమైన డాక్టరేట్లు ఇవ్వగలవు. కులం బలంగా పని చేస్తున్న ఈ రోజుల్లో మతపరమైన డాక్టరేట్లు ఇచ్చేవారు ఒక అడుగు ముందుకు వేసి పద్యకవులు, వచన కవులకు కూడా డాక్టరేట్లు ఇవ్వడం ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలలోని పలురంగాలలో ప్రతిభావంతులకుడాక్ట రేట్లు ఇస్తున్నామని కొన్ని విదేశాలకు చెందిన విశ్వవిద్యాల యాలు సైతం హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతా లలో ఒకరోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆసక్తి ఉన్న వంద మందిని సేకరించి ఒక్కొక్కరి నుండి రూ.50 వేలువసూలు చేసి అట్టహాసంగా కార్యక్రమాన్ని జరిపిగౌరవ డాక్టరేట్లు ఇస్తున్నారు. ఈ విధంగా వారు ఒక్కరోజు నిర్వహించిన కార్యక్రమానికిగాను రూ. 50లక్షలు సంపాదించుకుంటున్నారు.ఆ విశ్వవిద్యాలయానికి గుర్తింపు ఉందో?లేదో ఎవరు చూడరు. రూ.50 వేలు చెల్లించి గౌరవ డాక్టరేట్ తెచ్చేసి సమాజంలో రాత్రికిరాత్రి పేరుప్రఖ్యాతులు సంపాదించుకోవాలనే తపన తప్ప వీరివల్ల సమాజానికి ఎటువంటి ఉపయోగం లేదని గ్రహించలేకపోతున్నారు. ఇలా నకిలీ డాక్టరేట్లు ఇచ్చే సంస్థలు తెలుగు రాష్ట్రాలలో చాలా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో రూ. 150 ఇస్తే చాలు ఆన్లైన్లో డాక్టరేట్ ఇస్తున్నట్టు ధ్రువపత్రాలను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. అలా ధ్రువపత్రాలను పొందినవారు వాటిని సామాజిక మాధ్యమాలలో పెట్టుకుని తెలుగు సాహిత్యాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రముఖులు ఇటువంటి నకిలీ సంస్థలు ఇచ్చే డాక్టరేట్లు, పురస్కార సభలకు వెళ్ళి వారి స్థాయిని. తగ్గించుకోవద్దని రచయితలు సూచిస్తున్నారు. డాక్టరేట్లు, పురస్కారం ఇచ్చేవాడి అర్హత ఏమిటి అని ఎవరు ప్రశ్నించడం లేదు. ఇటువంటి నకిలీ సంస్థలపై ప్రభుత్వ దృష్టిపెట్టి తీవ్రస్థాయి చర్యలు చేపట్టి, వారి ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేసి ప్రతిభావంతుల ఆత్మగౌరమాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ఆపలేమా?

కామిడి సతీష్ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలు శృతిమించి పోతున్నాయి.గతంలో పలువురు పేదమహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రోఫైనాన్స్‌లు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారిపాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్స్‌లను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజుకున్న మైక్రో ఫైనాన్స్‌లు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీవారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్స్‌ల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాలలో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థికక్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ప్రారంభంలోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణ వాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు,రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్స్‌లు విజృంభిస్తున్నాయి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రోరుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్స్‌ల ఏజెంట్లు



పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిలు తిరుగుతున్నారు. 10మందితో సంఘాలు ఏర్పాటు చేయించి రుణ మంజూరు తంతును పూర్తిచేసి వారంవారం రుణ వాయిదాలను వసూలు చేస్తున్నారు. మొదటి విడతగా ఒక్కో సభ్యురాలికి రూ. 30వేల మైక్రోరుణం మంజూరు చేస్తూ క్రమేపీ రుణ పరపతిని పెంచుతున్నారు. అంతేకాక ఆస్తులపై మార్టిగేజీ లోన్‌లు కూడా ఇస్తున్నారు. దీంతో పలువురు మహిళలు సంఘాలుగా ఏర్పడిన స్తోమతకు మించి మైక్రోరుణాలను స్వీకరిస్తూ చెల్లించలేక చతకిలపడుతున్నారు.రుణవాయిదా చెల్లించే రోజున ఇంటికి తాళం పెట్టి వెళ్తున్న సందర్భాలు, ఫోన్‌లో అందుబాటులో ఉండని పరిస్థితులు పెరుగుతున్నాయి.దీంతో సంఘం మిగతా సభ్యులు, మైక్రో ఫైనాన్స్ ప్రతినిధులు సభ్యురాళ్ల ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గతంలో రుణగ్రహితలు అయిన సభ్యురాళ్లు మరణిస్తే రుణ చెల్లింపు జరిపే వరకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉండేవి. నేడు కూడా అలాంటి దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదాలున్నాయని పలువురు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లా డివిజన్,మండలకేంద్రాల్లో వేలాది మైక్రో ఫైనాన్స్‌లు వున్నాయని చెన్నయి రాష్ట్రం నుండే కార్య కలాపాలు నిర్వహిస్తూ ఉన్నాయి.రూ.30 వేల నుంచి రూ.2లక్షల వరకు ఇస్తున్న రుణాలను 48 వారాల్లో సమ వాయిదాలతో చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క వాయిదా చెల్లింపులో ఆలస్యం జరిగినా భారీ జరిమానాతో వసూళ్ల చేస్తున్నారు.సకాలంలో వాయిదాలు చెల్లించని రుణగ్రహితల పరువును బజారులో నిలదీస్తున్నారు. ఈ క్రమంలో మైక్రో ఫైనాన్స్‌లను నిషేధించాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.లేనిపక్షంలో పలు పేదకుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. అవగాహన రాహిత్యం, ఆర్థిక అవసరాల కోసం అధికవడ్డీతో రుణాలుతీసుకుంటున్న పలువురు మహిళలు వాయిదాలు చెల్లించలేక మొహం చాటేస్తున్న పరిస్థితి ఉంది.స్తోమతకు మించి రుణాలు మంజూరు జరుగుతుండడంతో తిరిగి చెల్లించలేక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం స్పందించకుంటే త్వరలోనే గత దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదం ఉంది. ●

# రెవెన్యూ వ్యవస్థలో పర్యవేక్షణ అవసరం

తరిగోపుల నారాయణస్వామి

ప్రస్తుత కాలంలో మన సమాజంలో ఎదురవుతున్న సమస్యలలో ఒకటి రెవెన్యూ వ్యవస్థలో నెలకొన్న అవ్యవస్థలు. సాధారణ ప్రజలు తమ హక్కుల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిస్సహాయ స్థితిలో పడుతున్నారు. ప్రభుత్వం పౌరుల సేవ కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాలు కొంతమంది బలవంతుల ఆధీనంలోకి వెళ్లినట్లు అనిపిస్తోంది. సత్యం చెప్పాలంటే, ప్రజలకు సహాయం చేయాల్సిన కొందరు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. గ్రామాల్లో భూములపై హక్కుల నిర్ధారణ, వారసత్వ హక్కులు, సర్వే వివరాలు వంటి ప్రాథమిక సేవలు సకాలంలో అందుబాటులో ఉండాలి. కానీ వాస్తవంలో ఇది చాలా అరుదుగా జరుగుతోంది. ప్రజలు దరఖాస్తులు వేసినా నెలల తరబడి సమాధానాలు రాకపోవడం సాధారణ విషయంగా మారింది. కొన్నిసార్లు ఫైళ్లను కావాలనే ఆపివేయడం కూడా జరుగుతోందన్న అనుమానం ప్రజల్లో ఉంది. గ్రామస్థాయిలో భూసమస్యలు చిన్న చిన్న అపార్థాల వల్ల పెద్ద సమస్యలుగా మారిపోతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ వ్యవస్థలోని సిబ్బంది తగిన సమయానికి చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. దాంతో సమస్యలు పెరిగి కోర్టుల దాకా వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. సాధారణ ప్రజలకు ఇది చాలా భారంగా మారుతోంది.రీ సర్వే పనులు చేపట్టినప్పటి నుండి చాలా చోట్ల భూముల సరిహద్దులు తప్పుగా నమోదు చేయబడటం, పాత రికార్డులతో కొత్త వివరాలు సరిపోలకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజలు తమ పూర్వీకుల నుండి వస్తున్న భూములకు కూడా హక్కులు నిర్ధారించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. భూములపై హక్కుల నిర్ధారణలో కొంత మంది బలవంతులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. నిజమైన హక్కుదారుల కంటే బలమైన సంబంధాలు కలిగిన వారు తమ ఆధీనంలో పత్రాలు మలుచుకుని, అసలు హక్కుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ పరిస్థితి గ్రామీణ ప్రజల్లో న్యాయం మీద నమ్మకాన్ని తగ్గిస్తోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా పలు అవ్యవస్థలు చోటు చేసుకుంటున్నాయి. ఒక భూమి పై రెండు మూడు రకాల పత్రాలు



తయారు అవుతున్న సంఘటనలు తరచూ వినిపిస్తున్నాయి. ఇది ప్రజల్లో భయాన్ని కలిగిస్తోంది. భూమి కొనుగోలు చేసిన తర్వాత కూడా తామే నిజమైన యజమానులమా కాదా అన్న అనుమానం వారికి మిగిలిపోతోంది. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం ఒక పెద్ద సమస్యగా ఉంది. ఒక సాధారణ సర్టిఫికెట్ పొందడానికి కూడా వారాల తరబడి తిరగాల్సిన పరిస్థితి. ఆన్లైన్ వ్యవస్థలు వచ్చినప్పటికీ వాటి ద్వారా పూర్తి పరిష్కారం లభించడం లేదు.సాంకేతిక లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల సిబ్బంది తీరుతో ప్రజలు భయపడి సరైన సమాచారం అడగకుండానే వెళ్లిపోతున్నారు. ప్రజాసేవకులు కావాల్సిన వారు బలవంతుల పక్షాన నిలబడి ప్రజలను వెనక్కి తగ్గేలా చేస్తున్నారనే భావన పెరుగుతోంది. సమస్యలు పెరగడానికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపం. ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల క్రింద స్థాయిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం కూడా ప్రజలలో నిరాశను పెంచుతోంది. ఈ పరిస్థితుల్లో సాధారణ ప్రజలు న్యాయం కోసం మధ్యవర్తులు, రాజకీయ నాయకులు లేదా న్యాయవాదుల సహాయం తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సమయ పరంగా, ఆర్థికపరంగా భారంగా మారుతోంది. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు తిరిగి నమ్మకం కలిగించాలంటే కఠినమైన చర్యలు అవసరం. ఫైళ్ల ఆలస్యం, తప్పు రికార్డులు, బలవంతుల ఆధిపత్యం, సిబ్బంది నిర్లక్ష్యం వంటి అంశాలను సీరియస్‌గా పరిగణించి తక్షణ పరిష్కారం చేయాలి. ప్రజలు హక్కుల కోసం అధికారులను వేడుకోవాల్సిన పరిస్థితి కాకుండా, వారు స్వయంగా సేవలు అందేలా వ్యవస్థ మారాలి. పారదర్శకత, బాధ్యత, సమయపాలన వంటి విలువలను రెవెన్యూ వ్యవస్థలో అమలు చేయాలి. ప్రజల భూముల సమస్యలు పరిష్కారమైతే సమాజంలో శాంతి, న్యాయం నెలకొంటుంది. ఈ సమస్యలను వాయిదా వేస్తే సామాజిక అసమానతలు పెరుగుతాయి. అందుకే రెవెన్యూ వ్యవస్థలో తక్షణ సంస్కరణలు అవసరం.రెవెన్యూ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. లేకపోతే బలవంతులు మాత్రమే లాభపడే పరిస్థితి కొనసాగుతుంది. అందుకే ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యలను ప్రతి పౌరుడు సీరియస్‌గా పరిగణించి, సమాజంలో న్యాయం నిలబెట్టే ప్రయత్నం చేయాలి. వ్యవస్థలో మార్పులు రావాలంటే ప్రజల అవగాహన కూడా అంతే ముఖ్యం. ●

# 71 మందితో బీహార్ బిజెపి తొలి జాబితా

## కేంద్ర మాజీ మంత్రి, ఇద్దరు డి.సిఎంలకు చోటు, స్పీకర్ నందకిశోర్ యాదవ్‌కు దక్కని కమలం టిక్కెట్

**పాట్నా, అక్టోబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి 71 మంది పేర్లతో తొలి జాబితా విడుదల చేసింది. ఇందులో 9 మంది మహిళలకు కమలం పార్టీ టికెట్లు ఇచ్చింది. ఈ జాబితాలో మాజీ కేంద్ర మంత్రి రాంక్రిపాల్







యాదవ్, ఇద్దరు డిప్యూటీ సిఎంలు పేర్లుండగా, స్పీకర్ నందకిశోర్ యాదవ్‌కు చోటు దక్కలేదు. డిప్యూటీ సిఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాల తారాపూర్, లఖిసరాయ్‌ల నుంచి పోటీ చేస్తుండగా, మాజీ కేంద్ర మంత్రి రాంక్రిపాల్ యాదవ్ దానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇక అసెంబ్లీ స్పీకర్ నందకిశోర్ యాదవ్ 2010 నుంచి పాట్నా సాహిబ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఈసారి ఆ స్థానం నుంచి రత్నేష్ కుశ్వాహాను బిజెపి బరిలోకి దించింది. సీనియర్ బిజెపి నేత, మాజీ మంత్రి తార్‌కిశోర్ ప్రసాద్ (కటిహార్), ఆరోగ్య మంత్రి మంగల్ పాండే (సివాన్), మరో మంత్రి నితిన్ నబిన్ (బంకిపూర్)లకు తొలి జాబితాలోనే టికెట్లు దక్కించుకున్నారు. కామన్‌వెల్త్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ శ్రేయాసి సింగ్ మరోమారు జముయి నియోజకవర్గంలో తన భవితవ్యం తేల్చుకోనున్నారు. 243 బీహార్ అసెంబ్లీలో ఎన్డిఎ కూటమి తరఫున బిజెపి 101, జెడియు 101, ఎల్‌జెపి(ఆర్‌వి) 29, ఆర్ఎల్ఎం 6, హెచ్ఎఎం 6 సీట్లలో పోటీ చేస్తున్నాయి. ఈ మేరకు కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరిన విషయం తెలిసిందే.

### ప్రశాంత్ కిశోర్ 65 మందితో రెండో జాబితా

ప్రశాంత్ కిశోర్ తన జన్ సురాజ్ పార్టీ తరఫున 65 మంది అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను విడుదల చేశారు. ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తామని చెబుతూ వస్తున్న ప్రశాంత్ కిశోర్ ఆమేరకు కుల, మత, వర్గ సమీకరణాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అత్యంత వెనుకబడిన తరగతులకు చెందిన 14 మందికి పీకే అవకాశం కల్పించారు. అలాగే మైనారిటీలకు 14 సీట్లు కేటాయించారు. మరో 10 మంది ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులను జన్ సూరజ్ పార్టీ తరఫున పోటీ చేయిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు 116 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ప్రశాంత్ కిశోర్, ఏ స్థానం నుంచి పోటీ చేస్తున్నది ఇంకా వెల్లడించలేదు. అసలు పోటీ చేస్తాడా లేదా అన్నదానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. 1989 భాగల్పూర్ అల్లర్ల బాధితుల తరఫున ఉచితంగా వాదించిన లాయర్ అభయ్ కాంత్ ఝా, సివాన్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ షానవాజ్ ఆలం బధారియా నుంచి పోటీ చేయనున్నారు. రిటైర్డ్ పోలీస్ అధికారి నస్రుల్లా ఖాన్ నోఖా (రోహ్తస్) నుంచి, ప్రొఫెసర్ శశికాంత్ ప్రసాద్ పుల్వారీ నుంచి బరిలోకి దిగుతున్నారు. మొదటి జాబితా(51)లోని అభ్యర్థులలో 49 మంది తొలిసారి పోటీ చేస్తున్న వారే. మలి జాబితాలోనూ వైద్యులు, న్యాయవాదులు, సివిల్ సర్వీసెస్ మాజీ అధికారులున్నారు.

### తండ్రి టికెట్టిచ్చాడు.. కొడుకు వెనక్కి తీసుకున్నాడు

బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మహాకూటమిలో కీలక భాగస్వామి ఆర్‌జెడిలో తండ్రి, కొడుకుల మధ్య టికెట్ల పంచాయతీ రచ్చకెక్కింది. సోమవారం మధ్యాహ్నం అధినేత లాలూప్రసాద్ యాదవ్ తమ పార్టీ విధేయులు కొందరికి ఫోన్ చేసి, ఇంటికి ఆహ్వానించారు. వారికి స్వయంగా బి.ఫారాలు అందజేశారు. కార్యకర్తలు, అనుచరులతో సంబరాలు చేసుకుంటూ స్వస్థలాలకు వెళ్లిపోయారు. టికెట్ల విషయం తెలిసిన లాలూ తనయుడు తేజస్వి యాదవ్ తండ్రి లాలూపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎవరెవరికి టికెట్లు తీసుకున్నారో వారందరికీ రాత్రి ఫోన్ చేసి, ఆయా బి.ఫారాలు వెనక్కి తీసుకున్నాడు. మహాఘట్ బంధన్‌కు సంబంధించి సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాలేదు. అప్పుడే టికెట్ల కేటాయింపు మంచిది కాదని, అందుకే తేజస్వి యాదవ్ ఆ నిర్ణయం తీసుకున్నారని ఆర్‌జెడి పార్టీ వర్గాలు తెలిపాయి. తండ్రి టికెట్లు ఇస్తే, కొడుకు వెనక్కి తీసేసుకున్నాడంటూ బీహార్ రాజకీయ వర్గాలలో చర్చనీయాంశమైంది.

**మహాకూటమికి కుదిరిన సీట్ల సర్దుబాటు?**

ఆర్‌జెడి- కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఆర్‌జెడి 135, కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. మిగిలిన సీట్లలో కూటమిలోని పార్టీలకు కేటాయించాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు ఆర్‌జెడి పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు సిపిఐ(ఎంఎల్) 18 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది.

# పాక్ పిఎం ప్రశంసలతో ట్రంప్ ఉక్కిరిబిక్కిరి



**ఇస్లామాబాద్, అక్టోబరు 14:** ఇజ్రాయెల్-హామాస్‌ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులోని షర్మ్-షేక్‌లో శాంతి ఒప్పందంపై దేశాధినేతలు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఆయనంత గొప్ప అధ్యక్షుడు లేడన్నట్లు వ్యాఖ్యలు చేశారు. షరీఫ్ మాటలకు ట్రంప్ ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. చివరకు తాను మాట్లాడాల్సింది ఏమి లేదంటూ చేతులెత్తేసి ఇంటికి వెళ్లిపోదామంటూ షరీఫ్‌తో చమత్కరించారు. షెహబాజ్ మాట్లాడుతూ 'ఈ రోజు చరిత్రలో గొప్ప రోజులలో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యింది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు' అని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్-పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. 'భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంతోపాటు కాల్పుల విరమణ సాధించడానికి ట్రంప్ అసాధారణ ప్రయత్నాలు చేశారు. భారత్-పాక్ రెండూ అణ్వస్త్ర శక్తులు. ఆ నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలేవారు కాదు. ఇందుకుగాను నోబెల్ శాంతి బహుమతికి పాక్ ఆయన్ను నామినేట్ చేసింది. ఇది అందుకునేందుకు ఆయన అర్హుడు. ఇప్పటివరకు ఏడు యుద్ధాలు ఆపారు. ఇది ఎనిమిదవది' అంటూ షరీఫ్ తన ప్రసంగాన్ని ముగించారు. షరీఫ్ ప్రసంగం నేపథ్యంలో అక్కడే ఉన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోని నోటిమీద చేయి వేసుకొని చూస్తూ ఉండిపోయారు. షరీఫ్ ప్రసంగం తర్వాత ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. షరీఫ్ ప్రసంశలతో ఉబ్బితబ్బిబ్బయిన ట్రంప్ ఇది తాను ఊహించలేదన్నారు. ఇంకా తాను మాట్లాడేందుకు ఏమీ లేదంటూ ఇంటికి వెళ్దాం అంటూ చమత్కరించారు. దీంతో ఆ ప్రాంగణం మొత్తం నవ్వులు విరిశాయి.

### షరీఫ్ సమక్షంలోనే ట్రంప్ భారత్‌పై పొగడ్తలు

#### ఆ దేశంతో గొడవ పడకండి అంటూ పాక్ ప్రధానికి హితవు

**కైరో, అక్టోబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై పొగడ్తలు కురిపించారు. ఇండియా చాలా గొప్ప దేశమని, తన స్నేహితుడు అక్కడ ఉన్నత పదవిలో ఉన్నాడని వ్యాఖ్యానించారు. ఈజిప్ట్‌లో జరిగిన పీస్‌సమ్మిట్‌లో ట్రంప్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సమిట్‌కు ప్రపంచ దేశాల అధ్యక్షులు, ప్రధానులు, ప్రతినిధులు హాజరయ్యారు. ట్రంప్ వెనకే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ఉన్నారు. ట్రంప్ తన ప్రసంగంలో భాగంగా భారత్‌ను పొగడడంతో పాటు ఇండియా, పాక్ సామరస్యంగా కలిసి ఉంటాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా తన వెనకే ఉన్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఇదే విషయమై అక్కడికక్కడే ప్రశ్నించారు. భారత్‌తో గొడవ పడకుండా కలిసి ఉంటారు కదా?అని అడగగా షెహబాజ్ షరీఫ్‌కు ఏం చెప్పాలో అర్థంకాక అలాగే అన్నట్లు నవ్వుతూ తలూపడం కనిపించింది.




### మీరు చాలా అందంగా ఉన్నారు..

#### ఇటలీ ప్రధానిపై అమెరికా అధ్యక్షుడు ప్రశంసలు

**కైరో, అక్టోబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో మరో సారి వార్తల్లో నిలిచారు. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని సరదా వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఓ అంతర్జాతీయ కార్యక్రమంలో ఇతర దేశాధినేతల సమక్షంలో మెలోనీ అందాన్ని ఆయన బహిరంగంగా ప్రశంసించారు. ఈజిప్టులో జరిగిన ఓ శాంతి ఒప్పందంపై సంతకాల కార్యక్రమానికి ట్రంప్, మెలోనీ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, నిజానికి ఇలాంటి మాటలు చెప్పడానికి నాకు అనుమతి లేదు. బహుశా ఇలామాట్లాడితే నారాజకీయ జీవితం కూడా ముగిసిపోవచ్చు. అయినా సరే నేను ఆ అవకాశాన్ని తీసుకుంటున్నానని అన్నారు. అనంతరం మెలోనీ వైపు చూస్తూ, మిమ్మల్ని అందంగా ఉన్నారని పిలవడంలో మీకు ఎలాంటిఅభ్యంతరంలేదు కదా? ఎందుకంటే మీరునిజంగానే అలా ఉన్నారని పేర్కొన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఆహ్లాదకరంగా మారింది. ప్రధాని మెలోనీతో పాటు అక్కడ ఉన్న ఇతర నేతలందరూ నవ్వులు చిందించారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ జార్జియా మెలోనీ ఒక అద్భుతమైన నాయకురాలని కొనియాడారు. శాంతి ఒప్పందం కోసం ఆమె ఇక్కడికి వచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించినవీడియోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

# అమెరికా అధ్యక్షుడికి మాజీల ప్రశంసలు

## గాజా శాంతి ఒప్పందంపై ప్రపంచనేతల హర్షం



**కైరో, అక్టోబరు 14:** అమెరికా రాజకీయాల్లో అరుదుగా కనిపించే దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆయన రాజకీయ ప్రత్యర్థులు, మాజీ అధ్యక్షులు జో బైడెన్, బిల్ క్లింటన్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇజ్రాయెల్‌హమాస్ మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ, ట్రంప్ చొరవతో కుదిరిన శాంతి ఒప్పందమే ఈ అనూహ్య పరిణామానికి కారణమైంది. ఈ ఒప్పందంలో భాగంగా, రెండేళ్లుగా హమాస్ చెరలో ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలు సురక్షితంగా తమ స్వదేశానికి చేరుకున్నారు. ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా ఈ కీలక ముందడుగు పడింది. ఈ ఒప్పందంపై మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. గాజా ఒప్పందాన్ని ఆయన స్వాగతించారు. ఇలాంటి ఒప్పందం కుదిరేలా చూడటం సులభమైన విషయం కాదు. బందీల విడుదల చాలా సంతోషాన్నిచ్చిందని ఆయన అన్నారు. అమెరికా, ప్రపంచ దేశాల మద్దతుతో మధ్యప్రాచ్యం శాంతి బాట పడుతోందని బైడెన్ వ్యాఖ్యానించారు. మరో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కూడా ట్రంప్ దౌత్యాన్ని కొనియాడారు. హమాస్ దాడితో మొదలైన ఘర్షణలో జరిగిన మానవ నష్టం తీవ్రంగా బాధించింది. ఇప్పుడు కాల్పుల విరమణ జరగడం, 20 మంది బందీలు విడుదల కావడం, గాజాకు మానవతా సాయం అందడం గొప్ప విషయం. ఈ ఘనత అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం, ఖతార్ వంటి దేశాలకు దక్కుతుందని క్లింటన్ ప్రశంసించారు. రాజకీయ ప్రత్యర్థుల నుంచి వస్తున్న ఈ పొగడ్తలపై అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ, ఇదంతా చాలా బాగుంది. వారు వాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. కాగా, ఈజిప్టులోని షర్మ్ ఎల్‌షేక్‌లో ఈ చారిత్రక శాంతి ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరిగాయి. పలు దేశాల అగ్రనేతల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలి సంతకం చేయగా, ఆ తర్వాత ఈజిప్టు, ఖతార్, తుర్కియే అధినేతలు సంతకాలు చేశారు.

# పింఛన్ విత్‌డ్రాలలో భారీ మార్పులకు ఇపిఎఫ్ఒ నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఏడుకోట్లకు పైగా పీఎఫ్ చందాదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పాక్షిక విత్‌డ్రాలకు సంబంధించిన నిబంధనలు సరళీకరిస్తూ ఈపీఎఫ్‌వో బోర్డు నిర్ణయం తీసుకుంది. చందాదారులు తమ ఈపీఎఫ్ ఖాతా నిల్వలో వంద శాతం వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాండవీయ నేతృత్వంలో జరిగిన ఈపీఎఫ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సమావేశంలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్టు కార్మిక మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. ఈపీఎఫ్ సభ్యుల సౌకర్యార్థం ఈపీఎఫ్ స్కీమ్‌లోని పాక్షిక విత్‌డ్రా నిబంధనలను సులభతరం చేయాలని సీబీటీ నిర్ణయించింది. తాజా నిర్ణయంమేరకు చందాదారులు ఉద్యోగి, యజమాని వాటాతో సహా ప్రావిడెంట్ ఫండ్‌లోని అర్హమైన బ్యాలెన్స్‌లో వంద శాతం వరకు విత్‌డ్రాచేసుకునే అవకాశం ఉంటుంది. ఈమేరకు 13 క్లిష్టమైన నిబంధనలను ఒక నిబంధనగా క్రమబద్ధీకరించింది. దీనిని మూడు రకాలుగా వర్గీకరించింది. అవి ముఖ్యమైన అవసరాలు (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులు. మరోవైపు ఉపసంహారణ పరిమితులను కూడా సరళీకరించారు. విద్య కోసం విత్‌డ్రాలు పదిసార్ల వరకు, వివాహం కోసం ఐదుసార్ల వరకు



అనుమతించారు. ఇక అన్ని పాక్షిక విత్‌డ్రాలకు సంబంధించిన కనీస సర్వీసును 12 నెలలకు తగ్గించారు. ఇంతకు ముందు ప్రత్యేక పరిస్థితుల కింద చందాదారు పాక్షిక ఉపసంహారణకు సంబంధించి ప్రకృతి విపత్తు, సంస్థల లాకౌట్లు/మూసివేతలు, నిరుద్యోగం, మహమ్మారుల విజృంభణ వంటి కారణాలను స్పష్టం చేయాల్సిన అవసరం ఉండేది. ఇప్పుడు చందాదారు ఏ కారణాన్ని పేర్కొనకుండానే దరఖాస్తు చేసుకో వచ్చు. పీఎఫ్ ఖాతాలో జమ చేసే మొత్తంలో 25 శాతాన్ని కనీస నిల్వగా ఉంచాలన్న నిబంధన తీసుకువచ్చారు. దీంతో ఈపీఎఫ్‌వో అందించే అధిక వడ్డీ రేటు (ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ) ప్రయోజనాన్ని సభ్యులు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇది పదవీ విరమణ సమయానికి నిధిని కూడబెట్టుకోవడానికి దోహదపడనుంది. ఈపీఎఫ్ ముందస్తు ఫైనల్ సెటిల్‌మెంట్‌ను పొందే వ్యవధిని ప్రస్తుత 2 నెలల నుంచి 12 నెలలకు మార్చారు. అలాగే తుది పెన్షన్ ఉపసంహారణ వ్యవధిని 2 నెలల నుంచి 36 నెలలకు మార్చారు. కాగా ఈపీఎఫ్ 95 పెన్షనర్ల ఇంటి వద్దనే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్‌సీ) సర్వీసులు అందించడానికి గాను ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు (ఐపీపీబీ)తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకోవడానికి బోర్డు ఆమోదం తెలిపింది. కాగా. వచ్చే నెల 1నుంచి పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు (డీఎల్‌సీ) ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈ కార్యక్రమం 30 వరకు అమలు కానుంది.



# సముద్రంలోనూ యుఎస్-చైనా ట్రేడ్ వార్

## నౌకలపై సైతం ప్రత్యేక ఫీజులు

**బీజింగ్, అక్టోబరు 14:** అమెరికా-చైనా మధ్య ఇటీవల వాణిజ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గు మన్న సంగతి తెలిసిందే. బీజింగ్‌పై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో ఇరు దేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం రాజుకుంది. తాజాగా ఇరు దేశాలు నౌకలపై పరస్పర ప్రత్యేక ఫీజులు ప్రకటించాయి. అమెరికా యాజమాన్యం నిర్వహణలో ఉన్న నౌకలు, యుఎస్ నిర్వహించే లేదా ఆ దేశ జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు చైనా మంగళవారం ప్రకటించింది. అయితే, చైనా నిర్మించిన నౌకలకు ఈ ఫీజుల నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. అటు అమెరికా కూడా మంగళవారం నుంచి ఈ ఫీజులు వసూలు ప్రారంభించింది.

**చివరి వరకూ పోరాడతాం: చైనా:** మరోవైపు, అమెరికా అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. 'వాణిజ్య యుద్ధం, టారిఫ్‌ల అంశంపై మా వైఖరి స్థిరంగా ఉంది. మీరు (అమెరికాను ఉద్దేశిస్తూ) యుద్ధం కోరుకుంటే మే చివరి వరకూ పోరాడతాం. అదే చర్చలు కావాలనుకుంటే మా తలుపులు తెరిచే ఉన్నాయి' అని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు.

ప్రపంచంలో ఎక్కడా దొరకని అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఇటీవల చైనా నియంత్రణలు విధించింది. ఇకపై విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇది ట్రంప్‌నకు కోపం తెప్పించింది. దీంతో బీజింగ్‌పై 100 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అవి నవంబరు 1వ తేదీ నుంచి గానీ, అంతకు ముందు నుంచి గానీ అమలులోకి వస్తాయని తెలిపారు. దీంతోపాటు చైనాకు అమెరికా సంస్థలు ఎగుమతి చేసే కీలక సాఫ్ట్‌వేర్‌ల పైనా నియంత్రణలు విధిస్తామని వెల్లడించారు.

# అఫ్ఘాన్‌తో సంబంధాలు నిలిపేశాం..

## పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్, అక్టోబరు 14:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. ఈ క్రమంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘాన్‌తో ఉన్న అన్ని సంబంధాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు సంబంధించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ప్రతిష్టంభన నెలకొంది. శత్రుత్వాలు లేవని మీరు చెప్పొచ్చు. కానీ ప్రస్తుత పరిస్థితులు దానికి ప్రతికూలంగా ఉన్నాయి. నేటికి దానితో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధాలు లేవు' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య ఉన్న శత్రుత్వం తిరిగి ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా చర్చలకు అవకాశం ఉంటుందా అనే ప్రశ్నకు.. బెదరింపులతో కూడి చర్చలు సరికావన్నారు. బెదరింపులపై చర్యల తర్వాత చర్చలకు అంగీకరిస్తామన్నారు. ఈ సందర్భంగా పాక్ సైనిక ప్రతిస్పందనకు ఆసిఫ్ మద్దతిచ్చారు. దాడికి ప్రతిదాడి సహజమన్నారు. పౌరులను, వారు ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోలేదన్నారు. కేవలం వారి రహస్య స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. అఫ్ఘాన్ పలు ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు. అక్కడ అంతర్జాతీయ ఉగ్రవాదం ఉందని ప్రపంచానికి తెలుసన్నారు. తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టిటిపి) చీఫ్ నూర్ వలీ మోహస్సూద్ గురించి అడగ్గా తాము లక్ష్యంగా చేసుకున్న వ్యక్తి వారి భూభాగంలోనే ఉన్నారని ఆసిఫ్ బదులిచ్చారు. ఈ సందర్భంగా దౌత్య ప్రయత్నాలలో నిజాయితీ అవసరమన్నారు. పొరుగు దేశాలు మాతో సంతోషంగానే ఉన్నాయి. తాజా ఉద్రిక్తతలపై అఫ్ఘానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ మాట్లాడారు. పాక్ తప్ప, పొరుగు దేశాలన్నీ తమతో సంతోషం గానే ఉన్నాయన్నారు. తమకు ఎవరితోనూ గొడవలు అక్కర్లేదన్నారు. అఫ్ఘాన్‌లో శాంతి ఉందన్నారు.

# సంక్షిప్తంగా..

## మలేసియాలో చిన్నారులను కబళిస్తున్న వింతవైరస్..



**కౌలాలంపూర్, అక్టోబరు 14:** మలేషియాలో వేల మంది చిన్నారులు ఫ్లూ తరహా వ్యాధి బారినపడటం కలకలానికి దారి తీసింది. కొవిడ్ సంక్షోభం తొలి రోజులను గుర్తుకు తెస్తున్న ఈ పరిణామంతో అప్రమత్తమైన ప్రభుత్వం వెంటనే పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అయితే, ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేందుకు తగిన అనుభవం వైద్య సిబ్బందికి ఉందని అక్కడి వైద్య శాఖ డైరెక్టర్ జనరల్ మహమ్మద్ ఆజమ్ అహ్మద్ తెలిపారు. ఇన్‌ఫ్లెక్షన్ల వ్యాప్తి నిరోధానికి సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా ఫాలో కావాలని స్కూల్ యాజమాన్యాలకు సూచించారు. ఎన్ని స్కూళ్లకు సెలవులు ప్రకటించారనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు . దేశ వైద్య శాఖ సమాచారం ప్రకారం, పలు ప్రాంతాల్లో చిన్నారులు ఫ్లూ తరహా ఇన్‌ఫెక్షన్ల బారిన పడ్డారు. 97 ప్రాంతాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉంది. అంతకుముందుకు 14 ప్రాంతాల్లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉండగా కేవలం వారం రోజుల్లో ఇన్‌ఫెక్షన్ క్లస్టర్ల సంఖ్య 97కు చేరుకుంది.


## మిలిటెంట్ల చొరబాట్లను భగ్నంచేసిన ఆర్మీ

**శ్రీనగర్, అక్టోబరు 14:** జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి సోమవారం మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కుప్వారా జిల్లాలోని మచిల్, దుద్నియాల్ సెక్టర్‌లో చొరబాటు యత్నాలను భద్రతా దళాలు భగ్నం చేశాయి. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టాయి .మచ్చిల్ సెక్టర్‌లో నియంత్రణ రేఖకు సమీపంలో సోమవారంరాత్రి భద్రతా దళాలు ఉగ్రవాదుల కదలికల్ని గుర్తించాయి. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరగ్గా భారత సైన్యం జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఇక దుద్నియాల్ సెక్టర్‌లో పేలుళ్లు సంభవించడం ఆందోళనకు దారి తీసింది.దీంతో, భద్రతాదళాలు ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టాయి. సరిహద్దు వెంబడి మళ్లీ చొరబాట్లకు ప్రయ త్నాలు మొదలయ్యాయన్న ఆందోళన వ్యక్తమవు తోంది. ఇప్పటికే భద్రతా దళాలు అనుమా నాస్పద ప్రాంతాల్లో ఉగ్రవాద ఏరివేత చర్యలు ప్రారంభించాయి. ఉగ్రవాదులకు సహకరిస్తున్న హ్యాండర్లు, సానుభూతిపరుల నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసే పనిలో ఉన్నాయి.

## మరోదాడికి సిద్ధం అవుతున్న పాక్: మనోజ్‌కుమార్

**న్యూఢిల్లీ,అక్టోబరు 14:** పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు. పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్‌కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది. ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్‌లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే.

## ఫ్లాట్‌కొనాలని వెళ్లి 31వ అంతస్తు పైనుంచి పడి మృతి



**లక్నో, అక్టోబరు 14:** ఒక వ్యక్తి ఫ్లాట్ కొనుగోలు చేయాలని భావించి స్నేహితుడితో కలిసి అపార్ట్‌మెంట్ బిల్డింగ్ వద్దకు వెళ్లిన ఒక వ్యక్తి లోపల భవనం చూద్దామని 31వ అంతస్తు వరకూ వెళ్లి ఆపైనుంచి పడి చనిపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ప్రాపర్టీ డీలర్‌ను కలిసి మాట్లాడిన వెనువెంటనే ఆ బిల్డింగ్ 31వ అంతస్తు నుంచి కిందపడి అతడు మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. 27 ఏళ్ల సత్యం త్రిపాఠి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఇందిరపురంలో నిర్మించిన సాయా గోల్డ్ అవెన్యూ సొసైటీలోని ఒక ఎత్తైన అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేయాలని అతడు భావించాడు. ఆదివారం రాత్రి 8 గంటలకు సత్యం త్రిపాఠి తన స్నేహితుడు కార్తీక్ సింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారితో కలిసి ఫ్లాట్ చూడటానికి ఆ అపార్ట్‌మెంట్ బిల్డింగ్ వద్దకు వెళ్లాడు. ఆ ముగ్గురు సుమారు 50 నిమిషాలు అక్కడ ఉండి మాట్లాడుకున్నారు. ఇంతలో సత్యం త్రిపాఠి ఉన్నట్టుండి బిల్డింగ్ 31వ అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణతో అన్ని వర్గాలకు సముచిత విద్యావకాశాలు



## విద్యాశాఖ అధికారుల సమావేశంలో వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో విద్యావకాశాల్లో సామాజిక న్యాయం సాధ్యపడిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఇంత కాలం ప్రొఫెషనల్ కోర్సుల్లో నామమాత్రంగా ఉన్న వర్గాలు, రిజర్వేషన్ల వర్గీకరణతో ఈ ఏడాది సముచిత ప్రాధాన్యం లభించిందని స్పష్టం చేశారు. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన పిల్లలకు కూడా ఈ ఏడాది మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సముచిత సంఖ్యలో సీట్లు రావడం సంతోషంగా ఉందని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే ఇది సాధ్యమైందని మంత్రి తెలిపారు. ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల ప్రకారమే ఈ ఏడాది ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల సీట్లను భర్తీ చేశారు. ఈ మేరకు ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల్లో ఆయా వర్గాల విద్యార్థులకు వచ్చిన సీట్లు, ఇతర అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష చేశారు. మంగళవారం ఉదయం సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ, డాక్టర్ యోగితారాణా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్‌రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బావురి, మెహతర్, మాంగ్, బేడ బుడగ జంగం, మన్నె, కొలుపులవాండ్లు తదితర అత్యంత వెనుకబడిన కులాల పిల్లలకు ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీట్లు వచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు. ఎంబీబీఎస్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 41 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 561 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 324 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు. ఇంజనీరింగ్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 378 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 8246 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 5466 సీట్లు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఫార్మసీలో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 60 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 1603 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 898 సీట్లు వచ్చాయని తెలిపారు. గ్రూప్ 2, గ్రూప్ 3 కులాల పిల్లలు తమకు రిజర్వ్ చేసిన సీట్లతో పాటు, ఓపెన్ కేటగిరీలోనూ పెద్ద సంఖ్యలో సీట్లు సాధించారని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని తమ ప్రభుత్వం నమ్ముతోందన్నారు. ఇందుకు అనుగుణంగానే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలంటే.. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లలో సీట్లు పొందిన ఎస్సీ కులాల విద్యార్థులు, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రాప్ అవుట్ అవకుండా చూసుకోవాలని విద్యా శాఖ అధికారులకు మంత్రి దామోదర్ రాజ నర్సింహ సూచించారు. అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులు, ఇంగ్లీష్ భాష రాకపోవడం వంటి సమస్యలతో ఆత్మన్యూనత భావానికి లోనయ్యే ప్రమాదం ఉందని, ఇది డ్రాప్ అవుట్స్‌కు దారి తీస్తుందని మంత్రి హెచ్చరించారు. విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి టీచింగ్ ఫాకల్టీని, సీనియర్ స్టూడెంట్లను మెంటార్లుగా నియమించాలని సూచించారు.



బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ మంగళవారం మాగంటి సునీతా గోపీనాథ్‌కు బి-ఫామ్ అందజేస్తున్న దృశ్యం

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. మాగంటి సునీతకు బిఆర్ఎస్ బి-ఫామ్

## దాంతోపాటు రూ.40 లక్షల చెక్ ఇచ్చిన కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్‌కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు.

ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికిందరాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీ హిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది.

కాగా, మాగంటి సునీత బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల మధ్య నామినేషన్ దాఖలు చేయను న్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ సమయంలో హంగులు లేకుండా, కేవలం నలుగురితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించేం దుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

### కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు ఊపందుకున్నాయి. నియోజకవర్గంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరు తున్నారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అలీ మస్కతి, టీడీపీ సీనియర్ మహిళా నేత షకీలా రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే లక్ష్యంతోనే పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. మస్కతి, షకీలారెడ్డి చేరికతో నియో జకవర్గంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చేరికల సందర్భంగా కేటీఆర్‌తో మాజీ మంత్రులు మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్, పార్టీ నాయకులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, రాజీవ్‌సాగర్, తుంగబాలు తదితరులు ఉన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్‌ను కాల యాపన చేస్తున్న బిజెపి ద్వంద వైఖరి పట్ల బుధవారం బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న జిల్లా, మండల కేంద్రాలలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. అదేవిధంగా బిసి సంఘాల జేఏసీ ఈనెల 18న ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో ద్వంద వైఖరి అవలంబిస్తుందని, ఇప్పటికైనా బిసిల రిజర్వేషన్ కొరకు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అఖిలపక్ష పార్టీలన్నిటిని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. శాసనసభ సాక్షి గా బిజెపి శాసనసభ్యులు సైతం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మద్దతిచ్చి, ఇప్పుడు గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్‌లో పెట్టిచ్చి అడ్డుకుంటు న్నారని విమర్శించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో సిపిఐ పోరాడు తుందని, హైకోర్టు కేసులో ఇన్‌ప్లీడ్ అయ్యిం దని సాంబశివరావు

# హైదరాబాద్ నగరంలో ఇందిరమ్మ ఫ్లాట్లు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఫ్లాట్లు పథకం కింద తెలంగాణ సర్కార్ పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు సిద్ధమైంది. హైదరాబాద్ బస్తీల్లో పాత ఇళ్లను కూల్చేసి, ఆధునిక జీ+3 ఫ్లాట్లు కట్టబోతోంది.

**పాత ఇళ్ల స్థానంలో జి+3 భవనాలు**
**9 వేల కుటుంబాలకు ఫ్లాట్లు కేటాయింపు**

దీంతో వేలాది కుటుంబాలకు ఆశ్రయం దొరకనుంది. గ్రామాల్లోనూ స్థలం లేనివారికి స్థలంతో పాటు ఆర్థిక సాయం అందిస్తూ అందరికీ గౌరవప్రదమైన గూడు కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇండ్లులేని నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఈ పథకం అమలు చేస్తున్నారు. ఇక హైదరాబాద్ నగరంలోని పేదలు నివసించే బస్తీల్లోనూ ఆధునిక ఫ్లాట్లను నిర్మించడానికి సర్కార్ సన్నాహాలు చేస్తోంది. ఇందిరమ్మ ఫ్లాట్ల పథకంలో భాగంగా.. హైదరాబాద్ నగర పరిధిలో శిథిలావస్థకు చేరుకున్న పాత వాంబే, ఈడబ్ల్యూఎస్ ఇళ్ల సముదాయాలను గుర్తించారు. ఈ పాత నిర్మాణాలను పడగొట్టి వాటి స్థానంలో జీ+3 (గ్రౌండ్ ప్లస్ త్రీ) పద్ధతిలో బహుళ అంతస్తుల ఫ్లాట్లను నిర్మించనున్నారు. నిర్మా ణానంతరం అర్హులైన పేద కుటుంబాలకు ఈ ఫ్లాట్లను కేటాయించనున్నారు. హౌసింగ్‌బోర్డు, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా నగరం లో ఇటువంటి 20 ప్రాంతాల ను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ప్రస్తుతం సుమారు 3 వేల మంది కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే నూతనంగా నిర్మించబోయే జీ+3 భవనాల ద్వారా సుమారు 9 వేల మంది కుటుంబాలకు ఆశ్రయం కల్పించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకు న్నారు. ఈ భారీ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా హౌసింగ్‌బోర్డు నుంచి ప్రాజెక్టు డైరెక్టర్‌గా అశోక్‌చక్రవర్తిని నియమిం చారు. ఆయన ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా లోని ఈ నిర్మాణాల పనులను పర్యవేక్షిస్తారు. నివాసయోగ్యంగా, విశాలంగా ఉండేలా ఇందిరమ్మ ఫ్లాట్ల డిజైన్లను సిద్ధం చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులను మరో రెండు నెలల్లో ప్రారంభించేందుకు పౌర సరఫరా, హౌసింగ్ శాఖ అధికారులు ముమ్మరంగా సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే, ఓల్డ్ పాటిగడ్డ, మాంగార్ బస్తీ, బండ్లగూడ, అఫ్జల్‌సాగర్ వంటి ప్రాంతాల్లో నివసిస్తున్న పాత లబ్ధిదారులతో అధికారులు సంప్రదింపులు జరుపుతూ.. తాత్కాలిక పునరావాసం, కొత్త నిర్మాణం గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఈ విధంగా పట్టణాలు, గ్రామాల్లో ఏకకాలంలో ఇందిరమ్మ ఇండ్లు, ఫ్లాట్ల పథకాన్ని అమలు చేయడం ద్వారా పేదల సొంతింటి కలను నిజం చేయాలని సర్కార్ భావిస్తోంది.

# సాగునీటి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

## సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త :** సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళ వారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీ ణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. సమా వేశంలో ములుగు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది. ములుగు జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఏటూరునాగరం, మంగపేట మండలాల్లో గోదావరి నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని ఆమె సూచించారు. అలాగే రామప్ప సరస్సుపై పొట్లాపూర్ ఎత్తిపోతల పథకానికి పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామప్ప




నుండి లక్న వరం వరకు దేవాదుల పైప్‌లైన్ పనులను ప్రారంభించాలని సీతక్క సూచించారు. ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు అందేలా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయా లని మంత్రి సీతక్క కోరారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ములుగు ప్రాంతం లోని పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్ట్‌ల పురోగతిపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిజెపి ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతుంది?

## ఎమ్మెల్యే రాజాసింగ్ హాట్ కామెంట్



ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ భగ్గుమన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో బిజెపి ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతుంది? తెలంగాణ, జూబ్లీహిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారంటూ వ్యాఖ్యానించారు. తాజాగా చేసిన వ్యాఖ్యలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంలో రాజకీయ హాట్ టాపిక్‌గా మారాయి. 'జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? తెలంగాణ, జూబ్లీహిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నార'ని అన్నారు. బిఆర్ఎస్‌ను గెలిపిస్తారా? లేక కాంగ్రెస్‌ని గెలిపిస్తారా? అనే ప్రశ్నలు ప్రజల నుండి సోషల్ మీడియాలో వచ్చాయని ఆయన అన్నారు. 'జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం సికిందరాబాద్ పార్లమెంట్ పరిధిలో వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉంది. మీరు భారీ ఓట్ల తేడాతో ఓడిపోతే, కేంద్ర అధికారుల ముందు మీ ముఖాన్ని ఎలా చూపిస్తారు? కొద్దిగా ఆలోచించారా? అంటూ ఘాటుగానే కేంద్రమంత్రిపై విరుచుకపడ్డారు. ప్రతి పార్లమెంట్, ప్రతి నియో జకవర్గం, ప్రతి డివిజన్‌లో వేలుపెట్టడం మీకు అలవాటు. నా జిల్లాను సర్వనాశనం చేసి, నన్ను పార్టీ నుంచి బయటి పంపించారు. మీరు కూడా ఏదో ఒకరోజు బయటకు వెళ్లడం పక్కా' అంటూ రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ వ్యాఖ్యలతో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలకు రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగింది.

# ఓటు చోరీకి వ్యతిరేకంగా 82వేల సంతకాల సేకరణ

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను పరిరక్షణ ప్రతిఒక్కరిని జాగృతి పరిచేందుకు ఎఐసిసి పిలుపు మేరకు మహిళాకాంగ్రెస్ అధ్యక్షతన చేపట్టిన సంతకాల సేకరణ తొలిరోజునే 82,400 మంది స్వచ్ఛందంగా సంతాలు చేశారని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు అన్నారు. మంగళవారం మొదటి రోజు రాష్ట్రంలో సేకరించిన సంతకాల పత్రాలను గాంధీ భవన్‌లో అందజేశారు. మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీత రావ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావ్ మాట్లాడుతూ బిజెపి, ఎన్నికల కమిషన్ కలిసి దేశంలో ఓట్ చోర్ చేసారని ఆరోపించారు. మోడీ మూడోసారి ప్రధాన మంత్రి కావడానికి ఓట్ చోర్ కారణమని అన్నారు. ఎన్నికల కమిషన్ బిజెపి అనుబంధ సంఘంగా పని చేస్తున్నదని విమర్శించారు. మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టారు.

# అంతర్జాతీయ జర్నల్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

## ఎఐ పరివర్తనా శక్తిగా మారుస్తుంది: రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న విద్యా ప్రపంచంలో, మనం నేర్చుకునే, బోధించే, ఆవిష్కరించే విధానాన్ని జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ఒక పరివర్తన శక్తిగా మారుస్తుందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ జర్నల్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్1 ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, వైస్‌చైర్మన్2 ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గాంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరఫున ప్రచురితమైన ఇంటర్నేషనల్ జర్నల్ స్పెషల్ ఇష్యూను ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ ప్రత్యేక సంచికను బంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి సంపాదకత్వంలో, డా.ఇ. రామ్ భాస్కర్ రాజు, డా. టి. యుగం ధర్, అసోసియేట్ ప్రొఫెసర్లు కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్), హన్మకొండ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జె. శ్రావణ్ కుమార్, గణితశాస్త్ర విభాగం, గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సహ సంపాదకులుగా పనిచేశారు. ఈ సంచికలో అంతర్జాతీయ ప్రచురణ ప్రమాణాలకు అను గుణంగా 40 అధిక నాణ్యత గల పరిశోధన పత్రాలు ఉన్నాయని సంచికను విడుదల చేస్తూ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి చెప్పారు.

కంటెంట్ సృష్టి, పరిశోధన సంశ్లేషణలో సహాయం చేయడమే కాక, ప్రాముఖ్యతను మెరుగుపరచడం, అభ్యసన అంతరాలను తగ్గించడం, బహుళ విషయాల సహకారాన్ని ప్రోత్సహించడంలో కూడా జనరేటివ్ ఏఐ కీలక పాత్ర పోషిస్తుం దన్నారు.

# దరఖాస్తుదారులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలి

## ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరికిరణ్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త :** మద్యం దరఖాస్తు దారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలోని దరఖాస్తు కౌంటర్లను పరిశీలించారు. భారీగా వచ్చే దరఖాస్తులను స్వీకరించడానికి అందరూ సంసిద్ధతగా ఉండాలన్నారు. గతంలో చివరి మూడు రోజుల్లో 75 శాతం దరఖాస్తులు వచ్చా యని ఇదే తీరులో రాబోయే మూడు రోజుల్లో దరఖాస్తులు భారీగా రానున్నాయని, భారీగా వచ్చే దరఖాస్తులకు అనుగుణంగా యంత్రాంగం సమాయత్తంగా ఉండాలన్నారు. దరఖాస్తులు తీసుకోవడం ఎలా? తీసుకున్న దరఖాస్తుకు రసీదు ఇవ్వడం, ఎంట్రీపాస్ అందించడం వంటి సంబంధిత జిల్లాల కోడ్‌ను అప్లికేషన్ ఫారంపై నమోదు చేయడం, డీడీలు కానీ చలాన్‌ను పరిశీలించడం లాంటి వాటిపై సమగ్ర అవగాహన ఉండేవిధంగా 10 డివిజన్లో సిబ్బం దికి మళ్లీ వారికి శిక్షణ ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు.

# వెస్టన్ సిడ్నీ వర్సిటీ ప్రతినిధులుతో కీలక సమావేశం

## వ్యవసాయ విద్య, పరిశోధన రంగాలపై చర్చ

**హైదరాబాద్ (అత్తాపూర్) అక్టోబరు 14, ప్రభాతవార్త :** ఆస్ట్రేలియాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత విశ్వ విద్యాలయం వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆయాన్ అండర్సన్ నేతృత్వంలో ఉన్నత



సమావేశానికి హాజరైన వెస్టన్ యూనివర్సిటీ ప్రతినిధులు, వ్యవసాయ యూనివర్సిటీ అధికారులు

స్థాయి ప్రతినిధుల బృందం, ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఇతర అధికారులతో మంగళవారం కీలక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ విద్య, పరిశోధన రంగాలలో ఈ రెండు విశ్వ విద్యాలయాలు కొన్ని కీలక భాగస్వామ్య రంగా లపై చర్చించి ఇటీవలనే అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మొదటిది ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వెస్ట న్ సిడ్నీ యూని వర్సిటీ సంయుక్తంగా బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తు న్నారు. ఇందులో భాగంగా మూడు సంవత్సరాలు పిజెటి ఎయు రాజేంద్ర నగర్ లోనూ మరియు నాలుగో సంవత్సరం సిడ్నీ లోని వెస్టన్ సిడ్నీ యూని వర్సిటీలో చదువుకునే విధంగా డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాంపై ఒప్పందం కుదిరింది. ఈ విధంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు పిజెటిఎయు నుంచి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీని మరియు వెస్టన్ సిడ్ని యూనివర్సిటీ నుంచి బీఎస్సీ వ్యవసాయ ఆహార శాస్త్రంలో డిగ్రీని పొందుతారు. విద్యార్థులు తదుపరి పీజీ, పీహెచ్డీ కోర్సులను వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీలో నేరుగా చేసుకొనే విధంగా ఒప్పందం కుదిరింది.

ఈ సందర్భంగా వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అయాన్ అండర్సన్ మాట్లాడుతూ.. భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఇప్పటికే డబ్ల్యూ.ఎస్. యుతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, దాని ప్రకారం భారతదేశంలోని వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో సంయుక్తంగా విద్య, పరిశోధనా రంగాలలో కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో భాగంగా పిజెటీఏయు తో గత కొన్ని నెలలుగా చర్చల అనంతరం ఈ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం ఈ సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ గత ఏడాది కాలం నుండి 4 అంతర్జాతీయ, 5 జాతీయ సంస్థలతో వ్యవసాయ విద్య మరియు పరిశోధన రంగాలలో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని వివిధ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామ చెప్పారు.

# ధాన్యం దిగుబడి వచ్చినా కానరాని కొనుగోలు కేంద్రాలు

## బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** వానాకాలం సీజన్ ముగిసి, పుష్కలంగా వరిధాన్యం దిగుబడి వచ్చిందని, ప్రభుత్వ అంచనా ప్రకారం దాదాపు 48 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అయినప్పటికీ, ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని భారతీయ జనతా కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని మండిపడ్డారు ఇప్పటికే అకాల వర్షాలతో అనేక ప్రాంతాల్లో ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వరిధాన్యం తడిసి రైతులు భారీ నష్టాలు చవిచూస్తున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక ఆలస్యం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని, దానికి కావాల్సిన నిధులు సిద్ధంగా ఉన్నాయని ప్రకటించినా, ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల రైతులకు చెల్లింపులు నిలిచిపోయాయి. దీంతో రైతులు మరింత కష్టాలతో ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని మద్దతు ధరకు అనుగుణంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే రైస్ మిల్లర్లను కూడా రైతులను మోసం చేయకుండా, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని హెచ్చరిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడే యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు తక్షణమేగా ప్రారంభించి, రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరకు అనుగుణంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ బిఆర్ఎస్ పాలనలో కొనసాగిన అవినీతి వ్యవస్థనే కొనసాగిస్తుందని, రైస్ మిల్లర్లు, కొంతమంది అధికారులతో కుమ్మక్కై రైతులకు నష్టం కలిగించే విధంగా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ అవినీతి వ్యవస్థను రద్దు చేసి, పారదర్శక పద్ధతుల్లో పంట కొనుగోలు జరగేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ చొప్పున ఇస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు చెప్పినా ఇప్పటివరకు ఒక్క రూపాయిని కూడా ఇవ్వలేదు. అదేవిధంగా రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం 17న చలో రాజ్‌భవన్

## సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్,అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 42 శాతం బిసి రిజర్వే షన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లును ఆమోదించాలని, పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న చలో గవర్నర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి వర్గాలకు, సామాజిక శక్తులకు, సంస్థలు, వ్యక్తులతోపాటు పార్టీ కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శాసనసభలో బిసి రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని, ఆ పార్టీ నాయకులు, ఎంఎల్‌ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా, బిసిలకు రిజర్వేషన్లు అమలుకాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నటున్నదన్నారు. ఫలితంగా స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వాయిదాపడ్డాయన్నారు. కాబట్టి ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా లీగల్‌గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్య పరిష్కారమ వుతుందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఈ నెల 18న జరిగే బిసి జేఏసీ రాష్ట్రబంద్‌కు మద్దతు ఇవ్వాలని జేఏసీ నేతలు సీపీఐ(ఎం) ఆఫీసుకు వచ్చిన మెమోరాండం ఇచ్చారని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేయకుండా, ఈ కార్యక్రమం తీసుకుంటే, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం సీపీఐ(ఎం) పార్టీ స్వతంత్రంగానే పోరాటాన్ని కొనసాగిస్తుందని జాన్‌వెస్లీ స్పష్టం చేశారు.

# ప్రజాప్రభుత్వంలో విద్యారంగం ప్రతిష్టాత్మకం

**బెస్ట్ అవైలబుల్ కింద ఎంపికైన ప్రతి విద్యార్థి స్కూల్‌లో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మకంగా తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కీం ప్రగతిని సమీక్షించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద నిధులకు సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగింది. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, డీఈవోలు,సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఏం చెబుతుంది, పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం మధ్య జరిగిన ఒప్పందంలో ఏ ఏ అంశాలు ఉన్నాయో పాఠశాల యాజమాన్యాలను పిలిచి వివరించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని కలెక్టర్లకు సూచించారు. బకాయిల్లో కొంత మొత్తాన్ని వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్‌గా దృష్టి సారించాలని పెండింగ్ బిల్స్ ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు రాకపోతే కొన్నిచోట్ల పాఠశాలలు మూత వేశారని సమాచారం ఉంది. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు ఎప్పటివిప్పుడు రాకపోతే కొన్ని పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఉందని అధికారులు నివేదిస్తున్నారు, కేవలం బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులపై ఆధారపడితే అది ప్రముఖ పాఠశాల ఏ విధంగా అవుతుందని జిల్లా కలెక్టర్లను డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. డీఈవోలు వెంటనే అన్ని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను సందర్శించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది? ప్రభుత్వ నిబంధనలు సరిగా పాటిస్తున్నారా? లేదా? ఆయా పాఠశాలల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నాయి? వెంటనే నివేదిక సమర్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. గడిచిన ఏడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రస్తుతం ఆ విద్యార్థులందరూ ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు, ఉన్నత విద్యకు వెళ్లారా?లేదా? తదితర వివరాలు



సేకరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు స్వయంగా పర్యవేక్షించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కొనసాగుతున్న పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులను కోరారు. సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా, సాంఘిక సంక్షేమ శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాష్, సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లల కేసుల కోసం నోడల్ అధికారులను నియమించాలి

**కేంద్ర రాష్ట్రాలకు సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** తప్పిపోయిన పిల్లల కేసులపరంగా సుప్రీంకోర్టు రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీచేసింది. మిస్సింగ్‌కేసుల పర్యవేక్షణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలితప్రాంతాల్లో నోడల్ అధికారులను నియమించాలని కేంద్రాన్ని ఆదేశించింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై గురియా స్వయంసేవి సంస్థాన్ అనే స్వచ్ఛందసంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలుచేసింది. దీనిపై విచారణజరిపిన జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్‌ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలిచ్చింది. ఈకేసుల పర్యవేక్షణకు నియమించిన నోడల్ అధికారుల వివరాలు ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లోప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఇందుకోసం ఒక ఆన్‌లైన్ పోర్టల్‌ను రూపొందించి అన్ని వివరాలు పొందుపరచాలని ఆదేశించింది.

## మీరు చనిపోతే మీ భార్యలు ఏడవరా?

**మంత్రులు తుమ్మల, పొన్నం క్షమాపణలు చెప్పాలి**

**మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ తాతా మధు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసలు మనిషేనా...? ఆయనకు అసలు మానవత్వం ఉందా...? అని మాజీ మంత్రి,బిఆర్ఎస్ నేత వి.శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. కోల్పోయిన తన భర్తను గుర్తు చేసుకుని బాధతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే డ్రామా,యాక్షన్ అంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టారు అని చెప్పారు. కమ్మ సామాజికవర్గం వాళ్ళు ఓట్లు వేస్తే అది సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారు అదే సామాజికవర్గం ఎమ్మెల్యే చనిపోతే ఉప ఎన్నిక వచ్చిందని అని పేర్కొన్నారు. మాగంటి సునీత బిడ్డలు, కొడుకు ప్రచారం చేస్తే యాక్షన్ ఎట్లా అవుతుంది అని ప్రశ్నించారు,. తుమ్మల నాగేశ్వరరావు వెంటనే మాగంటి సునీతకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలు చనిపోతే ఉప ఎన్నికలు వచ్చాయని గుర్తు చేశారు.



## సబ్సిడీపై 38,434 క్వింటాళ్ల వేరుశెనగ పంపిణీ

**రైతు నేస్తంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల రైతులకు 100 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. హైదరాబాద్ నుండి మంగళవారం నిర్వహించిన రైతు నేస్తంలో మాట్లాడుతూ 66.67 కోట్ల రూపాయలతో కేంద్ర, రాష్ట్రాలు నిర్వహిస్తున్న జాతీయ నూనె గింజల పథకం కింద ఈ యాసంగిలో 45,350 ఎకరాల్లో 46.14 కోట్ల రూపాయలతో 38,434 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనాలను 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేశామన్నారు. వీటిని మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ జిల్లాలకు పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతులు అధిక ఆదాయం వచ్చే నూనె గింజలు, ఆయిల్‌పామ్, ఉద్యానవన పంటలపై మొగ్గుచూపాలన్నారు. యూరియా తగ్గించి, సమతుల్య ఎరువుల వాడకాన్ని చేపట్టాలని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతర పంటలు వేసి తక్కువ విస్తీర్ణంలో అధిక ఆదాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ జిల్లాల నుండి వచ్చిన 10 మంది రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. తదుపరి పత్తి అమ్మకాలకు సంబంధించిన రైతుల కోసం అందుబాటులోకి తెచ్చిన కపాస్ కిసాన్ యాప్ గూర్చి వివరించారు. అలాగే రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు తీసుకున్న చర్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## మిథున్‌రెడ్డి నివాసంలో సిట్ సోదాలు

**పలు కీలక పత్రాలు స్వాధీనం**

**తిరుపతి రూరల్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నివాసంలో సిట్ అధికారులు నిర్వహించిన సోదాలు ముగిశాయి. లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా తిరుపతిలోని మిథున్‌రెడ్డి నివాసంలో సిట్ అధికారులు సోదాలు చేపట్టినట్లు సమాచారం. ఇంట్లో వున్న మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సిట్ అధికారులు కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు అడిగి, వివరణ కోరినట్లు విశ్వసనీయ సమాచారం. సోదాలు అనంతరం సిట్ అధికారులు పలు కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇదే కేసు విచారణలో భాగంగా హైదరాబాద్, బెంగళూరు నగరాలలోని ఎంపి మిథున్‌రెడ్డికి చెందిన నివాసాలు, కార్యాలయాల్లో కూడా సోదాలు చేసి, పలు కీలక ఆధారాలు, పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. లిక్కర్ స్కాంకు సంబంధించి కీలక ఆధారాలు సేకరణలో భాగంగా సోదాలు చేసినట్లు తెలుస్తోంది. తిరుపతిలో ఎంపి మిథున్‌రెడ్డి ఇంట్లో ఉన్నఫలంగా సిట్ అధికారులు సోదాలు నిర్వహించడంపై రాజకీయ వర్గాల్లో చర్చకొనసాగుతుంది.

## మంగోలియా అభివృద్ధికి భారత్ మద్దతు కీలకం

**ఇరుదేశాల మధ్య వలసలు, ఖనిజవనరులు, సహకారం, డిజిటల్‌లో ఒప్పందాలు**

**బౌద్ధమత విశ్వవ్యాప్తికి నలంద,గందన్‌మొనాస్టరీల సంయుక్తకృషి: ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** గ్లోబల్ సౌత్‌కు అంతర్జాతీయ వేదికపై భారత్ ఎంతోప్రాధాన్యతను పెంచిందని, మంగోలియా అభివృద్ధిలో భారత్ మద్దతు ఎంతో కీలకమని మంగోలియా అధ్యక్షుడు ఖురేల్‌సుఖ్ ఉఖ్నా పేర్కొన్నారు. భారత్‌పర్యటనలో ఉన్న ఉఖ్నా మంగళవారం ప్రధానిమోడీతో భేటీ అయి పలు చర్చలుజరిపారు. ఇందుకు సంబంధించి పలు ఒడంబడికలు, ఒప్పందాలుకూడా జరిగాయి. ఇమ్మిగ్రేషన్, భూగర్భవనరులు, ఖనిజవనరులు, సహకార రంగాలలోను, డిజిటల్‌పరిష్కారాల్లో పరస్పర సహకారంపై ఒప్పందాలుజరిగాయి. ఈసందర్భంగా భారత్‌మంగోలియాలమధ్య ద్వైపాక్షికబంధం 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా స్మారక తపాలాబిళ్లలు కూడా విడుదలచేశారు. భేటీ అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలోపాల్గొన్ననేతలు మాట్లాడుతూ మంగోలియా పౌరులకు భారత్ ఉచిత ఈ వీసాలు అందించేందుకు సిద్ధమేనని ప్రకటించారు. అంతేకాకుండా యువ సాంస్కృతిక రాయబారులను మంగోలియానుంచి వార్షిక పర్యటనకు భారత్ స్పాన్సర్‌చేస్తుందని ప్రధానిపేర్కొన్నారు. రెండుదేశాలమధ్య దౌత్యవాణిజ్య బంధమే కాకుండా ఆధ్యాత్మిక సాంస్కృతిక బంధం కూడా ఉందన్నారు. మంగోలియాలో బౌద్ధ మత వ్యాప్తికి భారత్‌లోని నలంద విశ్వవిద్యాలయం కీలకపాత్రపోషించిందన్నారు. భారత్ మంగోలియా రెండుదేశాలు కూడా నలంద, గందన్ మొనాస్టరీలను అనుసంధానంచేస్తూ బౌద్ధమత విశ్వవ్యాప్తికి మరింత కృషిచేస్తాయని ఈసందర్భంగా ఇరువురునేతలు ప్రకటించారు. మంగోలియా అభివృద్ధిలో భారత్ వేగంగా స్పందిస్తుందని చమురుశుద్ధిప్రాజెక్టు నిర్మాణంకోసం భారత్ 1.7 బిలియన్ డాలర్ల ఎల్ఓసిని అందించిందని మంగోలియా



ఇంధన భద్రతకు ఇదొక కీలకమైన ప్రాజెక్టు అని అన్నారు. మంగోలియా అధ్యక్షుడు ఉఖ్నా మాట్లాడుతూ చమురు శుద్ధిప్రాజెక్టులో ప్రధానిమోడీ మద్దతు, చొరవను ప్రశంసించారు. తమకు నిధులు అందిం చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డిజిటల్ పరస్పర సహకారంపైనా ఎంఒయు చేసుకున్నట్లు ప్రకటించారు.

## ప్రాణభయంతో దేశం వీడి పారిపోయిన మడగాస్కర్ అధ్యక్షుడు

**అంటానానరివో(మడగాస్కర్), అక్టోబరు 14:** ద్వీప దేశం మడగాస్కర్‌లో రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరింది. దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ప్రజా నిరసనలతో ప్రాణభయంతో దేశం విడిచి పారిపోయిన అధ్యక్షుడు ఆండ్రీ రజోలినా, తన అధికారాన్ని కాపాడుకునేందుకు అనవసర చర్యలకు పాల్పడ్డారు. తనపై ప్రవేశపెట్టనున్న అభిశంసన తీర్మానాన్ని అడ్డుకునే లక్ష్యంతో, ఏకంగా జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తూ ఈరోజు సోషల్ మీడియా ద్వారా ఒక డిక్రీ జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ ఎవరికీ తెలియదు. దేశంలో శాంతిభద్రతలను పునరుద్ధరించి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రజోలినా మరో సోషల్ మీడియా పోస్టులో సమర్థించుకున్నారు. అసెంబ్లీని



రద్దు చేస్తూ జారీ చేసిన ఈ డిక్రీ, రేడియో లేదా టెలివిజన్‌లో ప్రసారం అయిన వెంటనే అమల్లోకి వస్తుందని అధ్యక్ష భవనం ఫేస్‌బుక్‌లో పేర్కొంది. అయితే, అధ్యక్షుడి ఈ చర్య చట్టబద్ధతను సవాలు చేస్తూ ప్రతిపక్ష నేత సిటెని రాండ్రియానసోలోనియాకో కొట్టిపారేశారు. జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడిని సంప్రదించకుండా తీసుకున్న ఈ నిర్ణయం చెల్లదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం రాత్రి సోషల్ మీడియా ద్వారా మాట్లాడిన రజోలినా, తన ప్రాణాలకు ముప్పు ఉండటంతో దేశం విడిచి ఒక సురక్షిత ప్రాంతానికి వెళ్లినట్లు అంగీకరించారు. ఆయన ఆదివారం ఫ్రాన్స్‌కు చెందిన సైనిక విమానంలో దేశం దాటినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. మరోవైపు, దేశంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. గతవారం సైన్యంలోని కొన్ని కీలక విభాగాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాయి. నిరసనకారులపై కాల్పులు జరపాలన్న ఆదేశాలను పాటించబోమని అవి ప్రకటించాయి. తాజాగా, సైన్యంతో పాటు పోలీసు బలగాలు కూడా ఆందోళనకారులకు మద్దతుగా నిలవడం అధ్యక్షుడికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

## లండన్‌లో అంబేద్కర్ నివసించిన ఇంటిని సందర్శించిన మండలి చైర్మన్ గుత్తా, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** భారతరత్న, భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లండన్ నగరంలోని కింగ్స్ హెన్రీ రోడ్డులో 1921-22 సంవత్సరాలలో నివసించిన గృహాన్ని మంగళవారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్



బండ ప్రకాశ్ సందర్శించారు. బిఆర్ అంబేద్కర్ జ్ఞాపకార్థం ఆయన నివాసం ఉన్న ఇంటిని మ్యూజియంగా మార్చారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ నివాళులర్పించారు. అనంతరం వారు ఉపయోగించిన లైబ్రరీని, పడకగదిని, ఫోటో గ్యాలరీని, వారు వాడిన వస్తువులను సందర్శించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ లండన్ నగరంలో నివసించిన ఇంటిని సందర్శించడాన్ని నేను గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. వెనుకబడిన కులంలో జన్మించి లండన్ నగరంలో ఉన్నత న్యాయ విద్య అభ్యసించి,ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ఎల్లప్పుడూ మనకు స్ఫూర్తి ప్రధాత అన్నారు. అంబేద్కర్ జ్ఞాపకార్థం వారిని గౌరవిస్తూ వారు నివసించిన ఇంటిని మ్యూజియంగా మార్చి సమర్థవంతంగా నిర్వహిస్తున్న భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. మ్యూజియంను సందర్శించిన వారిలో తెలంగాణ లెజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి.నరసింహాచార్యులు,స్పీకర్ ఓఎస్‌డి పి.వెంకటేశం, అధికారులు కూడా ఉన్నారు. అంతకు ముందు యుకె దేశ పర్యటనలో ఉన్న చైర్మన్,స్పీకర్,డిప్యూటీ చైర్మన్‌లను అక్కడ నివసిస్తున్న పలువురు భారతీయులు మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కత్తి వెంకట్‌రెడ్డి, పావనిరెడ్డి, గంట్లా రాంభూపాల్‌రెడ్డి, కొండేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**రాష్ట్ర బంద్‌కు మద్దతు కోసం**

## సిపిఎం, టిజెఎస్ నేతలతో బిసి జెఎసి నేతల భేటీ

**హైదరాబాద్ అక్టోబరు 14, ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తూ కొద్దిమంది రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలలో రావాల్సి న చట్టబద్ధమైన వాటాను అడ్డుకుంటున్నారని రాజ్య సభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ధ్వజమెత్తారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్‌లను పెంచుతూ జీవో నెంబరు 9ని విడుదల చేయడం జరిగిందని, దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడం జరి గిందని, ఇలాంటి సమయంలో బీసీ రిజర్వేషన్‌లను రక్షించుకోవడానికి బీసీ సంఘాలు అన్ని 'బీసీ జేఏసీ' ఏర్పాటు చేసుకుని బీసీ న్యాయ పరమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 18న రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చి ఆ పార్టీ మద్దతు తెలపాలని కోరామన్నారు. సిపిఎం నేతలను కలిసిన వారిలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, వైస్‌చైర్మన్ వీజీఆర్ నారగోని, కోచైర్మన్ రాజా రామ్‌యాదవ్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, కులకచర్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ, విక్రమ్‌గౌడ్, కనకల శ్యామ్, ఉదయ్ నేతా, పిట్ల శ్రీధర్, గోపి తదితరులున్నారు.

**రిజర్వేషన్లు బిసిల హక్కు: టిజెఎస్ అధినేత ప్రొ.కోదండరామ్**

రిజర్వేషన్లు బీసీల హక్కు అని, దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. సమానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వే షన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నరు కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. బీసీ సంఘాలు 18న నిర్వహించే బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంలో న్యాయం లేదని



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని కలిసిన ఎంపి ఆర్.కృష్ణయ్య, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

ఎంపీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ ఆర్. కృష్ణయ్య తెలిపారు.

## హార్యానాలో ఎస్ఐ ఆత్మహత్య

**పూరన్‌కుమార్ కేసు విచారణ బృందం అధికారి**

**కొత్తమలుపు తిరిగిన పూరన్ ఆత్మహత్య కేసు**

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** హరియాణాలో సీనియర్ ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య ఘటనలో అనూహ్య ట్విస్ట్ చోటు చేసుకుంది. పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుకు సంబంధించిన ఆ రాష్ట్ర సర్కారు నియమించిన ప్రత్యేక బృందంలో సభ్యుడుగా వున్న రోహతక్ జిల్లా సైబర్ సెల్ విభాగం ఏఎస్ఐ సందీప్ కుమార్ మంగళవారం ఉదయం తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కాగా ఆత్మహత్యకు ముందు సందీప్ కుమార్ ఒక లేఖ రాశారు. ఇందులో ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఆయన ఒక అవినీతి అధికారి అని, మహిళా పోలీసుల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని ఆరోపించారు. హర్యానా రాష్ట్రంలో సంచలనం రేపిన ఎపికి చెందిన సీనియర్ ఐపిఎస్ అధికారి వై.పూరన్ కు మార్ ఆత్మహత్య ఘటన అనూహ్యమలుపు తిరిగింది. ఈ నెల ఏడవ తేదీన పూరన్ కుమార్ ఛండీగఢ్‌లోని తన బావమరిది ఇంట్లో సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడడం తె లిసిందే. కులవివక్షత కారణంగానే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు, కొందరు అధికారులు తనను టార్గెట్ చేయడం వల్లే తనువు చాలిస్తున్నట్లు లేఖ రాయడం విదితమే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. దీనిపై పూరన్ కుమార్ సతీమణి, ఐఎఎస్ అధికారి కూడా అయిన అమీ న్త్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రాష్ట్ర సర్కారు హరియానా డిజిపి శత్రుజిత్ సింగ్ కపూర్, రోహతక్ ఎస్పి నరేంద్ర బిజ్రానియాలపై వేటు వేసి వారిని దీర్ఘకాలిక సెలువుపై పంపింది. అయితే దీనిపై సంతృప్తి చెందని పూరన్ కుమార్ సతీమణి అమ్నీత్ కుమార్ ఈ కేసు లో నిందితులపై కఠిన చర్యలు తీసుకునేవరకు తన భర్త మృతదేహానికి పోస్టుమార్టం చేయడానికి తాను అంగీకరించబోనని స్పష్టం చేశారు. దీంతో పూరన్ కుమార్ మృతదేహం ఎనిమిది రోజులుగా ఛండీఘడ్‌లోని ఓ ఆసుపత్రి మార్చ్యురీలోనే వుంది. ఈ వివాదం ఇలా సాగుతుండగా పూరన్ కు మార్ ఆత్మహత్య ఘటనపై విచారణ కోసం ఆ రాష్ట్ర సర్కారు ఐజి నేతృత్వంలో నియమించిన సిట్‌లో సభ్యుడుగా వున్న ఏఎస్ఐ సందీప్ కుమార్ మంగళవారం ఉదయం తన ఇంట్లో అనూహ్యంగా రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కాగా ఆత్మహత్యకు ముందు సందీప్ కుమార్ ఒక లేఖ రాశారు. ఈ లేఖలో పూరన్ కుమార్‌పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పూరన్ కుమార్‌పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వున్నాయని, ఆయన రోహతక్ రేంజిలో నియమితులయ్యాక నిజాయితీ అధికారులను పక్కన పెట్టి, అవినీతిపరులకు అందలం ఎక్కించారని సందీప్ కుమార్ ఆ రోపించారు. పూరన్ కుమార్ అవినీతి వ్యవహారం బయటపడే సమయంలోనే ఆయన ఆత మ్మహత్యకు పాల్పడినట్లు సందీప్ కుమార్ తెలిపారు. కాగా సందీప్ కుమార్ మృతదేహాన్ని రోహత్‌తక్ జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి పోస్టుమార్టం కోసం మార్చ్యురికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు.

## డిసిసి పీఠంపై కోటి ఆశలు..

**అభిప్రాయ సేకరణ వేగం పెంచిన ఎఐసిసి పరిశీలకులు**

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల పదవుల ఎంపిక కోసం ఎఐసిసి పరిశీలకు పంపి అభిప్రాయ సేకరణ చేస్తుండటంతో డిసిసి పీఠంపై కోటి ఆశలు పెంచుకున్న ఔత్సాహికుల్లో ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠత మొదలైంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కాంగ్రెస్ అధ్యక్ష పదవుల కోసం పంపిన 22 పరిశీలకులు జిల్లాలో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ ఎఐసిసి పరిశీలన బృందం డిసిసి అధ్యక్షపదవి ఆశించేవారి నుంచి దరఖాస్తులు తీసుకొంటుండటంతో తెలంగాణలోని అన్ని జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో హడావిడి కనిపిస్తోంది. ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జీమీనాక్షి నటరాజన్ మంగళవారం డిసిసి అధ్యక్షుడిగా దరఖాసు ్తచేసుకొనేవారు ఐదేళ్లుగాగా క్రమశిక్షణతో పనిచేయడం కనీస అర్హత అంటూ ప్రకటించారు. ప్రస్తుతం డిసిసి అధ్యక్షులుగా కొనసాగుతున్న వారికి రెండో పర్యాయం అవకాశం ఇవ్వకూడదని నియమావళిలో చేర్చారు. సోమవారం వరకు కాంగ్రెస్ పార్టీలో డిసిసి అధ్యక్షుడి ఎంపికకు కనీస అర్హతలు కూడా చెప్పకుండా దరఖాస్తులు స్వీకరిస్తుండటంతో ఎంపిక ఎలా చేయబోతున్నారో తెలియక అనేక జిల్లాలో గుట్టగుట్టలుగా ఔత్సాహికుల దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి ఆశిస్తూ ఎఐసిసి నేషనల్ కోర్డినేటర్ ధూళిపూడి శ్రీకాంత్ (రంగారెడ్డి జిల్లా) వంటి నాయకులతోపాటు మండల స్థాయి నాయకులు సారయ్యగౌడ్(పెద్దపల్లిజిల్లా) వంటి వారు కూడా జిల్లా పగ్గాలు పట్టి నాయకత్వ పటిమ ప్రదర్శించుకోవాలని ఉత్సాహం చూపుతూ దరఖాస్తు చేసుకోవడానికి సన్నద్ధమైనారు. బిఆర్ఎస్ నుంచి వలస వచ్చిన వారు డోలాయమానంలో పడ్డారు. మంగళవారం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడి ఎన్నికల నియామక ప్రక్రియ దుబ్బాక రెడ్డి సంఘం వేడుక మందిరంలో ఎఐసిసి పరిశీలకురాలు ఉత్తారఖండ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి రౌటేలా జరిగింది. సామన్య కార్యకర్త నుంచి మొదలు కొని ఏ స్థాయిలో పనిచేసిన వ్యక్తి కూడా అధ్యక్ష పదవికి అర్హుడే కానీ అందరి సమ్మతి ఉంటేనే ముగ్గురిని ఎంపిక చేసి అదిష్ఠానంకు నివేదిస్తానని తెలిపారు. జిల్లాలోని గ్రూపులు ఎవరికివారు మా నాయకుడికే అవకాశం ఉంటుందని ప్రచారం చేసుకొంటుండటంతో పారదర్శకంగా నియమాకాలు సాగుతాయా అనే అనుమానం కొంత మందిలో నెలకొంది..నిజామాబాద్ లో సోమవారంఎఐసిసి నుంచి పరిశీలకులుగా కర్ణాటక, ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్, టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, టిపిసిసి సెక్రటరీలు పారిజాత నర్సింహారెడ్డి, డాక్టర్ రవిబాబు, పిసిసి అబ్జర్వర్స్ గా హాజరై డీసీసీ అధ్యక్షుడి నియామకం కోసం జరిగే ప్రక్రియ, విధి విధానాలను వివరించారు.తర్వాత డిసిసి అధ్యక్షుడి నియామకం కోసం పార్టీలోని జిల్లా స్థాయి సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఒక్కొక్కరిగా వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హమ్దాన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సా రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు గంగాధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజా రెడ్డి, సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా, మండల నాయకులుపాల్గొన్నారు. ఆసిఫాబాద్, మంచిర్యాలలో డాక్టర్ నరేష్‌కుమార్ పిసిసి సమన్వయ కర్తలు అనిల్‌కుమార్,శ్రీనివాస్ బృందం జిల్లా పార్టీ శ్రేణులు,జర్నలిస్టులు మేధావాఉలతో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు. ఆసిఫాబాద్,కాగజ్‌నగర్‌లో సమావేశాలు నిర్వహించారు. డిసిసి పదవుల కోసం 53 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఖమ్మంలో ఏఐసిసిఅబ్దర్వర్ మహేంద్రన్ శనివారం నుంచి అభిప్రాయ సేకరణ అక్కడే ఉండి సేకరిస్తున్నారు. ఈ నెల 18 వరకు ఆసక్తి కలిగిన నేతలు దరఖాస్తులు చేసుకోవాలని వచ్చిన దరఖాస్తులను తాము క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ఏఐసిసి కార్యాలయానికి పంపిస్తామన్నారు. అక్కడ పార్టీ పెద్దలు డిసిసిలను నియమిస్తారని చెప్పారు. పార్టీ పెద్దల సమక్షంలో జరగనున్న ఈ నియామకాలు పారదర్శకంగా ఉంటాయన్నారు. దరఖాస్తు దారులతో పరిశీలకులు వ్యక్తిగతంగా ముఖాముఖి నిర్వహించి ఎంత మంది దరఖాస్తు చేసుకున్నా ఆరుగురితో జాబితాను తయారిస్తారని అందులో ఒక్కరిని అధ్యక్షునిగా ఎంపిక చేస్తారని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఖమ్మం డిసిసి ,నగర అధ్యక్ష పదవి ఆశిస్తూ 25 దరఖాస్తులు మంగళవాంర వరకు వచ్చాయి. డిసిసి అధ్యక్ష పదవికి పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొత్తా సీతారాములు, ఖమ్మం నగర కార్యనిర్వాహక అధ్యక్షుడు దీపక్ చౌదరి, కార్పొరేటర్ కమర్తపు మురళి, మైనార్టీ నేత ఖాదర్ బాబా దరఖాస్తు చేసుకున్నారు. 2018లో అప్పటి డిసిసి అధ్యక్షుడు ఐతం సత్యం మరణించిన తరువాత పువ్వాళ్ల దుర్గాప్రసాద్ను నియమితులయ్యారు. ఎనిమిదేళ్లుగా జిల్లా కాంగ్రెస్ సారథిగా పువ్వాళ్ల కొనసాగుతున్నారు. ఆయన పనితీరుపైనా ఏఐసీసీ పరిశీలకుడు పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. కరీంనగర్ డిసిసి అధ్యక్షుడిగా ప్రస్తుతం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వారసుడిగా జిల్లా పగ్గాలు పట్టడానికి సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్రెడ్డి, పార్టీ కరీంనగర్ ఎంపిగా పోటీ చేసి ఒడిపోయిన వెలిచాల రాజేందర్రావు, డిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు పద్మాకర్రెడ్డితోపాటు భాస్కర్రెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మహిళా కోటాలో సత్య ప్రసన్నలక్ష్మి ృ పోటీ పడుతున్నట్లు ఆ పార్టీ చర్చ జరుగుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉండగా ఆయన తరువాత పార్టీ నిర్వహణ బాధ్యతలు చేపట్టడానికి సంగీతం శ్రీనివాస్, చక్రధర్రెడ్డి, గడ్డం నర్సయ్య తదితరులు ప్రయత్నిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడైన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ స్థానంను పొందాలని కాచె శశిభూషణ్, తిరుపతి యాదవ్, సదానందం, సారయ్య గౌడ్ ప్రయత్నాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తదుపరివారసుడిగా నిలవడానికి సుజిత్‌రావు, కొమిరెడ్డి కరంచంద్, జువ్వాడి కృష్ణారావు యత్నిస్తున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో డిససి అధ్యక్షుడు,నియోజకవర్గ ఇంచార్జీల మధ్య వర్గపోరు ఉండటంతో కొత్త డిసిసి చీఫ్ ఎంపిక ఉత్కంఠంగా మారింది.

# అందరిని ఆహ్లాదపరిచే చిత్రం 'మిత్రమండలి'

కామెడీగా ఆద్యంతం నవ్వించేలా బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీవాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో సోమవారం (అక్టోబర్ 13) నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినకార్యక్రమంలో..శ్రీవిష్ణుమాట్లాడుతూ,తిప్పరా మీసం టైంలో విజయ్ ఏడీగా పని చేశారు. 'మిత్ర మండలి' పెద్ద హిట్ అవుతుంది. విజయ్ కోసం ఫ్రెండ్స్ అందరూ ఇలా వచ్చి సపోర్ట్ చేయడం ఆనందంగా ఉంది. ప్రియదర్శి ఎప్పుడూ ఎనర్జీగానే ఉంటాడు. ఆయన మంచి కథల్ని ఎంచుకుంటూ ఉంటాడు. ఇలానే ఎప్పుడూ మంచి కథలు, సినిమాల్ని చేస్తూ వెళ్లాలి. నిహారిక రీల్స్ నేను చూస్తుండేవాడిని. తెలుగులో ఆమె ఇంకా ఎన్నో చిత్రాలు చేయాలి. ఈ చిత్రంలో పాటలు బాగున్నాయి. ప్రియదర్శి



మాట్లాడుతూ, మా"మిత్ర మండలి'మూవీ ఈవెంట్ కోసం వచ్చిన శ్రీ విష్ణుకి థాంక్స్.'మిత్ర మండలి'సినిమా బాగా వచ్చింది. ఈ చిత్రం మీకు నచ్చకపోతే.. నెక్స్ట్ వచ్చే నా ఏ సినిమాని కూడా చూడకండి."మిత్ర మండలితో దీపావళిని మేం మీ కోసం ముందుగానే తీసుకు వస్తున్నాం. అక్టోబర్ 16న ఫ్రెండ్స్, ఫ్యామిలీతో వెళ్లి మా చిత్రాన్ని చూడండి అని అన్నారు. బన్నీ వాస్ మాట్లాడుతూ,మా కోసం వచ్చిన శ్రీ విష్ణుకి . 'మిత్ర మండలి' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రియదర్శి నాకు వ్యక్తిగతంగా చాలా ఇష్టమైన వ్యక్తి. 'మిత్ర మండలి'చిత్రం చాలా బాగా వచ్చింది. మా సినిమాను అక్టోబర్ 16న రిలీజ్ చేస్తున్నాం. అందరూ వచ్చి మా మూవీని చూసి ఎంజాయ్ చేయండి. విజయ్, అనుదీప్, కళ్యాణ్, ఆదిత్య హాసన్ ఫ్రెండ్‌షిప్ చూస్తుంటే నాకు ఆనందంగా ఉంది. విజేందర్ అన్న చాలా మంచి వ్యక్తి. భాను, కళ్యాణ్‌లకు థాంక్స్. నా టీం ట్రైలర్ కింద నెగెటివ్ కామెంట్లు చూపించింది. ఎక్కడ నవ్వాలి అనే కామెంట్ ఉంది. సినిమాకు రండి ప్రతీ సీన్‌కు నవ్వుతారు. నా సినిమానే ఆడాలని నేను ఎప్పుడూ స్వార్థంగా ఆలోచించను. అన్ని సినిమాలు ఆడాలి.. అన్నీ హిట్ అవ్వాలి. మంచి చిత్రాల్ని ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. మన మూవీ బాగుండాలని పక్కన చిత్రాల్ని తక్కువ చేయడం, ట్రోలింగ్ చేయించడం, నెగెటివ్ ప్రచారం చేయించడం తప్పు. పోటీ అనేది ఎప్పుడూ ధర్మంగా ఉండాలి. నేను ధర్మం వైపు ఉంటాను. అక్టోబర్ 16న రాబోతోన్న నాలుగు చిత్రాలు పెద్ద హిట్ అవ్వాలి అని అన్నారు.నిహారిక ఎన్ ఎం మాట్లాడుతూ., 'మిత్రమండలి' తో నేను తెలుగు పరిశ్రమలోకి వస్తున్నాను. అందరి సహకారంతో ఇక్కడి వరకు వచ్చాం. మా కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అక్టోబర్ 16న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి హిట్ చేయండి అని అన్నారు. డైరెక్టర్ విజయేందర్ మాట్లాడుతూ. ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన బన్నీ వాస్‌కి థాంక్స్. 'మిత్ర మండలి' సినిమా చాలా బాగా వచ్చింది. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు.'మిత్ర మండలి' ప్రయాణం నాకెంతో మెమరబుల్‌గా ఉంటుంది. ఈ మూవీతో నాకు మంచి మిత్ర బృందం దొరికింది. ఈ చిత్రం, అందులోని పాత్రలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. అక్టోబర్ 16న ఈ మూవీ రాబోతోంది. ఈ సినిమాతో మీ దీపావళి మరింత కలర్ ఫులర్‌గా మారుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు అనుదీప్ కేవీ, కళ్యాణ్ శంకర్, వివేక్ ఆత్రేయ, ఆదిత్య హాసన్ వంటి వారు సందడి చేశారు.



అనుపమ పరమేశ్వరన్

# ఆకట్టుకున్న 'మీసాలపిల్ల' లిరికల్ సాంగ్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు ఫస్ట్ సింగిల్ ప్రోమోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ వీడియో రికార్డ్ వ్యూస్‌ను సాధించింది, ఇప్పటికే లెక్కలేనన్ని ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ తో సంచలనం సృష్టించింది. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయిక. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పైసాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్‌బాక్స్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో కలిసిభారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను అర్చన గర్వంగా సమర్పిస్తు న్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మీసాల పిల్ల లిరికల్ వీడియో విడుదలైంది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ పవర్ ఫుల్ ఎలక్ట్రానిక్ బీట్స్, పంచ్ బాస్ లైన్స్, మెలోడీలతో అదిరిపోయింది. భాస్కరభట్ల సాహిత్యం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది. ఉదిత్ నారాయణ్ చాలాకాలం తర్వాత మెగాస్టార్ సినిమా కోసం పాడటా నికి తిరిగి రావడం బిగ్గెస్ట్ హైలైట్‌లలో ఒకటి. నోస్టాల్జిక్ వాయిస్ మరింత వైబ్ యాడ్ చేసింది. శ్వేతా మోహన్ వోకల్స్ మరింత బ్యూటీని యాడ్ చేసింది చిరంజీవి చార్మింగ్, స్టైలిష్ సూట్‌లో కనిపిస్తూ తన ట్రేడ్‌మార్క్ మెగా గ్రేస్‌ను స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్‌తో అదరగొట్టారు. విజయ్ పొలాకి అందించిన కొరియోగ్రఫీ ఫ్యాన్స్‌కు విజువల్ ట్రీట్‌లా మారింది. చిరంజీవి విన్టేజ్ డ్యాన్స్ స్టైల్ ప్రేక్షకులుని అద్భుతంగా అలరించ్చింది. నయనతార అందమైన చీరలో మెరిసింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ మ్యాజికల్‌గా వుంది. మ్యూజిక్ కంపోజిషన్, లిరిక్స్, కొరియోగ్రఫీ, లీడ్ పెయిర్ కెమిస్ట్రీ.. ఇవన్నీ కలిసి కలర్ ఫుల్ సెట్‌ల మధ్య అద్భుతమైన వైబ్ క్రియేట్ చేశాయి. మీసాల పిల్ల పాట ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా నిలుస్తోంది. 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రానికి స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సహ రచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు.మన శంకరవరప్రసాద్ గారు 2026లో సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానుంది.నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్. సాంకేతిక సిబ్బంది: రచన,దర్శకత్వం అనిల్ రావిపూడి నిర్మాతలు : సాహు గారపాటి , సుష్మిత కొణిదెల,బ్యానర్లు: షైన్ స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్,సమర్పణ : అర్చన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో,డీవోపీ : సమీర్ రెడ్డిప్రొడక్షన్ డిజైనర్, ఎ.ఎస్. ప్రకాష్ఎడిటర్ : తమ్మిరాజు, రైటర్స్ : ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఎస్ కృష్ణ,సూపర్‌వైజర్: నరేంద్ర లోగిసా, లైన్ ప్రొడ్యూసర్: నవీన్ గారపాటి,ఎడిషినల్ డైలాగ్స్ : అజ్జు ,మహంకాళి, తిరుమల నాగ్: చీఫ్ కోడైరెక్టర్: సత్యం బెల్లంకొండ: పిఆర్ఓ: వంశీశేఖర్,మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా .



# అర్థం తెలియక క్యూట్ అనుకుని వాడేశా 'తెలుసు కదా' సినిమా



'తెలుసు కదా' సినిమా ప్రమోషన్లలో నటి రాశీ ఖన్నా వివాదాస్పద వ్యాఖ్య .ఇంటర్వ్యూలో 'పిచ్చి ము....డ' అనే బూతు పదం వాడటంతో దుమారం సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కోవడంతో తాజాగా వివరణప్రముఖ కథానాయిక రాశీ ఖన్నా ఇటీవల చేసిన ఓ వ్యాఖ్య సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె వాడిన అభ్యంతరకర పదంపై పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరగడంతో, దీనిపై ఆమె తాజాగా వివరణ ఇచ్చారు. తాను ఆ పదాన్ని బూతు అని తెలియక వాడానని, అదొక క్యూట్ వర్డ్ అని భావించానని స్పష్టం చేశారు.సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా జంటగా నటించిన తాజా చిత్రం 'తెలుసు కదా'. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్రబృందం వరుస ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఈ క్రమంలో ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న రాశీ ఖన్నా, హీరో సిద్ధు గురించి మాట్లాడుతూ.. అతని కాన్ఫిడెన్స్ చూసి తానొక 'పిచ్చి ము..డ'లా చూస్తూ ఉండిపోయానని వ్యాఖ్యానించారు. ఈ వీడియో క్లిప్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో, నెటిజన్లు ఆమెపై విమర్శలు గుప్పించారు.ఈ వివాదంపై రాశీ ఖన్నా స్పందిస్తూ, నిజంగా అది ఒక బూతు పదమని నాకు తెలియదు. నేను దాన్ని ఓ అందమైన, క్యూట్ వర్డ్ అనుకున్నాను. అందుకే అలా అనేశాను. తర్వాత నా స్నేహితురాలు ఫోన్ చేసి దాని అసలు అర్థం చెప్పింది అనిచెప్పుకొచ్చారు. ఆమెకు మద్దతుగా హీరో సిద్ధు జొన్నలగడ్డ కూడా మాట్లాడారు. తమ సినిమాలో ఒక బొమ్మ పాత్ర ఈ పదాన్ని వాడుతుందని, రాశీకి దాని అసలు అర్థం తెలియదని, క్యూట్ వర్డ్ అనే భ్రమలోనే ఆమె మాట్లాడిందని ఆయన తెలిపారు. ఈ వివరణ తర్వాత కూడా కొందరు నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాగా, శ్రీనిధి శెట్టి మరో కీలక పాత్రలో నటిస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కబడ్డీ బ్యాక్ డ్రాప్‌లో 'బైసన్' ట్రైలర్



నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో, ప్రముఖదర్శకుడుపా రంజిత్ సమర్పణలో మారి సెల్వరాజ్ దర్శకు డుగా ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న చిత్రం బైసన్.ఈ చిత్రాన్ని అక్టోబర్ 24న జగదంబె ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో దగ్గుబాటి రానా రిలీజ్ చేసి టీమ్‌కుబెస్ట్‌విషెస్ అందించారు.1990 బ్యాక్ డ్రాప్ పీరియాడిక్ నేపథ్యంలో కబడ్డీ ఆట కథాంశంతో వచ్చిన ఈ ట్రైలర్‌రా అండ్ రస్టిక్‌గా ఇంట్రెస్టింగ్‌గా సాగింది. తమ గ్రామంలో ముందు కబడ్డీ పిచ్చి పుట్టాకే మనిషి పుడతాడు అని కాన్సెప్ట్‌ను తెలియజేసేలా ఉంది ట్రైలర్. ఓ వైపు ఆట కోసం తను కన్న కల, మరోవైపు తీరని పగతో పాటు తండ్రీ కొడుకుల రిలేషన్‌తో సాగిన ట్రైలర్ ఆకట్టుకుంది. అలాగే రాజకీయ పరమైన అంశాలు, కుటుంబాల ఎమోషన్ వంటి అన్నిరకాల ఎలిమెంట్స్‌తో కంప్లీట్ యాక్షన్ డ్రామాగా ట్రైలర్‌ను కట్ చేశారు. ఫస్ట్‌షాట్‌లో ఆంబోతు పురెను చూపించడం, చివరిలో అదే పురెను హీరో తండ్రి నీళ్లలో పడేయడం వంటి సీన్స్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేశాయి. ఒకప్పుడు తన కొడుకు కలలకు వ్యతిరేకంగా ఉన్న తండ్రి తర్వాత అతడిని విజయ శిఖరాలకు తీసుకెళ్లేలా ప్రోత్సహించే సీన్ హృదయానికి హత్తుకునేలా ఉంది. రియలిస్టిక్ విజువల్స్, అదిరిపోయే బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో పాటు హృదయన్ని హత్తుకునేలా ఉన్న ఎమోషన్ సీన్స్‌తో సాగిన ఈ ట్రైలర్ ధృవ్ కెరీర్లో మరో మైలు రాయిగా నిలుస్తుంది. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌తో లవ్ ట్రాక్ ఆకట్టుకుంది. మరో హీరోయిన్ గా రెజిషా విజయన్ ఇంపార్టెంట్ రోల్‌లో కనిపించింది. పశుపతి, కలైయరసన్, హరికృష్ణన్, అళగమ్ పెరుమాళ్, అరువి మదన్ ప్రధాన పాత్రలు పోషించారు. సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి నివాస్ కే ప్రసన్న సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు.ట్రైలర్ రిలీజ్ సందర్భంగా జగదాంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ మాట్లాడుతూ,"ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరంగా ఉంటూనే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ధృవ్ తనదైన యాక్షన్ పర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ సినిమాలకు తెలుగులో మంచి ఆదరణ దక్కుతుంది. అలాగే ఇప్పుడు కబడ్డీ బ్యాక్ గ్రౌండ్‌లో రాబోతున్న ఈ సినిమా కూడా తెలుగులో మంచి విజయాన్ని అందుకుంటుందని నమ్ముతున్నా. ఈ చిత్రాన్ని నాకు తెలుగులో విడుదల చేసే అవకాశాన్నిచ్చిన నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలకు ధన్యవాదాలు" అని అన్నారు.

# 'ఆర్యన్ 'అక్టోబరు 31న విడుదల



హీరోనితిన్ తండ్రి సుధాకర్‌రెడ్డి ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శ్రేష్ట్ మూవీస్ ద్వారా విడుదల చేయనున్నారు. అనేక బ్లాక్ బస్టర్లను అందించిన ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ బ్యానర్ మద్దతుతో ఈ చిత్రం తెలుగురాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది . శ్రేష్ట్ మూవీస్ గతంలో విక్రమ్, అమరన్, థగ్ లైఫ్ వంటి చిత్రాలను విడుదలచేశారు. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానసచౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు.విష్ణువిశాల్ ఫైర్ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. హరీష్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, గిబ్రాన్ సంగీతం, శాన్‌లోకేష్ ఎడిటర్. ట్రైలర్, ఆడియో లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్‌లు త్వరలో అనౌన్స్ చేస్తారు.తారాగణం : విష్ణు విశాల్, సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి,నిర్మాణం : విష్ణు విశాల్ (విష్ణు విశాల్ స్టూడియోస్), దర్శకత్వం: ప్రవీణ్ కె: నిర్మాతలు: శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణువిశాల్ తెలుగురిలీజ్: శ్రేష్ట్ మూవీస్‌డిఓపి: హరీష్ కన్నన్.సంగీతం : జిబ్రాన్.ఎడిటర్ :శాన్ లోకేష్. స్టంట్స్ స్టంట్ సిల్వా, పిసి స్టంట్స్ ప్రభు.ఎడిషల్ స్క్రీన్ ప్లే మను ఆనంద్. ప్రొడక్షన్ డిజైన్. ఎస్.జయచంద్రన్,కాస్ట్యూమ్ డిజైనర్, స్టైలిస్ట్ వినోద్, సుందర్, పిఆర్ఓ: వంశీఖకర్

# 'అరి' సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది

డైరెక్టర్ జయశంకర్



ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్‌వీ రెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మించిన సినిమా 'అరి' . లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటించారు. "పేపర్ బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.'అరి' సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి ప్రేక్షాకదరణతో మంచి వసూళ్లు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు వినోద్ వర్మ మాట్లాడుతూ మా "అరి' సినిమాకు ప్రేక్షకులు అందిస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. అరిషడ్వర్గాల నేపథ్యంలో జయశంకర్ సినిమా రూపొందించినప్పుడు ఇందులో ఏదో ఒక ఎమోషన్ ప్రేక్షకులకు తప్పకుండా కనెక్ట్ అవుతుందని నమ్మాను. మా నమ్మకాన్ని నిజం చేస్తూ ఆడియెన్స్ విజయాన్ని అందించారు. పేపర్ బాయ్ సినిమాలో అవకాశం ఇచ్చి నాకు గుర్తింపు తీసుకొచ్చిన దర్శకుడు జయశంకర్...ఈ చిత్రంలో లీడ్ రోల్ ఇచ్చి మరింతగా పేరుతెచ్చుకునేలా చేశారు. ఈ పాత్రలో నటిస్తున్నప్పుడు నా క్యారెక్టర్ కు న్యాయం చేస్తున్నానా లేదా అనేది మాత్రమే ఆలోచించాను. ఆ క్యారెక్టర్ ను బాగా ప్లే చేసేందుకు ప్రయత్నించాను. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో జయశంకర్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. సక్సెస్ ఫుల్ గా సినిమాను మన ముందుకు తీసుకొచ్చాను. నటన పట్ల నా ప్యాషన్ ను గుర్తించి మా పేరెంట్స్ ఎంకరేజ్ చేయడం వల్లే ఈ రోజు ఈ వేదిక మీద ఉండగలిగాను.'అరి' సినిమాను సక్సెస్ చేసిన ప్రేక్షకులకు, సపోర్ట్ చేసిన మీడియాకు థ్యాంక్స్. అన్నారు. దర్శకుడు జయశంకర్ మాట్లాడుతూ 'అరి' సినిమాను సక్సెస్ చేసిన ప్రేక్షకులకు, మంచి రివ్యూస్, రేటింగ్స్ ఇచ్చిన మీడియా వారికి థ్యాంక్స్. మూవీకి స్లోగా ఓపెనింగ్స్ వచ్చి పికప్ అవుతుందని ముందే అనుకున్నాం. అయితే రెండో రోజునే శ్రీకాంత్ అయ్యంగార్ ఇష్యూ వల్ల మా సినిమా పోస్టర్స్ ను థియేటర్స్ దగ్గర చించివేయడం చూసి బాధగా అనిపించింది. ఎంతో కష్టపడి చేసిన సినిమాకు ఇలా జరుగుతుందేంటని ఇబ్బందిపడ్డాం. ఆ తర్వాత ఆ వివాదం సద్దుమణిగింది. థర్డ్ డే నుంచి అరి సినిమా థియేటర్స్ లో ప్రేక్షకుల సందడి కనిపించింది. అరిషడ్వర్గాల గురించి ఎంతోమంది గొప్పవాళ్లు చెబుతూ వచ్చారు గానీ వాటికి పరిష్కారం చూపించలేదు. ఈ ఆలోచనతోనే అరి చిత్రాన్ని రూపొందించాను. నేను చూసిన సినిమాలు కొన్ని ఇలాంటి కాన్సెప్ట్ తో చిత్రాన్ని చేసేందుకు స్ఫూర్తినిచ్చాయి. ఈ సినిమా కథతో త్వరలోనే పుస్తకాన్ని తీసుకొస్తున్నాం. మా సినిమా ఇప్పుడే ఓటీటీలోకి రావడం లేదు.

# న్యాక్యారెక్టర్ షాకింగ్‌గా ఉంటుంది : హీరో



సిద్దు జొన్నల గడ్డ

మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్ ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యుజ్ బజ్ క్రియేట్ చేసింది. 'తెలుసు కదా' అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**నీరజ ఈ కథ ఎప్పుడు చెప్పారు?**

ఏడాదిన్నర క్రితమే చెప్పారు. నాకు చాలా నచ్చింది. చాలా ఎక్సైట్ అయ్యాను. అయితే క్యారెక్టరైజేషన్ మీద ఇంకా వర్క్ చేద్దాము అని చెప్పాను. టిల్లు స్క్వేర్ చేసిన తర్వాత అనుకుంటున్న సినిమా కాబట్టి క్యారెక్టరైజేషన్ స్ట్రాంగ్ గా వుండాలని భావించాం.

**తెలుసు కదాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా క్యారెక్టర్ చాలా స్ట్రాంగ్ గా ఉండబోతుంది. కచ్చితంగా ఆడియన్స్‌ని షాక్ చేస్తుందని నమ్ముతున్నాను.

**ఈ సినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉందని డైరెక్ట్ గా చెప్పారు మీరు ఒప్పుకోవడానికి కారణం కూడా అదేనా?**

అవునండి. తను చెప్పిన కథ లో ఒక యూనిక్ నెస్ ఉంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

విశ్వ, కృతి తో నాకు మంచి అనుబంధం ఉంది. నాకు చాలా ఫ్రీడం ఇస్తారు. దేనికి వెనకడుగు వేయరు. వారితో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అంతకుముందు మిస్టర్ బచ్చన్ లో కూడా చేశాను.

**హీరోయిన్స్ గురించి?**

శ్రీనిధి, రాశి క్యారెక్టర్స్ చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. సెకండ్ హాఫ్ లో ఒక సీన్లో రాశి ఆడియన్స్ ని పిచ్చి సర్ప్రైజ్ చేస్తుంది. క్యారెక్టర్స్ చాలా బాగుంటాయి. ఇద్దరికీ చాలా స్ట్రాంగ్ క్యారెట్స్ ఉన్నాయి.

**తెలుసు కదాకి సీక్వెల్ చేసే అవకాశం ఉందా?**

ఈ కథకైతే ముగింపు ఉంది. టిల్లుకి కూడా మేము సీక్వెల్ చేస్తామని ఎప్పుడు అనుకోలేదు.

# హురూన్ ఇండియా రిచ్ లిస్ట్‌లో తొలి స్థానం

టెక్నాలజీ, కార్పొరేట్ రంగాల్లో మహిళల సంఖ్య పెరగడమే కాదు.. ఉన్నత స్థానాల్లో తమ సత్తా చాటుతున్నారు. తాజాగా అరిస్టా నెట్వర్క్స్ సీఈవో జయశ్రీ ఉల్లాల్ భారతీయ సంపన్న ప్రొఫెషనల్ మేనేజర్లలో (హురూన్ ఇండియా రిచ్ లిస్ట్2025) తొలిస్థానంలో నిలిచారు. దీనితోపాటు దేశంలోని రిచెస్ట్ సెల్ఫ్‌మేడ్ విమెన్ ఆంత్రప్రెన్యూర్ల జాబితాలోనూ మొదటిస్థానం సంపాదించారు.




జయశ్రీ ఉల్లాల్... టెక్నాలజీ పరిశ్రమలో పెరుగుతోన్న మహిళాశక్తికి నిదర్శనం. విజయపథంలో దూసుకుపోతున్న సిలికాన్ వ్యాలీ నెట్ వర్కింగ్ కంపెనీల్లో అరిస్టా ఒకటి. ప్రపంచ సాంకేతికంగా బలమైనదిగా ఏర్పరచుకుందీ సంస్థ. అయితే, అరిస్టా నెట్వర్క్స్ కేవలం 5 శాతం వాటా ఉన్న జయశ్రీనే కంపెనీ వృద్ధికి కారణమంటే అతిశయోక్తి కాదు. జయశ్రీ లండన్‌లో జన్మించారు. ఆమె బాల్యమంతా న్యూఢిల్లీలో సాగింది. చిన్నప్పటి నుంచీ చురుకైన విద్యార్థిని. సైన్స్‌తో పాటు సమస్యపరిష్కారాల పట్ల ఎక్కువ ఆసక్తి ఉండేవారం స్కూలింగ్ పూర్తయ్యాక ఉన్నత చదువులకోసం అమెరికా వెళ్లారు. అక్కడే శాన్‌ఫ్రాన్సిస్కో స్టేట్ యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని, శాంటాక్లారా యూనివర్సిటీ మాస్టర్స్ పట్టాను అందుకున్నారు. చదువయ్యాక అమెరికన్ కంపెనీ ఫెయిర్ చైల్డ్ సెమీ కండక్టర్లో సీనియర్ టాజిక్ డెవలప్మెంట్ ఇంజినీర్‌గా జయశ్రీ ఉల్లాల్ తన కెరియర్ని ఆరంభించారు. తర్వాత అడ్వాన్స్డ్ మైక్రో డివైజెస్‌లో చేరారు. అక్కడ ఆమె ఐబీఎం హిటాచీల కోసం హైస్పీడ్ మెమరీ చిప్‌లను రూపొందించారు. ఆ తర్వాత మరికొన్ని సంస్థల్లోనూ పని చేశారు. ముఖ్యంగా అరిస్టా నెట్‌వర్క్స్‌లో చేరడానికి ముందు జయశ్రీ సిస్కోలో 15 ఏళ్లకు పైగా పనిచేశారు. ఈ సంస్థ పది బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించడంలో ఆమెదే ప్రధాన పాత్ర. ఇక్కడ డేటా సెంటర్ స్విచింగ్‌తో సహా పలు విభాగాలను పర్యవేక్షించారు.

**ఐపిఓకి తీసుకెళ్లి..** 2008లో అరిస్టా నెట్వర్క్స్ సీఈవో, ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారామె. అప్పట్లో అరిస్టా కఠినమైన పోటీని ఎదుర్కొంటున్న ఓ చిన్న కంపెనీ. సంస్థ ఉద్యోగుల సంఖ్య 50 మాత్రమే. లాభాలను చూసి తక్కువే అలాంటి సమయంలో తన విజనరీ లీడర్‌షిప్ సంస్థ పనితీర ఆ వాతావరణాన్ని మార్చేశారు. ఇంజినీరింగ్ బ్యాగ్రౌండ్, వ్యాపార చతురత, బృందస్ఫూర్తి, ఏ ఓపెన్ నెట్‌వర్కింగ్ ట్రెండ్‌లను స్వీకరించడం, వ్యూహాత్మక ఒప్పందాలు... రాష్ట్ర జయశ్రీ బలాలు. దీనికి తోడు క్లౌడ్ నెట్‌వర్కింగ్, డేటా సెంటర్ సొల్యూషన్స్ ఆవిడ దృష్టి సారించడంతో కంపెనీ వేగంగా అభివృద్ధి చెందింది. దాంతో 2014లో అరిస్టాను న్యూయార్క్ 5 ఎక్స్ఛేంజ్‌లో ఐపీఓకి తీసుకెళ్లగలిగారు. అది జయశ్రీ కెరియర్‌లో అతి పెద్ద మైలురాయిగా నిలిచింది. అంతేనా, 2024 నాటికి అరిస్టాను 7బిలియన్ కంపెనీగా మార్చడంలోనూ కీలకపాత్ర పోషించారు. తాజాగా హురూన్ ఇండియా రిచ్లాస్ట్ 2025 ప్రకారం జయశ్రీ ఉల్లాత్ నికర విలువ రూ.50,170 కోట్లు. ఈ సంపదతో ఆమె అత్యంత సంపన్న ఇండియన్ ప్రొఫెషన్ మేనేజర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ జాబితాలో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల నెట్‌వర్త్ రూ.9,770 కోట్లు కాగా 7వ స్థానంలో ఉన్న సుందర్ పిచాయ్ నికర విలువ రూ.5 కోట్లు మాత్రమే. దీనితో పాటు రిచెస్ట్ సెల్ఫ్‌మేడ్ విమెన్ ఆంత్రప్రెన్యూర్ల జాబితాలోనూ మొదటిస్థానం సంపాదించారు. ఈ విజయాలతో జయశ్రీ టెక్నాలజీ పరిశ్రమలో మహిళాశక్తి చిహ్నంగా మారారు. ఇదంతా స్వయంకృషితోనే సాధించగలిగారు. ఈ ప్రయత్నమే... ఫోర్బ్స్ ఫార్చ్యూన్, హురూన్ వంటి సంస్థలు గుర్తించే లానూ చేసింది. జయశీ వెంచర్ క్యాపిటలిస్ట్ విజయ్ ఉల్లాల్‌ను పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు. □

# నేర్చుకునే తత్వం ఉంటే ఉన్నత స్థాయికి..

నేటి మహిళలు ఉద్యోగంలో చేరినప్పటి నుంచే ఎప్పుడు మానేద్దామా అని ఆలోచిస్తున్నారు. కానీ అది సరికాదు. సమన్వయం చేసుకునే ఓపిక, నేర్చుకునే తత్వం ఉంటే ఎవరైనా ఉన్నతస్థాయికి చేరుకుంటారు. అందుకు తానే ఉదాహరణ అంటారు డాక్టర్ శ్రీదేవి దేవిరెడ్డి. ఇండో అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఎసిసి) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ఐ చైర్పర్సన్ అయ్యారీమె. ఆ హోదాను దక్కించుకున్న తొలి మహిళ కూడా. ఆమె గుర్చి తెలుసుకుందాం..




. నేను పుట్టి, హైదరాబాద్‌లో పెరిగింది. నాన్న ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి, తమ్ముడితో సమానంగా నన్ను ప్రోత్సహించేవారు. నన్ను డాక్టర్ చేయాలని అమ్మానాన్నల కోరిక. కానీ మెడిసిన్లో సీటు రాలేదు. అందుకని పీహెచ్ చేసి డాక్టరేట్ సంపాదించా. అలా వాళ్ల కోరిక తీర్చా. చదువు పూర్తయ్యి ఉద్యోగంలో చేరినా ఐఐఎంకోజికోడ్‌లో స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ చేశా. నా జీవితంలో కీలక మలుపు మాత్రం చెవనింగ్ రిసెర్చ్ ఇన్నోవేషన్ ఫెలోషిపనకు ఎంపికవ్వడం. దేశం నుంచి ఎంపికైన 9మందిలో నేనొకర్ని. దీనిద్వారా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో కోర్సు చేశాను. కుటుంబ బాధ్యత నిర్వర్తిస్తూనే... మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నన్ను నేను అప్డేట్ చేసుకోవాలంటే తపనతో చదవడం ఓ వ్యసనంలా మార్చుకున్నా. ఇప్పటికీ కొనసాగుతున్నా. అదే నా బలం. వరంగల్‌లో ఉద్యోగం చేస్తున్నప్పుడు మహిళా వ్యవస్థాపకు లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అంకుర సంస్థలతో పనిచేశా. అప్పుడే స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల కోసం పనిచేస్తున్న ఐఎసిసి నన్ను ఆకర్షించింది. తొలుత వాలంటీర్‌గా చేరా. నా ఆలోచనలను గమనించిన అప్పటి చైర్మన్ ప్రోత్సాహంతో సభ్యురాలిగా చేరి, అంచెలంచెలుగా ఎదిగా. చైర్‌పర్సన్‌గా ఎంపికయ్యా. ఈ విభాగం 1983లో ఏర్పడిన నాటి నుంచి ఎంపికైన తొలి మహిళా చైర్‌పర్సన్‌ని నేను. 2019లో కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవార్డునీ అందుకున్నా.

**విరామం తీసుకున్నా...**
మహిళల్లో ఎంతో శక్తి ఉంది. ఆలోచనలూ బోలెడు. కానీ, ఇంటిని నిర్వహించడంలోనే తపన శక్తియుక్తులంతా వినియోగిస్తున్నారు. నేనెక్కడ సదస్సులకు వెళ్లినా యువతులే కనిపిస్తూ మధ్యవయసు మహిళలు ఒకరిద్దరే ఉంటారు. అంటే, పెళ్లి, పిల్లలు, కుటుంబం... ఇలా అంశాలు ఒక వయసు వారిని ఉద్యోగం, వ్యాపారం చేయనీయకుండా ఆపేస్తున్నాయనే కదా ధోరణి మారాలి. పురుషాధిక్యత ఎక్కువ, మాకు అవకాశాలుండవు అని అమ్మాయిలూ వెనకడుగేస్తుంటారు. అవకాశాలు ఎప్పుడూ ఉంటాయి. ఒకప్పటితో ఇంకా పెరిగా ఐఏసీసీ చైర్పర్సన్ నేను పెట్టుకున్న లక్ష్యమూ అదే! మహిళా ఆంత్రప్రెన్యూర్లను ప్రోత్సహించడానికి! అయితే ఇల్లు. పిల్లలంటూ ఇంట్లోనే ఉండిపోవద్దు. మీ గురించీ ఆలోచించుకోండి. విరామం తీసుకున్నా... మీ 2.0 వెర్షన్‌తో మళ్లీ ప్రయత్నించండి. ఈ సమయంలో రోజులో కొద్దిసేపైనా కేటాయించుకుని మరీ నైపుణ్యాలను పెంచుకోవాలి. కంఫర్ట్ జోన్‌లోకి వెళ్లొద్దు. త్యాగాలు చేయడం మంచిదే. కానీ, అవి మనల్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లేలా ఉన్నా కొందుకు లాగేలా కాదు. నేను సెమీకండక్టర్ సంస్థ ఏఎస్ఐపీ టెక్నాలజీస్ మానవ వన విభాగాన్ని నడిపిస్తున్నా. ఈ సందర్భంగా మరో విషయమూ చెప్పాలి... నన్ను పైకి రానీయడం లేదనే ఆలోచన ఎప్పుడూ సరికాదు. ఇప్పటి, భవిష్యత్తుకు తగ్గ నైపుణ్యాలుంటే ఎవరూ అడ్డురారు. ఆ విధంగా మిమ్మల్ని సిద్ధం చేసుకోండి. నా విజయం వెనక మా నాన్న స్ఫూర్తి, తమ్ముడి కేరింగ్, నేను పనిచేసిన సంస్థల యజమానుల ప్రోత్సాహం ఉందని గర్వంగా చెబుతాను. □

# మన శరీరం మాట వినదు!

**చాలాసార్లు మనసు మాట విన్నట్టుగా, మనం శరీరం మాట వినం కదా!** అందుకే, లేనిపోని ఆనారోగ్యాలు... పుట్టినరోజు, పెళ్లిరోజుల్లాంటి వేడుకలప్పుడు చికెన్, మటన్, తింటారు చాలామంది. ఇక కేకులు, చిప్స్, చాక్లెట్ల ఇష్టపడని అమ్మాయిలు ఉండరేమో! అంతేనా, సందర్భంతో పనిలేకుండా ఎప్పుడంటే అప్పుడు వాటిని తినే అలవాటూ ఇప్పుడు పెరిగిపోయింది. ఇదే ఇప్పుడు చాలామందిలో అలర్జీలకు. ఈ పదార్థాలలో ఉండే



హిస్టామిన్ అనే సాయనం... ఆకలి మందగించడం, తల తిరగడం, మూడ్ స్వింగ్స్... లాంటి వాటికి కారణం అవుతోంది. అంతేకాదు, హిస్టామిన్ పాళ్లు అధికంగా ఉన్న ఆహారం తినడం వల్ల దోమలు ఎక్కువగా కుట్టడం, నిద్రలేమి, భావోద్వేగాల్లో మార్పులూ వస్తాయట. నెలసరిలో అధిక రక్తస్రావానికీ, పిల్లల్లో పొత్తికడుపు నొప్పి, విపరీతమైన జలుబు, దగ్గులకూ ఇది కారణమవుతుందట. ఒక్కోసారి హృద్రోగాలు వచ్చే ముప్పు ఉంటుందట. శుద్ధి చేసిన మాంసం, చాకొలెట్స్, నూనెలో వేయించిన పదార్థాల వల్లే కాదు, ఆల్కహాల్, ఎక్కువ రోజులు నిల్వ ఉన్న చీజ్, వంకాయ, కొన్ని రకాల పుల్లని పండ్లు, డ్రైఫ్రూట్స్, పప్పులు.. లాంటివీ అలవాట్లు కలిగించవచ్చు. అందుకే, ఏయే ఆహారపదార్థాలు తింటే పడడం లేదో గమనించుకోవాలి. శరీరం ఇచ్చే సూచనలను అర్థంచేసుకోవాలి అంటున్నారు నిపుణులు.

**ఎలా తినాలంటే...** కేకులు, బిస్కెట్లు లాంటి బేకింగ్ పదార్థాల తయారీలో తాజా గుడ్లను మాత్రమే వాడాలి. ఆల్కమ్ బేకింగ్ పౌడర్, నిల్వ వస్తువులు ఉండే పదార్థాలను వాడకూడదు. రెడీమేడ్ ప్యాకెట్లు బదులుగా తాజావి వాడడం మంచిది. ప్యాకింగ్ చేసిన బంగాళదుంప చిప్స్ లాంటివి. తినొద్దు. దీర్ఘకాలంపాటు పులియబెట్టే పదార్థాలైన చీజ్, సోయాసాస్... వంటివాటిల్లో హిస్టామిన్ శాతం ఎక్కువ. కాబట్టి, పూర్తిగా దూరంగా ఉండాలి. అలాగే మాంసాన్ని గ్రిల్ చేయడం కన్నా ఉడికించుకుని తింటే మేలు.

**అవకాడో, డ్రైఫ్రూట్స్...** లాంటివి పడనప్పుడు మిల్లెట్స్, బియ్యం, క్వినోవా, సాల్మన్ చేప లాంటివి తినొచ్చని సూచిస్తున్నారు పోషకాహార నిపుణులు. □

# ఇల్లు సర్ది చూడు !

పండగల సీజన్‌లో అందరి ముందు ఒకటే సవాలు.. ఇల్లు సర్దుకోవడం. ఏళ్లుగా తిరగేసిన పుస్తకాలు, వాడకుండా పడేసిన ఛార్జర్లు, ఎప్పటికీ చూడని డీవీడీలూ సీడీలూ, ఉపయోగంలో వంట పాత్రలు, వాడడానికి వీలులేక దాచిన బట్టలు.. ఇంటినిండా ఇలాంటివెన్నో. ఇల్లు కట్టి చూడు... అనే సామెతను ఇప్పుడు ఇల్లు సర్ది చూడు మార్చాలేమో! మరి దీనికి పరిష్కారం లేదా? అంటే ఎందుకు లేదు! తారలుగా వస్తున్న పాత వస్తువులకు తోడు అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా కొనే వాటితో ఇల్లు గోడౌన్‌లా మారిపోతుంది. స్టోర్ రూమ్‌లోనే కాదు అల్మరాల్లో, కిచెన్ సొరుగుల్లో, బాల్కనీలో మంచం కిందా... ఎక్కడ చూసినా వాడకుండా దాచిన వస్తువులే! ఈ గందరగోళానికి కారణం మనమే. చాలా వస్తువుల్ని ఎప్పుడైనా అవసరం పడతాయనే ఉద్దేశంతో కొంటుంటాం. కానీ ఏళ్ల పాటు ఆరోజు రానే రాదు. డబ్బు పెట్టి కొన్నాం కదా అని వాటిని పడేయడానికి మనసొప్పదు. ఇవి కాకుండా పాత బట్టలు, వినియోగించ లేని పిల్లల గ్యాడ్జెట్స్, బొమ్మలు, అలంకార వస్తువులు... ఎన్నెన్నో! ఎంత డబ్బు పెట్టి కొన్నా, అవి కొంత కాలం తర్వాత ఉపయోగపడవు. పండగలప్పుడు ఇల్లు సర్దుతామా.... ఎంత చెత్త ఉందో అప్పుడు గుర్తిస్తాం! కానీ ఏవి చేయాలో ఓ పట్టాన తేల్చుకోలేం. మనం వస్తువులకు యజమానులం తప్ప బానిసలం కాదని గుర్తించుకుంటే మీ పని తేలిగ్గా పూర్తవుతుంది.



**జపనీస్ పద్ధతిలో...** ఇల్లు సర్దుకోవడం గురించి జపాన్‌కు చెందిన ఆర్గనైజింగ్ కన్సల్టెంట్ మారీ కండో రూపొందించిన కానర్‌బారీ విధానంకొన్ని సూచనలు చేస్తుంది. ఈమె స్ఫూర్తితో మనదేశం అలాంటి సంస్థలు అనేకం వచ్చాయి కూడా. కాన్‌మారీ ఏం చెబుతోందంటే..

- ఇంటి సర్దే ముందు, ఎలా ఉంటే బావుంటుందనుకుంటునాన ఊహించుకోవాలి. రోజూ ఎక్కడ,ఎంత సమయం గడపాలనుకుంటున్నారో నిర్ణయించుకోవాలి.
- కొన్నింటి విషయంలో ఉంచకాలా, పడేయాలా అనే అనుమానం ఉంటుంది. దీన్ని అధిగమించడానికి 'కాన్సెప్ట్ ఆఫ్ స్పార్కింగ్ జాయ్‌ను పాటించండి. వస్తువుని పట్టుకోగానే మనసుకి హాయి అనిపిస్తే వాటిని ఉంచాలట. అవి జ్ఞాపకాలు, అనుబంధాలకు సంబంధించాలి. అలా చేస్తే ఇల్లు సర్దడం సులభమే కాదు, తేలిక కూడా. వస్తువుని వాడాక తిరిగి తీసిన చోటే పెట్టేస్తారు.
- పుస్తకాలు ఇతర వసవ్తువుల్ని అరల్లో నిలువుగా పెడితే గుర్తించడం తేలికట. దుస్తుల్నీ వీలైతే హ్యాంగర్లకు వేలాడదీయండి. ఎంపిక సులభమవుతుంది.
- స్టేషనరీ, మందులు, పిల్లల బొమ్మలు.. తదితరాల కోసం ప్రత్యేక పెట్టెలు ఉంచితే.. వాడాక తిరిగి అందులోనే సులువుగా పెట్టేయొచ్చు.
- ఇక, పడేసే వాటిని కృతజ్ఞతా భావంతో పడేయాలట. ఆ వస్తువు ఉండటంవల్ల ఎలా మేలు జరిగింతో గుర్తుచేసుకోవాలట. అప్పుడు మనసు తేలిక పడుతుంది.

**ఇవీ గుర్తుపెట్టుకోండి...**

- ఇల్లు తరచూ సర్దలేకపోవడానికి మరో కారణం.. అది ఒక్క రోజులో అయ్యే పని కాదని... నిజమే కానీ, వాయిదా పరిష్కారం కాదు! అందుకని వంటగది, హాల్, బెడ్రూమ్, స్టోర్‌రూమ్, బాల్కనీ.. ఇలా విభజించుకుని రోజుకొకటి సర్దుకుంటే వారంలో పూర్తయిపోతుంది.
- బయటకు కనిపించని ఫ్రిజ్ లోపల దృష్టి పెట్టండి. ముందుగా డిఫ్రాస్ట్ చేసి వేడి సబ్బునీళ్లు, వెనిగర్ కలిసిన ద్రావణంతో శుభ్రం చేయాలి.
- సోఫా, మంచం, కిటికీలూ, అద్దాలూ.. ఇలా ఇంట్లో ప్రతిదానిపైనా దృష్టి పెడితే మీ ఇల్లు అద్దంలా మెరిసిపోతుంది.

**హోర్డింగ్ డిజార్డర్:** క్రితంసారి ఆఫర్లకి కొన్న వస్తువులను తెరవనైనా తెరవండి. పండగ ఆఫర్ చేస్తారు అనగానే ఇంకేవో కొనేస్తారు. కొనాలన్న తపన నుంచి.. ఎంత చెప్పినా బయటపడింది. దీన్నే హోర్డింగ్ డిజార్డర్ చెబుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ. మన దగ్గర అన్నీ ఉండాలి..“ అనే ఆలోచనే దీనికి కారణం.. అవసరానికి ఇష్టానికి మధ్య సమన్వయం లోపించి అనవసరమైన వస్తువులు కొనడమే ఈ డిజార్డర్ హోర్డింగ్ డిజార్డర్‌తో డిప్రెషన్, డెమెన్షియా లాంటి సమస్యలు వస్తాయట డిజిటల్ హోర్డింగ్ మరో కొత్త సమస్య డిజిటల్ పుస్తకాలు, సినిమాలూ, ఫొటోల్ని ఫోన్లూ, హార్డ్ డ్రైవ్లూ, డిస్కుల్లో పెడతారు. . వాటిని చూసేందుకు సమయమే ఉండదు. □

# పిల్లల ప్రవర్తన బాలేదా ?

అఖిల తన ఎనిమిదేళ్ల కొడుకుని స్నేహితులు, బంధువుల దగ్గరకు తీసుకెళ్లినప్పుడు తల్లిని కొట్టడం, అవమానంగా మాట్లాడటం జరిగింది. ఇంటికెవ్వైనా వచ్చినప్పుడూ అంతే అసహజంగా ఉంటాడు. తోటిపిల్లలతోనూ పేచీలే. అయితే, మిగిలిన సమయాల్లో సాధారణంగానే వాళ్ల ఏకాగ్రతను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తే అసంతృప్తికి దారితీస్తాయి. ఇవన్నీ తీవ్ర ఒత్తిడిగా మారి వాళ్ల ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది.



**ప్రేమతో సాధించాలి...**
పిల్లలకెప్పుడూ తల్లిదండ్రులు ఓ భరోసాగా నిలబడాలి. తమ సమస్యకు పెద్దవాళ్లవద్ద పరిష్కారం దొరుకుతుందనే నమ్మకాన్ని కలిగించాలి. వాళ్లలో దూకుడు కనిపించినప్పుడు అది వారి ఒత్తిడిగా గుర్తించాలి. వారికిష్టమైన రంగాన్ని అభిరుచిగా పరిచయం చేసి అందులోకి అడుగుపెట్టేలా ప్రోత్సహించాలి. అందులో విజయాలు సాధించడం మొదలు పెడతారు. అలాగే ఇతర పిల్లలతో పోల్చకూడదు. వాళ్లలో ప్రత్యేకతలను గుర్తించి ప్రశంసిస్తే చాలు, ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తారు. అతిగా బావోద్వేగాలను ప్రదర్శించకుండా నిబ్బరంగా ముందుకు నడుస్తారు. □

# శిరోజాల తీరు మారుతుందా?

గర్భధారణ... అమ్మాయిల జీవితంలో అత్యంత కీలక దశ. ఆ సమయంలో శరీరంలో రకరకాల సహజ మార్పులు జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడమూ అందులో భాగమే. ఈ పెరిగిన జుట్టు ప్రసవ నంతరం ఊడిపోవడమూ అంతే సహజం. దీంతోపాటు కొందరిలో జుట్టు టెక్చర్ కూడా మారుతుంటుంది. పొడిబారి, చివర్లు చిట్లినట్లు అవుతుంది. అంతకుముందు ఉన్నదానికి భిన్నంగా స్ట్రెయిట్ కావడం లేదా ఉంగరాలు తిరగడం జరగొచ్చు. ఇది చూసి కొత్త తల్లులు తీవ్రంగా ఆందోళన చెందుతుంటారు. అందుకే అసలెందుకలా అవుతుందో తెలుసుకుందాం... ప్రెగ్నెన్సీ సమయంలో ఈస్ట్రోజన్ స్థాయులు పెరగడంతో వెంట్రుకలు మందంగా, పొడవుగా పెరుగుతాయి. బిడ్డ పుట్టాక ఈ స్థాయులు తిరిగి సాధారణ స్థితికి రావడంతో జుట్టూ రాలిపోతుంది. ఈ హార్మోన్ల హెచ్చుతగ్గులు వెంట్రుకల కుదుళ్లనీ కూడా ప్రభావితం చేస్తాయి. దాంతో మాడు జిడ్డుగా లేదా పొడిబారుతుంది. కొత్తగా వచ్చే వెంట్రుకలూ భిన్న ఆకారాన్ని సంతరించుకోవచ్చు. స్ట్రెయిటెయిర్ రింగులు తిరగొచ్చు. కర్లీ హెయిర్ స్ట్రెయిట్ కావొచ్చు. బిడ్డ పెంపకంలో పడి సరైన ఆహారం తీసుకోరు. నిద్రలేమి, అలసట చోటుచేసుకుంటాయి. దాంతో ఐరన్, బయోటిన్, జింక్... వంటి పోషకాలు లోపించడంతో పొడిగా... శిరోజాలు బారడం, చిట్లినట్లు అవడం లేదా జిడ్డుగా మారడం జరుగుతుంది. బిడ్డ పుట్టిన ఆరు నుంచి పన్నెండు నెలలకి హార్మోన్లు యథాస్థితికి రావడంతో తిరిగి శిరోజాలు ఆరోగ్యంగా పెరుగుతాయి. కాబట్టి అప్పటివరకూ ఓపికగా ఉండాలి. సమతులాహారంపై దృష్టి పెట్టాలి. అంతేతప్ప, ఒత్తిడికి లోనై రసాయనాలతో కూడిన షాంపూలూ నూనెలూ ప్రయత్నించి సమస్యను మరింత క్లిష్టం చేసుకోకూడదు. ప్రసవనంతర జుట్టు సంరక్షణ కోసం రూపొందించిన సల్ఫేట్ రహిత షాంపూల్నీ, రైస్ ప్రొటీన్, గ్లిజరిన్, సహజ నూనెలు ఎక్కువగా ఉన్న తేమపూరిత కండిషనర్లని ప్రయత్నించవచ్చు. తలస్నానం చేశాక చివరలో చల్లనినీటితో శుభ్రం చేయడం వల్ల సమస్య కొంత తగ్గుతుంది. వెడల్పాటి దంతాలున్న దువ్వెనతో మృదువుగా చిక్కులు తీయాలి. వేడిని కలిగించే స్ట్రెయిట్నర్లకి దూరంగా ఉండాలి. ఈ జాగ్రత్తలు పాటిస్తే మళ్లీ మీ సహజమైన శిరోజాల్ని సొంతం చేసుకోవచ్చు. లేదూ సమస్య మరీ ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించండి. □



# ధర్మమార్గంలోనే ధన్యత

మనం సమగ్రంగా రూపొందించడానికి చేకూర్చుకునే సంపద శీలం. లోకంలో మనుషులు రెండు రకాల స్వభావాలను కలిగి ఉంటారు. సద్గుణాలతో దైవలక్షణాలు కలవారు కొందరైతే, చెడు లక్షణాలతో అసుర ప్రవృత్తి కలవారు మరికొందరు. గీతలో శ్రీకృష్ణభగవానుడు శీల స్వభావాలను గురించి స్పష్టంగా ప్రవచించాడు.



నిర్భయత్వం, ఇంద్రియనిగ్రహం, అంతఃకరణశుద్ధి, సత్యభాషణం, అహింస, త్యాగం, క్షమ, ధైర్యం వంటి సద్గుణాలే దైవీసంపద, కపటం, దర్పం, పౌరుషం, కామం, క్రోధం వంటి లక్షణాలు రాక్షస సంపత్తి. వీరు విషయభోగాలే సుఖమని భావిస్తున్నారు. లౌకికవాంఛలను నెరవేర్చుకునేందుకు ఇతరులకు ఎంత హాని చేసేందుకైనా వెనకాడరు. పరుల సొమ్మును ఆశించటం, పరకాంతావ్యామోహం, ఒకరిని దూషించడం, హింసించడం వంటి లక్షణాలు ఉన్నవారి గురించి ఆదిశంకరాచార్యులు శారీరక అందాలు మాంసపుముద్దలు మాత్రమే. వాటిని చూసి మోహావేశా లెందుకు? ఆత్మాలోకనం ముఖ్యం. యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోకూడదు.. అంటూ తేటతెల్లంగా వివరించారు. సద్గుణ సంపన్నులైన సజ్జనులను గురించి సుభాషితకర్త భర్తృహరి ఖిఇతరులు తమను నిందించినా, ప్రశంసలు కురిపించినా, సంపదలు ఉన్నా. పోయినా, ఏది దక్కినా, అన్నీ చేజారినా.. నీతికోవిదులైనవారు ధర్మమార్గాన్ని మాత్రం ఎన్నడూ వదలరు అంటూ స్పష్టం చేశాడు. సంపదలు గనుక పోతే ఏమీ నష్టం లేదు. ఆరోగ్యం పోతే కొంత చేజారినట్టు. అదే శీలం పోతే మట్టుకు సర్వం కోల్పోయినట్లు.. అంటూ ఆంగ్లంలో వానుడి ఉంది. కనుక సౌశీల్యం అనేది దేశంతో, కాలంతో సంబంధం లేకుండా ఎక్కడైనా, ఎవరికైనా చాలా ముఖ్యమైంది. కనుక ధర్మమార్గంలో నడిచి ధన్యులమవుదాం. □

ఆధ్యాత్మికం

# అపోహ.. ఆహారం



ఆహారానికి సంబంధించి మనలో కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. కానీ వాటిలో అధికశాతం దూరంగా ఉండేవే కొన్ని అపోహలు, నిజాలు చూద్దామా.. కేవలం బియ్యం తినడం వల్ల బరువు పెరుగుతారని చాలామంది అనుకుంటారు. అందుకే రాత్రుళ్ల అన్నం బదులు చపాతీ తింటారు. నిజానికి ఆ చపాతీలోనూ దాదాపుగా అన్నానికి సమానమైన కెలోరీలు, శక్తి. అల్పాహారం తినకపోవడం వల్ల బరువు తగ్గుతారనేది కేవలం అపోహ.. నిజానికి అలా చేస్తే శరీరంలో జీవక్రియ వేగం తగ్గిపోతుంది. టిఫిన్ అస్సలు అశ్రద్ధ చేయకూడదు. నిజానికి మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి అవి తీసుకుంటే జీర్ణక్రియ కాస్త ఆలస్యమవుతుంది. ఆకలి మందగించి తక్కువ తినాలి అనిపిస్తుంది. అంతేతప్ప మిల్లెట్స్ తింటే బరువు తగ్గడం గ్యారెంటీ అని ఏం లేదు. పెరుగు, నెయ్యి వంటి పదార్థాలు శరీరానికి మంచి శక్తిని ఇస్తాయి. కానీ పెరుగు తింటే బరువు పెరుగుతారని చాలామంది అనుకుంటారు. వాస్తవానికి పెరుగు తింటే బరువు తగ్గుతారు ఎందుకంటే అందులో కెలోరీలు చాలా తక్కువగా ఉంటాయి. నిమ్మరసం తాగితే కొవ్వు కరిగిపోతుందనేది చాలా పెద్ద అపోహ. అసలు నిమ్మరసానికి కొవ్వుకి సంబంధం లేదు. □




# రెండో టెస్ట్‌లో భారత్ ఘన విజయం

## 2-0తో వెస్టిండీస్‌పై క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో టీమ్ఇండియా ఘన విజయం సాధించి, సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఐదో రోజు మంగళవారం 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఆటను ప్రారంభించిన భారత్ మరో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. కేఎల్ రాహుల్ (58 నాటౌట్; 108 బంతుల్లో ఓవర్‌నైట్ స్కోరు 25) అద్భుత హాఫ్ సెంచరీతో, సాయి సుదర్శన్ (39; 76 బంతుల్లో-ఓవర్‌నైట్ స్కోరు 30) మంచి భాగస్వామ్యాన్ని అందించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (13) త్వరగానే వెనుదిరగ్గా, యశస్వి జైస్వాల్ (8) నాలుగో రోజు ఔటయ్యాడు. ఇక విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ రెండు, జోమెల్ వారికన్ ఒక వికెట్ తీశారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా 518 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ జైస్వాల్ (175), గిల్ (129) సూపర్ సెంచరీలతో రాణించగా, జైస్వాల్ రనౌట్‌గా పెవిలియన్ చేరాడు. సాయి సుదర్శన్ (87), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) ఆకట్టుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ 3, రోస్టన్ ఛేజ్ 1 వికెట్ పడగొట్టారు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండిస్‌ను బౌలర్లు ముప్పు తిప్పలు పెట్టారు. కుల్‌దీప్ యాదవ్ (5/82), రవీంద్ర జడేజా (3/46) చెలరేగడంతో విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకే ఆలౌటై, ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కరేబియన్ జట్టు పోరాటాన్ని చూపించింది. జాన్ కాంప్‌బెల్ (115), షై హోప్ (103) సెంచరీలతో మెరిశారు. జస్టిన్ గ్రీవ్స్ (50 నాటౌట్), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) కూడా రాణించడంతో విండీస్ 390 పరుగులకే ఆలౌటైంది. ఇలా బ్యాట్స్‌మెన్, బౌలర్లు సమన్వయంగా రాణించడంతో టీమ్ఇండియా మరోసారి క్లీన్‌స్వీప్‌తో సిరీస్‌ను సొంతం చేసుకుంది.



### టేబుల్ టెన్నిస్‌లో..

# భారత్ నిష్క్రమణ

## సింగపూర్ చేతిలో దారుణ ఓటమి

**న్యూఢిల్లీ:** సింగపూర్ చేతిలో దారుణ ఓటమి తర్వాత ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2025 నుండి భారత్ నిష్క్రమించింది. భారత్ మహిళల, పురుషుల జట్లు రెండూ క్వార్టర్ ఫైనల్ దశలోనే ఓడిపోయాయి. భువనేశ్వర్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో నాల్గవ సీడ్‌గా నిలిచిన మహిళల జట్టు సింగపూర్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయింది. ఫలితంగా పతకంపై భారత ఆశలు తొలగిపోయాయి. స్టార్ ప్యాడ్లర్ మానికా బాత్రా ఫామ్‌లో లేనట్లు కనిపించి, తన కంటే వంద స్థానాల కంటే తక్కువ ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థి చేతిలో ఓడిపోయింది. తన మ్యాచ్‌లో 2-1తో ఆధిక్యంలో ఉన్న దియా చిటాలే, నిర్ణయాత్మక క్షణాల్లో సద్వినియోగం చేసుకోలేకపోయింది. యశస్విని ఘోర్పడే భారత్‌ను పోటీలో నిలబెట్టడానికి తీవ్రంగా పోరాడినా, చివరికి సింగపూర్ విజయం సాధించి సెమీఫైనల్లో చోటు దక్కించుకోలేకపోయింది. మరో మహిళల యాక్షన్‌లో, టాప్‌సీడ్ చైనా ఒక గంటలోపు థాయిలాండ్‌ను 3-0తో ఓడించింది, వాంగ్ మాన్యు, సన్ యింగ్షా మరియు కుయ్ మాన్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఇక పురుషుల క్వార్టర్ ఫైనల్స్‌లో ఇరాన్‌కు చెందిన 15 ఏళ్ల బెన్యామిన్ ఫరాజీ ప్రపంచ నంబర్ 2 చైనాకు చెందిన లిన్ షిడాంగ్‌ను 3-2తో ఓడించాడు.







### సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో..

# 'కాస్ట్లీ స్టార్ల'కు రెడ్ కార్డ్

## టీమ్ నుండి నలుగురు ఔట్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 వేలానికి ముందుగా సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ లే ఆఫ్స్ మొదలు పెట్టేంది. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ అద్భుతమైన ఆటతీరు కనబరిచినా ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ వంటి అద్భుతమైన టాప్ ఆర్డర్ ఉన్నప్పటికీ, వారు తమ మొదటి ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు ఓడిపోయారు. చివర్లో చెలరేగినా ప్లేఆఫ్స్ చేరుకోలేకపోయారు. కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సహా అట్టిపెట్టుకున్న ఐదుగురు ఆటగాళ్లపై సన్‌రైజర్స్ రూ.75 కోట్లు ఖర్చు చేసింది. కానీ టోర్నమెంట్‌లో విజయవంతం కాలేకపోయింది. దీంతో వచ్చే ఐపీఎల్ వేలానికి గాను అట్టిపెట్టుకునే గడువు నవంబర్ 15 వరకు ఉండటంతో పేలవ ప్రదర్శన చేసిన ప్లేయర్స్‌ను పక్కనపెట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఈ వేలానికి ముందు మహ్మద్ షమీని వదిలేసే ఛాన్స్ ఉంది. గత సీజన్‌లో రూ.10 కోట్లకు కొనుగోలు చేసిన ఈ ప్లేయర్ 9 మ్యాచ్‌ల్లో 11.23 ఎకానమీ రేటుతో కేవలం 6 వికెట్లు మాత్రమే తీశాడు. ఫాంలేమి, గాయాల బెడద కారణంగా అతడికి వెచ్చించిన సొమ్ము భారీగా ఉంది కాబట్టి రిలీజ్ చేసి వేలంలో మళ్లీ తక్కువ ధరకు కొనే ఛాన్స్ ఉంది. ఇక ముంబై ఇండియన్స్ మాజీ ఓపెనర్ ఇషాన్ కిషన్‌ను గత మెగా వేలంలో రూ.11.25 కోట్లకు కొనుగోలు చేసింది. కిషన్ మూడవ స్థానంలో బరిలోకి దిగాడు. అతని సగటు కేవలం 26.60. ఎస్ఆర్ 138 కంటే తక్కువ ఉంది. అతను రాజస్థాన్ రాయల్స్ పై సెంచరీ సాధించి అద్భుతమైన ప్రదర్శనను ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత ఏడు మ్యాచ్‌లలో 4 కంటే తక్కువ సగటుతో కేవలం 33 రన్స్ మాత్రమే చేయగలిగాడు. ఇక చివర్లో 94 రన్స్ చేశాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌లు మినహా అతడేం ప్రభావం చూపలేకపోయాడు. అలాగే ముంబైతో కలిసి రెండు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన రాహుల్ చాహర్ ఇండియన్ సర్క్యూట్‌లో అత్యంత అద్భుతమైన స్పిన్నర్లలో ఒకరు. నిజానికి, అతను గత సీజన్‌లో హైదరాబాద్ తరపున ఒకే ఒక మ్యాచ్ ఆడి ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. చాహర్ రూ.3.20 కోట్లతో సన్‌రైజర్స్‌లోకి వచ్చాడు. సో అతడ్ని వదులుకునే ఛాన్స్ ఉంది. అలాగే ఆడమ్ జంపాను కూడా రిలీజ్ చేస్తారని టాక్.

# మహిళల ఆసియా కప్‌లో భారత్ విక్టరీ

## 2-1తో కిర్గిజ్ రిపబ్లిక్ ఓటమి

ఆట




**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ఓపెనరల్‌లో భారత్ అండర్ 17 మహిళల ఫుట్‌బాల్ జట్టు తొలి విక్టరీ సాధించింది. బిష్కెక్‌లోని డోలెన్ ఒముర్జాకోవ్ స్టేడియంలో మంగళవారం జరిగిన గ్రూప్ బి మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు క్వాలిఫయర్స్ ప్రచారాన్ని 2-1 తేడాతో ఆతిథ్య కిర్గిజ్ రిపబ్లిక్‌పై విజయంతో ప్రారంభించింది. 27వ నిమిషంలో ఫార్వర్డ్ పెర్ల్ ఫెర్నాండెజ్ ప్రత్యర్థి బాక్స్ లోపల పాస్‌లను త్వరగా ఇచ్చిపుచ్చుకోవడంతో భారత్ తొలి ఆధిక్యాన్ని పొందింది. అయితే, ఆతిథ్య జట్టు వేగంగా స్పందించి, 33వ నిమిషంలో అక్మరల్ సయక్‌బేవా డిఫెన్సివ్ లాప్‌ను సద్వినియోగం చేసుకుని గోల్‌ను సమం చేసింది. ఇరు జట్లు బ్రేక్ స్థాయికి చేరుకునే పరిస్థితి తలెత్తింది. రెండవ అర్ధభాగంలో భారత్ మెరుగైన పోరును కొనసాగించిన నేపథ్యంలో కిర్గిజ్ జట్టు ఎదురుదాడిలో ప్రమాదాన్ని ఎదుర్కోవడంతో హోరాహోరీగా పోరాటం జరిగింది. 90వ నిమిషంలో కెప్టెన్ జులన్ నోంగ్మైథెమ్ నిర్ణయాత్మక క్షణాన్ని సృష్టించే వరకు మ్యాచ్ డ్రా వైపు వెళుతున్నట్లు అనిపించింది. అయితే బంతికి వేగంగా స్పందించి విజేతకు గోల్ చేసి భారత్‌కు మూడు పాయింట్లు అందించింది. ఈ విజయం భారత్ జట్టుకు తమ అర్హత ప్రచారానికి ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రారంభాన్ని ఇస్తుంది. క్వాలిఫయర్స్ ద్వారా మొదటిసారిగా ఎఎఫ్‌సి అండర్17 మహిళల ఆసియా కప్ ఫైనల్స్‌లో చోటు సంపాదించాలని లక్ష్యంగా భారత్ జట్టు పట్టుదలతో ముందుకెళుతోంది. భారత్ జట్టు ఈ వారం చివర్లో తమ రెండవ, చివరి గ్రూప్ బి మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌తో తలపడనుంది.

# వరల్డ్ జూ.ఛాంపియన్‌షిప్‌లో తన్వి, ఉన్నతి, రక్షిత విజయం



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025ను తన్వి శర్మ, ఉన్నతి హుడా తొలి విజయం సాధించారు. నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పతక ఆశావహులు భారత్ టాప్ సీడ్స్ తన్వి శర్మ, ఉన్నతి హుడా, రక్షిత శ్రీ ఆర్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ ప్రచారాలను సునాయాస విజయాలతో ప్రారంభించారు. బాలుర సింగిల్స్ విభాగంలో నలుగురు ఆటగాళ్ళు కూడా తదుపరి రౌండ్ లోకి ప్రవేశించారు. టాప్ సీడ్ తన్వి పోలాండ్‌కు చెందిన విక్టోరి యా కలేట్కాను కేవలం 11 నిమిషాల్లో 15-2, 15-1 తేడాతో ఓడించగా, ఎనిమిదో సీడ్ ఉన్నతి హాంకాంగ్‌కు చెందిన లియు హోయ్ అన్నాపై 23 నిమిషాల్లో 15-8, 15-9 తేడాతో విజ యం సాధించింది. ఆ తర్వాత రక్షిత శ్రీ కెనడాకు చెందిన లూసీ యాంగ్ సవాలును 15-5, 15-9 తేడాతో అధిగమించి తన ప్రచారాన్ని కొనసాగించింది. అలాగే బాలుర సింగిల్స్ విభాగంలో, 11వ సీడ్ రౌనక్ చౌహాన్ శ్రీలంకకు చెందిన తిసాత్ రూపతుంగను 15-3, 15-6తో ఓడించగా, 15వ సీడ్ సూర్యాక్ష్ తావత్ టర్కియేకు చెందిన యుగిట్కాన్ ఎరోల్‌ను 15-5, 15-8తోను, లాల్తాజులా హార్మర్ యుఎస్ఎకు చెందిన లైలాన్ టాన్‌ను 15-11, 15-5తో ఓడించాడు. ఇక జ్ఞాన దత్తు తన సహచరులతో కలిసి 32వ రౌండ్‌లో బ్రెజిల్‌కు చెందిన జోక్విమ్ మెండోంకాను 15-10, 15-13తో ఓడించాడు.

# అంచనాలకు మించిన పసిడి!

## హైదరాబాద్‌లోనే తులం రూ.1.30 లక్షలు దాటిన వైనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** అంతర్జాతీయ పరిణా మాలు, ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న ఒడిదొడుకు లకు తోడు రిజర్వుబ్యాంకుల పాలసీ రేట్ల నిర్ణయాలుకూడా బంగారం ధరలను రోజురోజుకూ పెంచుతున్నాయి. గత చరిత్రలో మనంఎన్నడూ చవిచూడని అంశాలు ఇపుడు మనం చూస్తున్నాం. ఒక్కరోజులోనే 3వేల రూపాయలు పెరిగి తులం బంగారం 1.30లక్ష రూపాయలకు పెరిగిందంటే ఇన్వెస్టర్లు ఈరంగంపై ఎంతగా ఆసక్తిచూపిస్తున్నారో అవగతం అవుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా ఇందుకు కీలకం అవుతున్నాయి. సమీప కాలంలో లక్షలోపు చేరుతుందన్న అంచ నాలు కూడా ఎక్కడా లేవు. మంగళ వారం 24 క్యారట్ల బంగారం ధర హైదరాబాద్‌లో ఒక్కసారిగా పెరిగింది. పదిగ్రాముల 24క్యారెట్లధర రూ.3200 పెరిగి రూ.1.30 లక్షలు దాటేసింది. పదిగ్రాముల విలువలు రూ.1,30, 850గా నమోదయింది. 22క్యారెట్ల తులంబంగారం కూడా రూ.1,21,150 గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే మూడువేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. బంగారంధరలు దేశవ్యాప్తంగా కూడా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఔన్స్ పసిడిధర 4115 డాలర్లకు చేరితే వెండిధరలు 51 డాలర్లకు చేరింది. 2022తోపోలిస్తే ఏడాది ఇప్పటివరకూ 50శాతానికిపైగానే ధరలు పెరిగాయి. ఈధోరణులు ఇలాగే కొనసాగితే బంగారం ధరలు తులం ఒక్కంటికి 1.50 లక్షలు దాటినా ఆశ్చర్యంలేదు.



ప్రపంచ వ్యాప్తంగా నెలకొంటున్న భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య ఒప్పందాల్లో నెలకొం టున్న అనిశ్చితి వంటివి ఒక ఎత్తు అయితే వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు ప్రక టించే పాలసీరేట్లు మరోవైపు బంగారంపై ధరలను పెంచుతున్నాయి. పారిశ్రామిక వినియోగం కూడా పెరుగు తుండటంతో వెండి మార్కెట్‌కూడా ఊపందుకుం టున్నది.

ఇక చెన్నై మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్లధర రూ.1.29 లక్షలు, 22 కేరట్లు రూ.1.18 లక్షలుగా నడుస్తోంది. ముంబయిలో అయితే రూ.1,28,680 గాను, 22 కేరట్లు 1,17,950గాను ఉంది. ఇక ఢిల్లీలో పదిగ్రాముల మేలిమి బంగారం రూ.1,28,830వద్ద కొనసాగింది. 22 కేరట్లు మాత్రం రూ.1,18,100గా ఉంది. అలాగే బెంగళూరులో మేలిమి బంగారం 1,28,680గాను, 22 కేరట్లు 1,17,950గాను కొనసాగింది. కోల్‌కత్తాలో అయితే మేలిమి బంగారం రూ.1,28,680గాను, 22కేరట్లు 1,17,950గాను పలికింది.

# దిగివచ్చిన ద్రవ్యోల్బణం

**వాణిజ్యం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** టోకు ధరలసూచీ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచీ 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా గత ఏడాది ఇదే నెలలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణికి ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా, దుస్తుల తయారీ ధరలు పెరగడమే కారణమని పరిశ్రమల మంత్రిత్వ తెలిపింది. ఆగస్టులో ఆహార ధరలు 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో 5.22 శాతం తగ్గాయి. అదే కాలంలో కూరగాయల ధరలు కూడా తగ్గాయి. ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో కూరగాయల ధరలు 24.41 శాతం చేరాయి. ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 2.33 శాతానికి తగ్గింది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ట్రాక్ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల ప్రారంభంలో తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను 5.5 శాతం వద్ద మార్చలేదు. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయింది. ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా పరికరాలు, దుస్తుల తయారీ ధరల పెరుగుదల కారణంగా సెప్టెంబర్ 2025లో టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణి ఉందని పరిశ్రమల మంత్రిత్వశాఖ తెలిపింది. టోకుధరల సూచీ ప్రకారం ఆగస్టులో 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో ఆహార ధరలు 5.22 శాతం తగ్గాయి. కూరగాయల ధరలు కూడా ఇదే కాలంలో తగ్గాయి. కూరగాయల ధరలు ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే 24.41 శాతం తగ్గాయి. తయారైన ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే.. 2.33 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ రంగాల్లో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 2.58 శాతంగా నమోదైంది.గతనెలలో3.17 శాతంగా ఉంది.



రిజర్వుబ్యాంకు తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను ఈ నెల ప్రారంభంలో 5.5 శాతం వద్దే యథావిధిగా కొనసాగించింది. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయిందని సోమవారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో గణనీయంగా తగ్గి 1.54 శాతానికి చేరుకుంది. గడిచిన ఎనిమిదేళ్లలో ఇదే కనిష్టం. అంతకుముందు నెలలో ఇది 2.07 శాతంగా నమోదైంది. కూరగాయలు, పప్పులతో పాటు ఇతర ఆహార పదార్థాల ధరలు అదుపులో ఉండడం ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5.49 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో మైనస్ 2.28 శాతంగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం మరుసటి ఆరు నెలల ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బీఐ తగ్గించిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాలు, ఖరీఫ్‌లో అధిక సాగు, రిజర్వాయర్లలో భారీగా నీరు ఉండడం, ధాన్యాల బఫర్ స్టాక్ కారణంగా ఆహార ఉత్పత్తులు అదుపులోనే ఉంటాయని అంచనా వేసింది.



# సుజుకినుంచి బర్గ్‌మాన్ హైడ్రోజెన్ స్కూటర్!

**టోక్యో, అక్టోబరు 14:** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ సుజుకి హైడ్రోజన్ఇంధన సెల్ స్కూటర్‌ను విడుదల చేయడానికి సిద్ధంగాఉంది. ప్రసిద్ధ బర్గ్‌మాన్ మోడల్ ఆధారంగా ఈ కొత్త స్కూటర్ ఆటోమోటివ్ ప్రపంచంలో కీలక దశను ప్రారంభించినట్లయింది. సుజుకి ఈ కొత్త మోడల్‌తో సాంప్రదాయ మోటార్‌సైకిళ్ల రైడ్ అనుభవం, ఎగ్జాస్ట్ సౌండ్‌ను మిళితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణ అనుకూల వాహనాల వైపు కదులుతోంది. ఈ వాహనంపై ప్రస్తుతం కంపెనీ పరిశోధన, అభివృద్ధి విభాగంలో అధ్యయనం జరుగుతోంది. కొత్త హైడ్రోజన్ బర్గ్‌మాన్ స్కూటర్‌ను జపాన్ మొబిలిటీ షో 2025లో ప్రదర్శించాలని నిర్ణయించింది. స్థిరమైన, పర్యావరణ అనుకూల వాహనాల శ్రేణిని అభివృద్ధి చేయడంలో సుజుకి, దీర్ఘకాలిక ఆసక్తిని ప్రదర్శిస్తుంది.

# ప్రపంచ ఆర్థికవృద్ధికి భారత్ గ్రోత్ ఇంజిన్

## ఐఎంఎఫ్ అధ్యక్షురాలు క్రిస్టాలినా జార్జివా



**న్యూయార్కు, అక్టోబరు 14:** ప్రస్తుత భారతదేశ ఆర్థిక వ్యవస్థ అద్భు తంగా ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివాచెప్పారు. భారతదేశం ప్రపంచవృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా మారుతోందని ఆమె ప్రకటించారు. 2025 ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ వార్షికసమావేశాలకు ముందు ఆమెవ్యాఖ్యలు ప్రాధాన్య తను సంతరించుకున్నాయి. ఈఏడాది ఐఎంఎఫ్, వరల్డ్‌బ్యాంక్ వార్షిక సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసమావేశాలు ఈనెల18 వరకు వాషింగ్టన్ డిసిలో జరుగుతాయి. ఈ సమావేశాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, పేదరిక నిర్మూలన, అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఇదే సమయంలో క్రిస్టాలినా చైనాగురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా వృద్ధి మందగిస్తోండగా, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలకభూమిక పోషిస్తోందని ఆమెచెప్పారు. గ్లోబల్ గ్రోత్ ప్యాటర్న్‌లు మారుతున్నాయి. చైనా మందగిస్తుంటే, భారతదేశంకీ గ్రోత్ ఇంజిన్‌గా ఆవిర్భవిస్తోంది అని ఆమె స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మెరుగైన పాలసీలు, ప్రైవేట్ సెక్టార్ అనుకూలత, టారిఫ్ ప్రభావాలుతక్కువగా ఉండటం, సానుకూల ఆర్థిక పరిస్థితులు కారణాలుగా ఉంటాయని ఆమె తెలిపారు. ప్రపంచ వాణిజ్యంపై కూడా క్రిస్టాలినా మాట్లాడతూ మారుతున్న ట్రేడ్ టారిఫ్స్ ప్రభావం ఏ మేరకు ఉంటుందన్నది తేలాలంటే కొంత సమయం ఆగాల్సి ఉందని ఆమె చెప్పారు. ప్రస్తుత ట్రేడ్ టారిఫ్స్ కారణంగా అమెరికాలో ధరలు పెరిగి ఇన్‌ఫ్లేషన్ పెరిగే అవకాశం ఉందని, ఇది మానిటరీ పాలసీ, ఆ దేశ అభివృద్ధి మీద ప్రభావం చూపుతుందని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రపంచ దేశాలకు కూడా పలుసూచనలు చేశారు క్రిస్టాలినా. ప్రపంచదేశాలు రుణభారం తగ్గించు కోవాలని, అది ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలను ఉక్కిరిబిక్కిరి చేస్తుందని ఆమె హెచ్చరించారు. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతోన్న దేశాలు రెండిటిలోనూ రుణ స్థాయిలు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయని జార్జివా వ్యాఖ్యానించారు. క్రిస్టాలినా జార్జివా అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్. ఆమె బల్గేరియాకు చెందిన ఆర్థికవేత్త. 2019 అక్టోబర్ 1నుంచి ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి, అక్టోబరు 14:** స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ద్రవ్యోల్బణం గణాంకాల ఆధారంగా ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. అయితే, చివరివరకు అదే ధోరణిని కొనసాగించడంలో విఫలమయ్యాయి. తొలి సెషన్‌లో సూచీలు పైకి కదిలినా ఇంట్రాడే తర్వాత లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో పతనమయ్యాయి. మళ్లీ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోలేదు. సెన్సెక్స్ 82,404.54 పాయింట్లవద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,573.37 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ కనిష్టంగా 81,781.62 పాయింట్లకు పడిపోయింది. చివరకు 297.07 పాయింట్ల నష్టంతో 82,029.98 వద్ద ముగిసింది.

నిఫ్టీ సైతం 81.85 పాయింట్లు తగ్గి.. 25, 145.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం క్షీణించగా స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక శాతం పడిపోయింది. నిఫ్టీలో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, బజాజ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, టిసిఎస్, ట్రెంట్ ప్రధానంగా నష్టాలను చవిచూశాయి. మాక్స్ హెల్త్‌కేర్, అపోలో హాస్పిటల్స్, టెక్ మహీంద్రా, విప్రో, ఐసీఐసీఐ బ్యాంక్ లాభపడ్డాయి.

# ఇక జపాన్‌లోనూ భారత్ యుపిఐ సేవలు!




**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** భారత డిజిటల్ చెల్లిం పుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) సేవలు మరో దేశానికి విస్తరించాయి. జపాన్‌లోకూడా మన యూపిఐ సేవలు అందు బాటులోకి రానున్నాయి. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పి సిఐ) అంతర్జాతీయ విభాగమైన ఎన్ఐపిఎల్, జపాన్‌కు చెందిన ప్రముఖ ఐటి సేవల సంస్థ ఎన్టీటీ డేటాతో మంగళవారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో జపాన్‌కు వెళ్లే భారత పర్యాటకులకు చెల్లింపుల ప్రక్రియ మరింత సులభతరం కానుంది. ఎన్టీటీ డేటా నెట్‌వర్క్‌కు చెందిన వ్యాపార సముదాయాలు, దుకాణాల్లో భారతీయులు తమ స్మార్ట్‌ఫోన్లలోని యూపిఐ యాప్‌ల ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సులభంగా చెల్లింపులు చేయవచ్చు. దీనివల్ల అక్కడి వ్యాపారులకు కూడా వేగంగా లావాదేవీలు పూర్తికావడంతోపాటు వ్యాపారవృద్ధికి దోహదపడుతుంది. ఈ భాగస్వామ్యంపై ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ ఎండి, సిఇఒ రితేష్ శుక్లా మాట్లాడుతూ, ఎన్టీటి డేటాతో కుదిరిన ఒప్పందం జపాన్‌లో యూపిఐ సేవలకు మార్గం సుగమం చేసింది. భారత పర్యాటకులకు డిజిటల్ చెల్లింపుల అనుభవాన్ని మెరుగుపరచడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు. యూపిఐని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి, అత్యంత విశ్వసనీయమైన చెల్లింపుల వ్యవస్థగా నిలబెట్టాలన్న మా లక్ష్యంలో ఇది భాగమని తెలిపారు. గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు సుమారు 2.08లక్షల మంది భారతీయులు జపాన్‌ను సందర్శించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 36 శాతం అధికం. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్టీటీ డేటా జపాన్ పేమెంట్స్ హెడ్ మసనోరి కురిహర మాట్లాడుతూ, భారత పర్యాటకులకు షాపింగ్, చెల్లింపులను మరింత సౌకర్యవంతంగా మార్చడమే మా లక్ష్యం. ఈ ఒప్పందం ద్వారా జపాన్ వ్యాపారులకు కూడా కొత్త అవకాశాలు లభిస్తాయని వివరించారు. కాగా, ఎన్టీటీ డేటా జపాన్‌లో అతిపెద్ద కార్డ్ పేమెంట్ ప్రాసెసింగ్ నెట్‌వర్క్ అయిన కాఫిస్‌ను నిర్వహిస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.